

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM


పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 8.00

సంపుటి: 15
సంచిక: 295

ఆదివారం   9-7-2023

SIMULTANEOUSLY PRINTED AT CHENNAI | DELHI | VIJAYAWADA | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఖజానా
జ్యూవలరీ



వివాహ
తరుణాలు
విలువైన నిధి

WEDDINGS

KHAZANA
JEWELLERY

www.khazanajewellery.com

చెన్నై: ఉస్మాన్ రోడ్, టీ.నగర్ © 24364501 | కథెడ్రల్ రోడ్ © 28117046 | 2వ ఆవెన్యూ, అన్నానగర్ © 42631900
100 ఫీట్ బై పాస్ రోడ్, వేలచేరి © 42163900. (అన్ని రోజులు షాపు తెరచి ఉండును. కార్ పార్కింగ్ కలదు.)

సాక్షి ఫ్యామిలీ II
చెన్నై
ఆదివారం ॥ 9-7-2023

వైరల్





ట్వింకిల్ ట్వింకిల్ సూపర్‌స్టార్

మహేష్ బాబు-నమ్రతా శిరోద్కర్‌ల ముద్దుల కూతురు సితార న్యూయార్క్‌లోని ప్రసిద్ధ టైమ్స్ స్క్వేర్ బిల్‌బోర్డ్‌పై మెరిసి నెటిజనులను కనువిందు చేసింది. ఒక జ్యూయెలరీ యాడ్‌లో సితార నటించింది. ఆ యాడ్‌కు సంబంధించిన చిత్రాలను బిల్‌బోర్డ్‌పై ప్రదర్శించారు.

'సో సో ప్రౌడ్ ఆఫ్ యూ మై ఫైర్ క్రాకర్' అంటూ మహేష్‌బాబు సితార చిత్రాలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు.

'పదాలలో చెప్పలేని సంతోషం ఇది. కీప్ షైనింగ్ మై సూపర్ స్టార్' అంటూ స్పందించింది నమ్రతా శిరోద్కర్.

చిన్న వయసులోనే యూ ట్యూబ్ చానల్ మొదలు పెట్టి 'ఆహా!' అనిపించిన సితార చక్కని డ్యాన్సర్ కూడా. 'ఫ్రోజెన్-2' సినిమా తెలుగు వెర్షన్‌లో బేబీ ఎల్సా పాత్రకు వాయిస్-వోవర్ ఇచ్చింది.

జ్యూయలరీ బ్రాండ్ 'పీఎంజే'కు సితార బ్రాండ్ అంబాసిడర్. ఈ నేపథ్యంలో యంగెస్ట్ స్టార్ కిడ్‌గా టైమ్స్ స్క్వేర్ బిల్‌బోర్డ్‌పై మెరిసింది.

నా రక్తమే నా రిక్షాకు పెట్రోలు!



ఆమె భర్త ఏ పనిచేస్తాడో? అసలు పనిచేస్తాడో లేదో కూడా తెలియదు. ఆమె మాత్రం బతుకుదెరువు కోసం ఇ-రిక్షా నడుపుతుంది. ఇంట్లో పిల్లాడిని చూసుకోవడానికి ఎవరూ లేరు. దీంతో పిల్లాడిని ఒళ్లో పడుకోబెట్టుకొని ఇ-రిక్షా నడుపుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఆమె వీడియో క్లిప్ 2.8 మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

నెటిజనులను భావోద్వేగానికి గురి చేసింది.

'ఈ వీడియో చూసి నా గుండె చెరువు అయింది'

'ఆమె చాలా రిస్క్ తీసుకుంటోంది. పిల్లాడిని బేబీ కేర్ సెంటర్‌లో చేరిస్తే మంచిది'

'దగ్గర్లో ఉన్న దాతలు ఎవరైనా ఆమెకు బేబీ క్యారియర్ ఇప్పిస్తే బాగుంటుంది'... ఇలా రకరకాలుగా నెటిజనులు స్పందించారు.

హర హర 'మా'హా దేవా!



హరిద్వార్‌లో ఒక యువ భక్తుడు ఒక భుజాన తల్లిని, మరో భుజాన గంగానది జలం ఉన్న బిందెలను మోసుకువెళుతున్న వీడియో వైరల్ అయింది. కన్వర్ యాత్రలో భాగంగా భక్తులు గంగాజలాన్ని మోసుకు వస్తారు. దేశంలోని జ్యోతిర్లింగాలకు ఈ పవిత్రమైన నీటితో జలాభిషేకం చేస్తారు.

పదకొండు సెకండ్ల ఈ వీడియో క్లిప్‌ను చూస్తూ కొందరు పురాణాలలోని శ్రవణకుమారుడిని గుర్తు తెచ్చుకున్నారు.

'ఈ కాలంలో ఇలాంటి దృశ్యం చూడడం అపురూపంగా ఉంది'

'కడుపులో నవ మాసాలు మోసిన తల్లిని భుజాన మోయడం అదృష్టం'... ఇలా రకరకాలుగా స్పందించారు నెటిజనులు.

మై డియర్ కోహినూర్...



దిలీప్ కుమార్-సైరాభాను వేరు వేరు పేర్లు కావు. ఒకే నామం. వారిది ఆదర్శ దాంపత్య బంధం. దిలీప్ సాబ్-సైరాభానుల ఆన్-స్క్రీన్, ఆఫ్-స్క్రీన్ కెమిస్ట్రీ 'ఆహా' అనిపిస్తుంది. 78 ఏళ్ల వయసులో సైరాభాను తన డెబ్యూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌తో నెటిజనుల దృష్టిని ఆకట్టుకుంది. తొలి పోస్ట్‌లో భర్తను జ్ఞాపకం చేసుకొని, అతడికి ఇష్టమైన ఉర్దూ ద్విపదలను ఉటంకించింది. ఈ పోస్ట్‌కు నెటిజనులు 'వహ్వా' అంటున్నారు.

'నేను సాహెబ్ అని ఎప్పుడూ పిలుచుకునే వ్యక్తి ఈరోజుకీ నాతోనే ఉన్నాడు. నాతోపాటే నడుస్తున్నాడు' అంటూ దిలీప్ కుమార్ వర్ధంతి సందర్భంగా తన మనసులోని మాట రాసింది.

ఆమె పోస్ట్ చేసిన దిలీప్ కుమార్‌కు నచ్చిన కవితా పంక్తులు...

'నాకు ప్రియమైన వ్యక్తి గాఢమైన నిద్రలో ఉన్నాడు.
నా ప్రపంచం నిశ్చలనంగా మారిపోయింది.
మేలుకోవాల్సిందిగా అతడిని ప్రార్థిస్తున్నాను.
అతడి మెలకువతో నా ప్రపంచం మళ్లీ చలనశీలం అవుతుంది'

రిమ్‌జిమ్ గిరె సావన్


సినిమా జంట
నిజ జంట

వానొస్తుంటే ఎవరైనా ఏం చేస్తారు? కిటికీలో నుంచి చూస్తారు. బయటకెళ్లకండి అని భార్య అంటుంది. టీ పెట్టమని భర్త అంటాడు. కాని ముంబైకి చెందిన శైలేష్, వందన అనే భార్యాభర్తలు మాత్రం ముంబై రోడ్ల మీద తడవడానికి బయలుదేరారు. ఒకప్పటి 'మంజిల్' సినిమాలో 'రిమ్‌జిమ్ గిరే సావన్' హిట్ పాటలో ఎలాగైతే అమితాబ్, మౌసమీ చటర్జీ తడుస్తూ తిరిగారో అచ్చు అలాగే తిరిగారు. పాటను షూట్ చేసి వదిలితే వైరలే వైరలు.

ఒక జంట. ఒక వాన. ఒక పాట. గతం మళ్లీ వర్తమానం అయ్యింది. నిజపాత్రలు నటీనటులు అయ్యారు. ముంబై నగర వీధుల్లో ఒక సుందర దృశ్యం ఆవిష్కృతం అయ్యింది. చూసిన ప్రేక్షకులు మురిసిపోయారు. ఆనంద్ మహీంద్ర అంతటి వాడు ట్వీట్ చేసి మెచ్చుకున్నాడు. ఇప్పటి వరకూ లక్షల మంది వీక్షించారు. ఇంతకూ ఏమిటది? రిమ్‌జిమ్ గిరె సావన్ పాట. రీమేక్ పాట.

మంజిల్ సినిమా నుంచి

అమితాబ్, మౌసమీ చటర్జీ నటించిన 'మంజిల్' (1979) సినిమాకు దర్శకుడు బాసూ చటర్జీ. సినిమా ఓ మోస్తరుగా ఆడినా 'రిమ్‌జిమ్ గిరె సావన్' పాట పెద్ద హిట్. కిశోర్ కుమార్ వెర్షన్, లతా వెర్షన్ ఉంటాయి. లతా వెర్షన్‌ను బాసూ చటర్జీ నిజమైన వర్షంలో తీయాలనుకున్నాడు. ముంబైలో వాన కురుస్తున్న రోజు ఒక చిన్న యూనిట్‌ను పెట్టుకుని సూట్‌లో ఉన్న అమితాబ్‌ను, చీరలో ఉన్న మౌసమీ చటర్జీని రోడ్ల మీద నడిపిస్తూ పిక్చరైజ్ చేశాడు. ఈ పాట పెద్ద హిట్. సేమ్ ఇదే పాటను ఇన్నేళ్ల తర్వాత ఈ జంట మళ్లీ అభినయించింది.

వారి పేర్లు శైలేష్, వందన

ముంబైలోని థానేలో నివసించే శైలేష్, వందనలకు పెళ్లయ్యి 26 ఏళ్లు. ఒకరి పట్ల ఒకరికి చాలా ప్రేమ, ఇష్టం. ఈ ఇష్టం ఒక వానరోజున రికార్డు చేద్దామని, అదీ రిమ్‌జిమ్ గిరే సావన్ పాటలా ఉండాలని శైలేష్ కోరిక. భార్య దగ్గర ఎప్పుడు ప్రస్తావన తెచ్చినా ఆమె సిగ్గుతో 'నేను చేయనండీ' అనేది. శైలేష్ పట్టు వీడక ఈ సంగతి తన స్నేహితుడు అనుప్ రింగాన్‌గవాకర్‌కు చెప్పాడు. అనుప్ భార్య అంకిత ఇది విని ఉత్సాహపడింది. వాళ్లిద్దరినీ మనిద్దరం వానలో షూట్ చేద్దాం అని చెప్పింది. ఇంకేముంది శైలేష్ అచ్చు మంజిల్ సినిమాలోని సూట్ లాంటిది కుట్టించుకున్నాడు. వందన అలాంటి చీరలోనే నిరాడంబరంగా తయారైంది. మొన్న మొదలైన వానల్లో ఒకరోజు మొత్తం పాటను సేమ్ అవే లొకేషన్లలో తీశారు.

పెద్ద హిట్

పాత పాట ఎంత హిట్టో ఈ పాట అంతే హిట్ అయ్యింది. 'మేము ఇంత రెస్పాన్స్ ఊహించలేదు' అని శైలేష్ అన్నాడు. 'మా లొకాలిటీలో మేము సెలబ్రిటీలం అయిపోయాం' అని చెప్పాడు. దేశవిదేశాల్లో ఈ వీడియోకు ఆదరణ లభించింది. 'మనసుండాలి గాని ప్రతి సందర్భాన్ని ఆనందమయం చేసుకోవచ్చు' అని చాలా మంది మెచ్చుకున్నారు. ఈ జంటను చాలామంది డిన్నర్‌కు పిలుస్తున్నారు. అన్నట్టు 'మంజిల్' కోసం ఈ పాటను నిజమైన వానలో తీసేప్పుడు అమితాబ్ నడకను అందుకోవడానికి మౌసమీ చటర్జీ పరుగులు తీయాల్సి వచ్చేది. అమితాబ్ కాళ్లు పొడవు కదా. 'చాలాసార్లు ఆయన మెల్లగా నడిచి బేలెన్స్ చేసేవాడు. షూటింగ్ కోసం చాలాసేపు చీర నానడం వల్ల ఇంటికొచ్చాక దాని రంగు నా ఒంటి మీద అంటుకుపోయింది. వానలో పాట మాకు ఏమీ వినిపించేది కాదు. దూరం నుంచి డైరెక్టర్ కర్చీఫ్ ఆడిస్తే యాక్షన్ అని, మళ్లీ ఆడిస్తే కట్ అని భావించే నటించాం' అని మౌసమీ చటర్జీ గుర్తు చేసుకుంది.

వానలు మనకు అంతగా పడట్లేదు. పడినప్పుడు ఈ పాట చూడండి.

హెల్త్

● జియార్డియాసిస్



పేగుల్లో పరాన్నజీవి!

సమస్య నీళ్ల విరేచనాల రూపంలోనైనా, లేదంటే ఒళ్లంతా దురదలతోనైనా కనిపించవచ్చు. కొన్నిసార్లు కడుపు బిగదీసుకుపోవడం, కింది నుంచి గ్యాస్, వికారం... లాంటి ఎన్నో రూపాల్లో వ్యక్తమవుతుందీ సమస్య. కలుషితమైన నీళ్లు, ఆహారంతో వచ్చే ఈ సమస్య కారణం కోసం మైక్రోస్కోప్‌లో చూసినప్పుడు పెద్ద పెద్ద కళ్లున్న భూతంలా కనిపించే ఏకకణ జీవి 'జియార్డియా' కనిపిస్తుంది. కాబట్టే దీనికి 'జియార్డియాసిస్' అని పేరు. ప్రస్తుత వర్షాలు తరుణంలో ఆహారం, నీళ్లు కలుషితమై, ఈ సమస్య కనిపించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో 'జియార్డియాసిస్'పై అవగాహన కోసం ఈ కథనం.

అపరిశుభ్రంగా ఉండే పరిసరాల్లో, హాస్టళ్లు, మెస్‌లలో తినే విద్యార్థుల్లో జియార్డియాసిస్ ఎక్కువగానూ, చాలా సాధారణంగా కనిపిస్తుంది. అంతే కాదు... ఈ ఏకకణ పరాన్నజీవి (ప్రోటోజోవన్ పారసైట్) కలుషితమైన పరిసరాలూ, నీళ్ల, ఆహారంతోనే కాదు... అపరిశుభ్రంగా ఉండే స్విమ్మింగ్ పూల్స్, వాటర్‌పార్క్స్, మురుగునీళ్లు/నీళ్ల పైపులు లీకవుతూ ఉండే మంచినీటి వసతి ఉన్న ప్రదేశాలతో పాటు ఒక్కోసారి వ్యక్తి నుంచి వ్యక్తికీ వ్యాపిస్తుంది. కొన్ని రోజులు మొదలుకొని కొన్ని వారాలు బాధించే ఈ సమస్య... కొన్ని సందర్భాల్లో సుదీర్ఘకాలం బాధపడేలా చేస్తుంది. ఒళ్లంతా దురదలు పుట్టించి విపరీతంగా తమకంతో గోక్కుంటూ ఉండేలా చేసి, నలుగురిలో ఇబ్బంది పెడుతూ... మాటిమాటికీ పునరావృతమవుతూ ఉంటుంది.


డాక్టర్ ప్రవీణ్‌కుమార్ కులకర్ణి
సీనియర్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్

లక్షణాలు : ● తీవ్రమైన అలసట ● కడుపు భాగంలో క్రాంప్స్ ● కింది నుంచి గ్యాస్ పోవడం ● తిన్న ఆహారాన్ని పరాన్నజీవులే పీల్చుకోవడంతో ఒంటికి పోషకాలు అందక బరువు తగ్గడం.

ముప్పు ఎప్పుడు ఎక్కువంటే...

● జియార్డియా వల్ల పెద్దల కంటే పిల్లలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. మలవిసర్జన తర్వాత చిన్నారులు, కొత్తల్లో తామంతట తామే శుభ్రం చేసుకునే సమయంలో దీని బారిన పడే అవకాశాలు ఎక్కువ. ● వాగుల్లోని నీళ్లు తెచ్చుకునేవాళ్లలో, పెద్దబావుల నుంచి నీరు తెచ్చుకునే చోట్ల... ఒకవేళ అదే ప్రదేశంలో చాలా మంది బట్టలు (అందునా చిన్నపిల్లల నిక్కర్లు, డయపర్లు) ఉతకడం జరుగుతున్నప్పుడు. ● ప్రయాణాలు చేస్తూ... ఎక్కడ పడితే అక్కడ రోడ్డుసైడ్ ఆహారం తీసుకునే సందర్భాల్లో.



జియార్డియాసిస్‌కు కారణాలు

మానవవిసర్జితాల ద్వారా జియార్డియా వ్యాప్తికి కారణమైన సిస్ట్స్ బయటకు వచ్చి నీళ్లలో కలుస్తాయి. వాటిపై ఓ రక్షణ కవచం ఉండటం వల్ల చాలా కాలం పాటు... అంటే తాము విస్తరించడానికి అనువైన వ్యక్తి (హోస్ట్) దొరికే వరకు అవి సురక్షితంగా ఉంటాయి. కలుషితమైన ఆహారాన్ని లేదా నీళ్లను తీసుకున్నప్పుడు... ఆ రక్షణ కవచం కాస్తా తొలగిపోయి, పరాన్నజీవులు పేగుల్లోకి వెళ్లి స్థిరపడతాయి. ఒక్కోసారి నేరుగా వ్యక్తి నుంచి వ్యక్తికీ వ్యాపించే అవకాశం ఉంది. పిల్లల మలంలో పరాన్నజీవులు ఉంటే... వారి డయపర్లు ఉతకడం, వారు మల విసర్జన చేసినప్పుడు కడగడం వంటివి చేసే సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోని వాళ్లలో వ్యక్తి నుంచి వ్యక్తికి నేరుగా వ్యాప్తి జరుగుతుంది. అంటే వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ హైజీన్)ను సరిగా పాటించనప్పుడు జియార్డియా బారిన పడతారు.

దుష్ప్రభావాలు (కాంప్లికేషన్లు)

● డీ హైడ్రేషన్ : జియార్డియాసిస్‌లో నీళ్ల విరేచనాలు కూడా ఒక ముఖ్య లక్షణం. ఈ కారణంగా దేహం ద్రవాలనూ, లవణాలనూ కోల్పోవడంతో డీ హైడ్రేషన్ బారిన పడవచ్చు. ● ఎదుగుదల లోపం : పిల్లల పేగుల్లో జియార్డియా పరాన్నజీవులు ఉన్నప్పుడు, తిన్న ఆహారం అంతా అవే తీసుకోవడం వల్ల తిన్నది ఒంటికి పట్టకపోవడంతో పిల్లల్లో ఎదుగుదలలో లోపం రావచ్చు. ● పిల్లల్లో లాక్టోజ్ ఇంటాలరెన్స్ (పాలు సరిపడక పోవడం అనే సమస్య) రావడం : పిల్లల పేగుల్లో ఈ పరాన్నజీవుల కారణంగా పాలూ, అందులోని చక్కెర సరిగా జీర్ణం కాకపోవడంతో పాలు, అందులోని చక్కెర పిల్లలకు సరిపడని కండిషన్ వస్తుంది. దీర్ఘకాలం పాటు ఈ పరాన్న జీవులు పేగుల్లో ఉన్నప్పుడు పిల్లల్లో ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది.

నివారణ


● **చేతులు శుభ్రంగా కడుక్కోవడం :** తినడానికి ముందు, తిన్న తర్వాత పిల్లలూ, పెద్దలూ... ఇలా అందరూ చేతుల్ని సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. కరోనా సమయంలో చేసినట్లుగానే ఈ పరాన్నజీవుల సిస్ట్‌లు నశించడానికి కనీసం 20 నిమిషాల పాటు కడగాలి. పిల్లల డయపర్లు మార్చాక తప్పనిసరిగా చేతులు సబ్బుతో కడగాలి. చేతులు శుభ్రపరచుకోవడానికి ఆల్కహాల్ బేస్‌డ్ శానిటైజర్లనూ వాడవచ్చు.

● **రక్షిత మంచినీటి వాడకం :** చెరువులు, బావులు, సరస్సులు... ఇలాంటి చోట్ల నుంచి నీరు తెచ్చుకునేవారు ఆ నీటిని కనీసం 10 నిమిషాలు మరిగేలా కాచి, వడబోసి మాత్రమే వాడాలి. వీలైతే రక్షిత మంచినీరు (ప్యూరిఫైడ్ వాటర్) వాడటం మేలు. ప్రయాణాల్లో ఎక్కడ బడితే అక్కడ మంచి నీళ్లు తాగకుండా శుభ్రపరచిన నీళ్లు (బాటిల్స్‌లోని నీళ్లు/బాటిల్డ్ వాటర్) వాడటమే మంచిది.

● **స్విమ్మింగ్ పూల్స్‌లో :** వాటర్ పార్క్‌ల వంటి చోట్ల పిల్లలూ లేదా పెద్దలూ ఆటలాడే సమయంలో, అలాగే స్విమ్మింగ్ పూల్స్‌లో ఈదులాడే సమయంలో నోరు తెరుచుకుని ఈదకూడదు. నీళ్లలో ఉన్నంత సేపు నోరు మూసే ఉండాలి.

చికిత్స : సాధారణంగా ఆరు వారాల్లోపు జియార్డియాసిస్ చాలావరకు దానంతట అదే తగ్గుతుంది. ఒకవేళ అలా జరగకపోయినా లేదా లక్షణాలు తీవ్రంగా కనిపించినప్పుడు డాక్టర్లను తప్పక సంప్రదించాలి. మలపరీక్ష ద్వారా జియార్డియాసిస్ నిర్ధారణ జరిగితే డాక్టర్లు మెట్రోనిడజోల్, ట్రినిడజోల్, నిటజాగ్జనైడ్ వంటి మందులతో జియార్డియా ఏకకణ జీవిని తుదముట్టించే మోతాదుల్లో మందుల (యాంటీబయాటిక్స్) వాడకం ద్వారా ఈ సమస్యకు డాక్టర్లు చికిత్సను అందిస్తారు.

● లెప్టోస్పైరోసిస్



వర్షాలలో ఎలుకలతో వచ్చే జబ్బు!

చినుకు రాలే కాలమిది. వానలతో నేల తడిసే సమయమిది. దాంతో బొరియల్లోని ఎలుకలు బయటకు వస్తాయి. ఆహారం కోసం... మెతుకుల్ని వెతుక్కుంటూ కిచెన్‌లో ప్రవేశిస్తాయి. వర్షాలు ఎక్కువగా ఉండి, కిచెన్ ప్లాట్‌ఫామ్‌పై ఎలుక కనిపించిందంటే చాలా జాగ్రత్తగా ఉండాలని అర్థం. ఎందుకంటే... వాటి నుంచి వ్యాప్తిచెందే లెప్టోస్పైరా జాతికి చెందిన బ్యాక్టీరియాతో ఈ ఇన్ఫెక్షన్ వస్తుంది. చాలా సందర్భాల్లో పెద్దగా ప్రమాదం లేకపోయినా... కొన్నిసార్లు మాత్రం ప్రాణాంతకం అయ్యే ప్రమాదమూ ఉంది. మనం వర్షాకాలం ముంగిట్లో ఉన్న ప్రస్తుత సమయంలో 'లెప్టోస్పైరోసిస్' ఇన్ఫెక్షన్‌పై అవగాహన కోసం ఈ కథనం.

లెప్టోస్పైరా ఇంటెరోగాన్ అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే ఆరోగ్య సమస్య కాబట్టి దీనికి 'లెప్టోస్పైరోసిస్' అని పేరు. ఇది ఎక్కువగా ఎలుకలు, కొన్ని పెంపుడు జంతువులైన కుక్కలూ, ఫామ్‌లలో పెంచే జంతువులతోనూ వ్యాపిస్తుంది. దీన్ని 'వీల్స్/వెయిల్స్ డిసీజ్' అని కూడా అంటారు.


వ్యాప్తి ఇలా... ఎలుకలు, ఇతర రోడెంట్స్‌ల (ఎలుక జాతికి చెందిన జీవుల) మూత్రవిసర్జనతో పొలాల్లోని నీరు కలుషితమవుతుంది. ఆ నీరూ, మట్టీ కలిసిన బురదలో పనిచేసేవారి ఒంటిపై గాయాలుంటే... వాటి ద్వారా ఈ బ్యాక్టీరియా... మనిషి దేహంలోకి ప్రవేశించి లెప్టోస్పైరోసిస్‌ను కలుగజేస్తుంది. అందుకే చేలలో పనిచేసే రైతులు, పశువుల డాక్టర్లు (వెటర్నేరియన్స్), అండర్‌గ్రౌండ్ సీవరేజ్ వర్కర్లు వంటి వాళ్లలో ఇది ఎక్కువ. కలుషితమైన చెరువులు, వాగులు, సరస్సుల్లో ఈదేవారిలోనూ కనిపిస్తుంది.

లక్షణాలు : బ్యాక్టీరియా దేహంలోకి ప్రవేశించిన రెండువారాల్లో లక్షణాలు బయటపడవచ్చు. కొన్ని సందర్భాల్లో అసలు లక్షణాలే కనిపించక పోవచ్చు. ➡ తీవ్రమైన తలనొప్పి (కొన్నిసార్లు కొద్దిగా జ్వరంతో) ➡ ఛాతీ నొప్పి, కండరాల నొప్పి ➡ కొందరిలో కామెర్లు (కళ్లు, చర్మం పచ్చబడటం) ➡ వాంతులు, విరేచనాలు ➡ కొందరిలో చర్మంపై ర్యాష్‌తో.

నిర్ధారణ : రక్తపరీక్షల్లో బ్యాక్టీరియా తాలూకు యాంటీబాడీస్‌తో దీన్ని నిర్ధారణ చేయవచ్చు. మరింత ఖచ్చితమైన నిర్ధారణ కోసం డీఎన్‌ఏ పరీక్ష కూడా అవసరం పడవచ్చు. అయితే లక్షణాలు,ఆయా సీజన్‌లలో ఇది వచ్చే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఈ జబ్బును అనుమానించి చికిత్స అందిస్తారు.

నివారణ : ఆహారాన్ని శుభ్రమైన ప్రదేశాల్లో (ఎలుకల వంటివి చేరలేని చోట్ల) సురక్షితంగా ఉంచాలి. రోడ్లపై మలమూత్రాలతో కలుషితమైన నీళ్లు (సీవరేజ్) ప్రవహించే చోట్ల నడవకపోవడం (కాళ్లకు పగుళ్లు, ఇతర గాయాలు ఉంటే వాటి ద్వారా బ్యాక్టీరియా దేహంలోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది); వీలైనంతవరకు జంతుమూత్రాలతో కలుషితమైన బురదనీటిలో, బురదనేలల్లో తిరగకుండా ఉండటం; పెంపుడు జంతువులకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలతో దీన్ని చాలావరకు నివారించవచ్చు.

చికిత్స : పెన్సిలిన్, డాక్సిసైక్లిన్ వంటి మామూలు యాంటిబయాటిక్స్‌తో చికిత్స అందించడం ద్వారా దీన్ని తేలిగ్గానే నయం చేయవచ్చు. కాకపోతే లక్షణాల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు కొన్నిసార్లు హాస్పిటల్‌లో ఉంచి చికిత్స అందించాల్సి రావచ్చు. ఎందుకంటే బ్యాక్టీరియా తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఇది కిడ్నీ ఫెయిల్యూర్, మెదడువాపు కలిగించే మెనింజైటిస్, లంగ్ ఫెయిల్యూర్ వంటి కాంప్లికేషన్లకు దారితీసే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో గుండె కండరాలు, అంతర్గత రక్తస్రావం వంటి ప్రమాదకరమైన పరిస్థితికి దారితీసే అవకాశం ఉన్నప్పటికీ అది చాలా అరుదు.


డాక్టర్ గురుప్రసాద్
సీనియర్ ఫిజీషియన్ అండ్ ఇంటర్నల్ మెడిసిన్ స్పెషలిస్ట్


చినుకు సీజన్ జబ్బుల్ని నివారించుకోవాలిలా...

మెడిటిప్

వర్షాలు పడటం మొదలుకాగానే దోమల బ్రీడింగ్ మొదలవుతుంది. వాటి కారణంగా మలేరియా, డెంగీ, చికన్‌గున్యా వంటి వ్యాధులు వస్తాయి. ఈగలతో టైఫాయిడ్ వంటి జ్వరాల వ్యాప్తి జరుగుతుంది. అంతేకాదు... అవి నీళ్లవిరేచనాల సమస్యను పుట్టించే సూక్ష్మజీవుల్నీ మోసుకెళ్లి, వ్యాధుల్ని వ్యాప్తి చేస్తాయి. చినుకు, బురద, కలుషితమైన నీళ్ల వల్ల కలిగే వ్యాధుల్ని నివారించడానికి ఈ కింది సూచనలు ఉపకరిస్తాయి.

● ఈ సీజన్‌లో వ్యాప్తిచెందే దాదాపు అన్ని వ్యాధులకూ కలుషితమైన నీరే ప్రధాన కారణం. అందుకే నీటిని కాచి చల్లార్చి తాగాలి.
● తాజాగా వండుకున్న ఆహారాన్ని వేడిగా ఉండగానే తినేయాలి. వీలైనంతవరకు బయటి ఆహారానికి దూరంగా ఉండాలి.
● కుండల్లో చాలాకాలం నిల్వ ఉన్న నీటిని వాడకూడదు.
● పరిసరాల శుభ్రత పాటించాలి. పరిసరాల్లో దోమలు, ఈగలు పెరగకుండా చూసేందుకు... ఇంటి చుట్టూ ఉండే పాత టైర్లు, నీరు పేరుకునేందుకు తావిచ్చే ఖాళీ కొబ్బరి చిప్పల వంటి వాటిని దూరంగా పారేయాలి.
● దోమలతో వచ్చే వ్యాధులైన మలేరియా, డెంగీల నుంచి కాపాడుకోడానికి శరీరమంతా కప్పేలా దుస్తులు ధరించాలి.
● వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. మల, మూత్ర విసర్జనకు ముందు, తర్వాతా చేతులు శుభ్రంగా సబ్బు / హ్యాండ్ వాష్‌తో కడుక్కోవాలి.
● పాత్రలు శుభ్రం చేయడానికి సబ్బు లేదా డిటర్జెంట్‌ని వాడాలి.




'రాష్ట్రాన్ని, దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తీర్చిదిద్దాలనేది నా స్వప్నం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 15 | సంచిక: 295

SUNDAY Special | ఆదివారం 9-7-2023

SIMULTANEOUSLY PRINTED AT CHENNAI | DELHI | VIJAYAWADA | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ప్రిక్వార్టర్స్‌లో జొకోవిచ్

టాప్‌స్టార్లు నొవాక్ జొకోవిచ్, ఇగా స్వియాటెక్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగుపెట్టారు. పురుషుల సింగిల్స్ మూడో రౌండ్లో సెర్బియన్ దిగ్గజం జొకోవిచ్ స్విట్జర్లాండ్ ఆటగాడు స్టాన్ వావ్రింకాను ఓడించాడు.

- వివరాలు 10లో



తీరంలో తనివితీరా!

సముద్రతీర ప్రాంతాలకు పర్యాటకుల రద్దీ పెరిగింది. బాపట్ల జిల్లాలోని సూర్యలంక, రామాపురం, ఓడరేవు, తదితర బీచ్‌లతో పాటు సమీప దేవాలయాలను చూసేందుకు సందర్శకులు తరలివస్తున్నారు.

- వివరాలు 5లో



ఏసీ రైళ్లలో తగ్గనున్న చార్జీలు

50% కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉండే రైళ్లలో ఏసీ చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌ల చార్జీలను 25% తగ్గించనున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది.

వివరాలు 6లో ►



ప్రజాసేవకు వయసుతో పనేంటి?

'నేను ప్రధాని గానీ, మంత్రి గానీ కావాలను కోవట్లేదు. ప్రజలకు సేవ చేయాలనుకుంటున్నా' అని ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్ అన్నారు.

వివరాలు 6లో ►



అమర్‌నాథ్ యాత్రకు బ్రేక్

భారీ వర్షాలకు కొండ చరియలు విరిగి పడుతుండడంతో అధికారులు అమర్‌నాథ్ యాత్రను శనివారం నిలిపివేశారు.

వివరాలు 6లో ►



బెంగాల్ ఎన్నికలు హింసాత్మకం

పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికలు రక్తసిక్తమయ్యాయి. హింసాత్మక ఘటనల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయారు.

వివరాలు 6లో ►

న్యూస్‌రీల్

గోదావరిలో 3,396.9 టీఎంసీల నీటి లభ్యత



గోదావరిలో 3,396.9 టీఎంసీల లభ్యత ఉన్నట్లు సీడబ్ల్యూసీ అంచనా వేసింది. ఉమ్మడి ఏపీకి 1,435 టీఎంసీలు బచావత్ ట్రిబ్యునల్ కేటాయించినట్లు తేల్చింది. ఈ మేరకు గోదావరి బోర్డుకు నివేదిక సమర్పించింది.

వివరాలు 11లో ▸

ఫిష్.. ఫిష్ హుర్రే!



'ఫిష్ ఆంధ్ర' అవుట్‌లెట్లకు ఆదరణ మరింతగా పెరుగుతోంది. రాయలసీమ జిల్లాల్లో సీఫుడ్స్ అమ్మకాలు జోరందుకున్నాయి. తాజా ఉత్పత్తులు దొరుకుతుండటంతో వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 12లో ▸


అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో జరిగిన సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం

ఇది రైతు ప్రభుత్వం



ఏ ఒక్క అన్నదాతకూ నష్టం, కష్టం కలగకుండా చూస్తున్నాం

డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం విడుదలలో సీఎం జగన్

- వైఎస్సార్ పేరు చెబితే రైతులే గుర్తుకు వస్తారు
- అందుకే పథకాలకు ఆయన పేరు పెట్టి సముచిత స్థానం
- గత చంద్రబాబు పాలనలో ఏటా 300 కరువు మండలాలు
- అప్పట్లో నోరెత్తని దుష్టచతుష్టయం
- నేడు ఒక్క కరువు మండలం లేకున్నా అన్ని విధాలా భరోసా
- వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు
- ఇతర రాష్ట్రాల వాళ్లు మన ఆర్బీకేలను చూసి వెళుతున్నారు
- ప్రీమియం కట్టి, ఉచిత బీమా పరిహారం ఇస్తున్నది దేశంలో మనమే
- 10.20 లక్షల మందికి రూ.1,117 కోట్ల బీమా పరిహారం జమ
- నాలుగేళ్లలో రైతుల కోసం రూ.1.70 లక్షల కోట్లకు పైగా వ్యయం

2లో

"దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రతి ఒక్క రైతు తరఫున పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించింది. ఏ గ్రామంలో, ఏ రైతు, ఏ పంటను, ఎన్ని ఎకరాల్లో వేశారన్నది ఈ-క్రాప్ ద్వారా గుర్తించి ఇన్సూరెన్స్ పరిధిలోకి తెచ్చాం. ప్రతి ఆర్బీకే పరిధిలో బ్యాంకు రుణాలు తీసుకున్న, తీసుకోని రైతుల నోటిఫైడ్ పంటలన్నింటినీ ఉచిత బీమా పరిధిలోకి తీసుకొచ్చాం. తద్వారా ఎంత ఎక్కువ మందికి వీలైతే అంత ఎక్కువ పరిహారం ఇప్పించాలనే తాపత్రయంతో అడుగులు ముందుకు వేశాం. ఇలాంటప్పుడు బీమా కంపెనీల నుంచి రైతులకు అందాల్సిన పరిహారం అందకూడదని ప్రభుత్వం ఎందుకు అనుకుంటుంది? అయితే, చంద్రబాబు, ఆయన గజ దొంగల ముఠా.. దుష్ట చతుష్టయంలోని ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5.. వీళ్లందరి దత్తపుత్రుడు దుష్ప్రచారం చేస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నారు. - సీఎం వైఎస్ జగన్

'వాన్‌పిక్' ఆస్తుల అటాచ్‌మెంట్ చెల్లదు

వెంటనే ఆ 11,804.78 ఎకరాలను రిలీజ్ చేయండి

- ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు
- వాన్‌పిక్ సంస్థకు ఉన్నత న్యాయస్థానం భారీ ఊరట
- 2014, 2017లో 13,221 ఎకరాలను అటాచ్ చేసిన ఈడీ
- డైరెక్టరేట్ చర్యను సమర్థించిన పీఎంఎల్‌ఏ అప్పిలేట్ ట్రిబ్యునల్
- ట్రిబ్యునల్ తీర్పును హైకోర్టులో సవాల్ చేసిన వాన్‌పిక్
- గత సెప్టెంబర్‌లో 1,416 ఎకరాల రిలీజ్‌కు ఆదేశాలు
- తాజాగా మిగతా 11,804.78 ఎకరాల విడుదలకు లైన్ క్లియర్
- కీలక తీర్పు వెలువరించిన హైకోర్టు సీజే ధర్మాసనం



సాక్షి, హైదరాబాద్: ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని వాడరేవు-నిజాంపట్నం పోర్ట్స్ అండ్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్టు (వాన్‌పిక్) కోసం సేకరించిన 11,804.78 ఎకరాల అసైన్డ్ భూమిని అటాచ్‌మెంట్ నుంచి వెంటనే విడుదల చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఆ జప్తు చెల్లదని సీజే ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. అంతేకాక.. 11,804.78 ఎకరాల భూమిని జప్తుచేస్తూ ఈడీ జారీచేసిన ఉత్తర్వులను..

మిగతా 5వ పేజీలో ▶



వైఎస్సార్‌కు స్మృత్యంజలి

- ఇడుపులపాయలో సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక ప్రార్థనలు
- అనుబంధాన్ని గుర్తు చేసుకుని పూలమాలలు సమర్పణ
- కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళి

3లో

రైతు రాజ్యమా? తోడేళ్ల పాలనా?

- ఎలాంటి ప్రభుత్వం కావాలో మీరే ఆలోచించండి
- నేను వాళ్లలా అబద్ధాలు చెప్పలేను.. మోసం చేయలేను
- ఈ ప్రభుత్వంలో మీకు మంచి జరిగి ఉంటే తోడుగా నిలబడండి: ప్రజలను కోరిన సీఎం వైఎస్ జగన్

2లో

అత్యంత అవినీతి సర్కార్

- బీఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తుసంస్థలు దృష్టిపెట్టాయి
- తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రజలను ముంచేశారు
- వరంగల్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఫైర్



12లో





మీ స్ఫూర్తి నన్ను ప్రతిక్షణం చేయిపట్టి నడిపిస్తోంది

వైఎస్సార్ జయంతి సందర్భంగా సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: 'నాన్నా.. ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని, ప్రతి ఇంట్లో గొప్ప చదువులు చదవాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని మీరు నిరంతరం తపించారు. అదే ప్రజలందరి హృదయాల్లో మీ స్థానాన్ని సుస్థిరం చేసింది' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. 'ఆ ఆశయాల సాధనలో మీ స్ఫూర్తి నన్ను ప్రతి క్షణం చేయిపట్టి నడిపిస్తోంది. మీ జయంతి మాకందరికీ ఒక పండుగ రోజు' అని శనివారం ట్వీట్ చేశారు.

వైఎస్సార్‌కు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే నివాళి

వైఎస్సార్ దార్శనికుడు: రాహుల్ ట్వీట్

సాక్షి, న్యూఢిల్లీ: 'వైఎస్సార్ తన చివరి శ్వాస వరకు ఏపీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేశారు. కాంగ్రెస్‌కు ఆయన చేసిన సేవలు మరువలేనివి' అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ట్వీట్ చేశారు. 'ఏపీ ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనికుడు వైఎస్సార్' అని రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు.

రైతు రాజ్యమా? తోడేళ్ల పాలనా?

- ఎలాంటి ప్రభుత్వం కావాలో మీరే ఆలోచించండి
- రాబోయే రోజుల్లో కురుక్షేత్ర సంగ్రామం
- ప్రజలను కోరిన సీఎం వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి, అనంతపురం : 'రైతుల మీద మమకారం ఉన్న పాలకుడు ఉంటే దేవుడి కరుణ కూడా ఉంటుంది. వర్షాలు కూడా బాగా కురుస్తాయి. పాడి పంటలు బాగుంటాయి. వర్షాలు లేని సంవత్సరాల్లో రైతులకు అండగా నిలబడే మనసే లేకపోతే రాబందులకు, నక్కలకు విందు భోజనం దొరుకుతుంది. అలా జరగకుండా మనకు పాడి పంటలు పుష్కలంగా ఉండే నాయకత్వం కావాలా? లేక నక్కలు, తోడేళ్లు ఉండే పాలన కావాలా? అన్నది మీరే ఆలోచించండి' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను కోరారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో కురుక్షేత్ర యుద్ధం జరగబోతుందని, ఎవరిని గెలిపించాలో ఆలోచించాలని ప్రతి రైతును, అక్కచెల్లెమ్మను, పేదవాడిని, నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నిరుపేద వర్గాలను కోరుతున్నానన్నారు. ఇప్పటికే మీ బిడ్డ జగన్ బటన్ నొక్కుతూ ఎలాంటి లంచాలకు తావులేకుండా రూ.2.25 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల కుటుంబాలకు నేరుగా డీబీటీ ద్వారా జమ చేశారన్నారు. ఇలాంటి ప్రభుత్వం కావాలా? లేక చంద్రబాబు ప్రభుత్వంలో మాదిరిగా రైతుల్ని, పేదల్ని, సామాజిక వర్గాల్ని మోసం చేసి దోచుకోవడం, పంచుకోవడం, తినుకొనే డీపీటీ పద్ధతి కావాలా? అని ప్రశ్నించారు. సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

వారికి మంచి చేసిన చరిత్రే లేదు

- మనకు రైతు రాజ్యం కావాలా? లేక రైతును మోసం చేసే.. వ్యవసాయం దండగ అన్న పాలన కావాలా? రైతుకు తోడుగా ఉండే ఆర్బీకే, సచివాలయ, వలంటీర్ వ్యవస్థ కావాలా? గత ప్రభుత్వంలో మాదిరిగా దళారీ వ్యవస్థ కావాలా? మారుతున్న స్కూళ్లు, ఇంగ్లిష్ మీడియం.. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న పేదల ప్రభుత్వం కావాలా? లేక పెత్తందార్ల ప్రభుత్వం కావాలా? మనకు దేవుడి దయతో వర్షాలు కావాలా? లేక చంద్రబాబు ఐరెన్ లెగ్‌తో కరువు కావాలా? మాట తప్పని ప్రభుత్వం కావాలా? వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు పాలన కావాలా?
- పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వొద్దని సుప్రీంకోర్టుకు వెళ్లి పైశాచిక ఆనందం పొందే పెత్తందార్లు కావాలా? ఆరోగ్యశ్రీ, 104, 108, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన అందించే మనందరి ప్రభుత్వం కావాలా? పేదలకు ఇలాంటి మంచి చేసిన చరిత్ర ఎక్కడా టార్చ్ లైట్ వేసి చూసి వెతికినా కనిపించని పెత్తందార్ల ప్రభుత్వం కావాలా?
- అప్పుడు, ఇప్పుడు అదే రాష్ట్రం, అదే బడ్జెట్, పైగా అప్పులు అప్పుడే ఎక్కువ. అయితే అప్పుడు ఇన్ని కార్యక్రమాలు, పథకాలు ఎందుకు లేవు? ఆ డబ్బుంతా ఎవరి జేబుల్లోకి వెళ్లింది? ఇవాళ మీ బిడ్డ ఏ విధంగా మీ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాడు? ఎలాంటి ప్రభుత్వం కావాలో ఆలోచించండి.
- వాళ్ల దగ్గర ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, ఓ దత్తపుత్రుడు ఉన్నాడు. వీళ్లంతా కలిసి తోడేళ్ల మాదిరి ఏకమై ఒక్క అబద్ధాన్ని వందసార్లు చెప్పిందే చెప్పి మోసం చేసే ప్రయత్నాలు చేస్తారు. నాకు వీళ్ల మాదిరి అబద్ధాలు చెప్పడం, మోసం చేయడం చేత కాదు. నేను నమ్ముకుంది దేవుడి దయను, మీ చల్లని దీవెనలను. మీ ఇంట్లో మీ బిడ్డ వల్ల మంచి జరిగి ఉంటే మాత్రం మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలబడండి.



పలు అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన సీఎం వైఎస్ జగన్

డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు ప్రారంభం

విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తదితర వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం రూ.213.27 కోట్ల వ్యయంతో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 147, జిల్లా స్థాయిలో 10 పరీక్ష ల్యాబొరేటరీలు, 4 రీజనల్ కోడింగ్ సెంటర్ల నిర్మాణానికి వైఎస్ జగన్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా మొదటి దశలో 75 ల్యాబ్‌లను ప్రారంభించారు. శనివారం కళ్యాణదుర్గం సభావేదికగా మరో 52 ల్యాబ్‌లకు సీఎం జగన్ ప్రారంభోత్సవం చేశారు. దీంతో మొత్తం 127 ల్యాబ్‌లను రైతులకు అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం ప్రారంభించిన 52 టెస్టింగ్ ల్యాబ్‌లకు రూ.63.96 కోట్లు ఖర్చు చేశారు. అలాగే 1,238 బహుళ ప్రయోజనాల గోదాముల నిర్మాణం కోసం రూ.777.04 కోట్లు వెచ్చించనున్నారు. రైతు భరోసా కేంద్రాల స్థాయిలోనే వీటిని నిర్మిస్తారు. వీటికి కూడా సీఎం వైఎస్ జగన్ శంకుస్థాపన చేశారు.





సభా ప్రాంగణం నిండిపోవడంతో ప్రాంగణం బయట బారులుతీరిన అశేష జనవాహిని

మీరు చల్లగా ఉండాలి



సర్.. నాకు 10 ఎకరాల పొలం ఉంది. ఐదు ఎకరాల్లో వేరుశనగ, ఐదు ఎకరాల్లో మామిడి పంటలు సాగుచేస్తున్నా. పంటలకు ఈ క్రాప్, ఈ కేవైసీ చేయించాను. ప్రభుత్వమే ఉచితంగా బీమా ప్రీమియం కట్టింది. ఇప్పుడు నాకు రూ.57,500 పరిహారం మంజూరైంది. గత ఏడాది ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే నెలలోపే ఇన్‌పుట్ సబ్సిడీ రూ.52,500 వచ్చింది. టీడీపీ హయాంలో రైతులు దారుణంగా మోసపోయారు. ఇప్పుడు మీరు (సీఎం) చెప్పిన దాని కంటే ఎక్కువగా లబ్ధి చేకూరుస్తున్నారు. ఆర్బీకేలు, వైఎస్సార్ యంత్రసేవా పథకం వల్ల రైతులకు కష్టాలు తప్పాయి. మీ నాలుగేళ్ల పాలనలో నా కుటుంబానికి రూ.7 లక్షల లబ్ధి చేకూరింది. మీరు పది కాలాల పాటు చల్లగా ఉండాలి.

– కురబ భీమేష్, రైతు, రాళ్ల అనంతపురం

ఇది రైతు ప్రభుత్వం

ఏ ఒక్క అన్నదాతకూ నష్టం, కష్టం కలగకుండా చూస్తున్నాం

- డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం విడుదలలో సీఎం వైఎస్ జగన్
- వైఎస్సార్ పేరు చెబితే రైతులే గుర్తుకు వస్తారు
- అందుకే పథకాలకు ఆయన పేరు పెట్టి సముచిత స్థానం

సాక్షి ప్రతినిధి, అనంతపురం : దేశంలో ఎక్కడా లేని విధంగా, ఏ రాష్ట్రమూ చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉందని, ఏ ఒక్క రైతుకూ కష్టం రానివ్వకుండా చూసుకుంటున్న సర్కారు ఇదేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. నాలుగేళ్లలో రైతుల కోసం రూ.1.70 లక్షల కోట్లకు పైగా వ్యయం చేశామని గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. పంటల బీమా పరిహారం మొదలు.. మద్దతు ధర వరకు వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తేవడం ద్వారా రైతుకు చేదోడు వాదోడుగా నిలిచామని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి (జూలై 8)ని పురస్కరించుకుని శనివారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 2022– ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రాష్ట్రంలోని 10.20 లక్షల మందికి పైగా రైతులకు డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద **రూ.1,117.21 కోట్ల పరిహారాన్ని కంప్యూటర్‌లో** బటన్ నొక్కి వారి ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. డాక్టర్ వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించిన తర్వాత అశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడారు. మహానేత వైఎస్సార్ జయంతి రోజున అన్నదాతకు పాదాభివందనం చేస్తూ ఏటా రైతు దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. 'నాన్న గారు గుర్తుకొచ్చినప్పుడల్లా రైతుల పట్ల ఆయన ఎలా స్పందించారన్నది గుర్తుకొస్తుంది. ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్, లక్షల ఇళ్లు, ఆరోగ్యశ్రీ పథకం.. 104, 108 గుర్తుకొస్తుంది. కుయ్.. కుయ్.. కుయ్.. అన్న శబ్దం కూడా గుర్తుకొస్తుంది' అని అన్నారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినప్పటికీ, ఆయన చేసిన మంచి ఎప్పటికీ గుర్తుంటుందని చెప్పారు. అందుకే ఆయన్ను గౌరవిస్తూ వ్యవసాయ, ఆరోగ్య, గృహ నిర్మాణ రంగాల్లో మనం చేపట్టిన కార్యక్రమాలు, పథకాలకు డాక్టర్ వైఎస్సార్ పేరే పెట్టామని స్పష్టం చేశారు. ఈ సభలో సీఎం జగన్ ఇంకా **ఏమన్నారంటే..**



డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం లబ్ధిదారులతో సీఎం వైఎస్ జగన్

ఆ ఐదేళ్లలో నోరెత్తలేదెందుకు?

- గత చంద్రబాబు ప్రభుత్వ ఐదేళ్లలో సగటున ప్రతి ఏటా 300 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించే పరిస్థితి. అంటే సగం రాష్ట్రంలో ఏటా కరువే. ఉమ్మడి అనంతపురం అంతా కరువుగానే కనిపించే పరిస్థితి. అటువంటి పరిస్థితుల్లో కూడా చంద్రబాబు ప్రభుత్వం పంట నష్టపోయిన రైతన్నలకు అరకొరగానే బీమా పరిహారం ఇచ్చింది. ఆ ఐదేళ్లలో కేవలం రూ.3,411 కోట్లు మాత్రమే. అది కూడా 30.85 లక్షల మంది రైతులకు మాత్రమే ఇచ్చింది.
- దేవుడి దయ వల్ల ఈ నాలుగేళ్లలో ఒక్క కరువు **మండలం లేకున్నా.. అప్పుడప్పుడు అధిక** వర్షాలు, ఇతర కారణాల వల్ల జరిగిన పంట నష్టాన్ని పరిగణలోకి తీసుకుని ఈ నాలుగేళ్లలో 54,48,000 మంది రైతులకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా రూ.7,802 కోట్లు పరిహారంగా చెల్లించాం.
- చంద్రబాబు ఐదేళ్ల కరువు కాలంలో రైతులకు అందాల్సిన బీమా పరిహారం అందలేదని ఇదే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5 ఏనాడూ నోరు మెదపలేదు. పైగా ఈ పెద్దమనిషి చంద్రబాబు రెయిన్ గన్‌తో కరువును పారదోలానంటూ ఫొటోలకు పోజులిస్తే.. కరువు వెళ్లిపోయిందని నిస్సిగ్గుగా రాశారు. ఇలాంటి దుర్మార్గులు మనం **మంచి చేస్తుంటే మొసలి కన్నీరు కారుస్తున్నారు.**

వ్యవసాయం వ్యాపారం కాదని గుర్తించాలి

- ప్రణాళికా బద్ధంగా, ప్రాధాన్యతా క్రమంలో నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేసేలా అడుగులు వేస్తున్నాం. కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల కోసం రూ.542 కోట్లతో బీటీపీ ప్రాజెక్టుకు సంబంధించి.. గత ప్రభుత్వంలో చంద్రబాబు ఎన్నికల కోసం టెంకాయ కొట్టి వదిలేశారు. దీని కోసం 1407 ఎకరాల భూసేకరణ చేస్తే తప్ప అడుగులు ముందుకు పడని పరిస్థితి. ఈ ప్రాజెక్టు కోసం రూ.208 కోట్లు రైతన్నల బ్యాంకు అకౌంట్లలోకి విడుదల చేస్తున్నాం.
- చంద్రబాబు హయాంలో ఆహార ధాన్యాల దిగుబడి 152 లక్షల టన్నులు ఉండేది. మన ప్రభుత్వంలో నాలుగేళ్లలో సగటున 13 లక్షల టన్నులు పెరిగి 165 లక్షల టన్నులకు చేరింది. ఈ నాలుగేళ్లలో రైతన్నలకు మంచి చేసేందుకు మీ బిడ్డ ప్రభుత్వం రూ.1,70,769 కోట్లు ఖర్చు చేసింది.
- రైతు చేస్తున్నది అన్నం పెట్టే వ్యవసాయం తప్ప వ్యాపారం కాదని పాలించే వాళ్లకు అర్థం కావాలి. రైతును మోసం చేయకూడదని, ప్రజలను మోసం చేయకూడదని పాలకుడికి ఒక నిబద్ధత ఉండాలి. అలాంటి నిబద్ధత, నైతికత ఉంటే ఆ మనిషిని, ఆ గుండెను ఒక వైఎస్సార్ అని, ఒక జగనన్న అంటారని సగర్వంగా తెలియజేస్తున్నా. అలాంటి నిబద్ధత, నైతికత లేకపోతే ఆ గుండెను, ఆ మనిషిని చంద్రబాబు నాయుడు అంటారు.



సీఎం ప్రసంగానికి సంతోషంతో చిన్నారుల ప్రతిస్పందన

16 విప్లవాత్మక మార్పులు



డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం చెక్కుతో సీఎం వైఎస్ జగన్

1 **ఇన్సూరెన్స్:** గ్రామ స్థాయిలో ఏ రైతన్నకు భారం పడకుండా ప్రతి పంటను ఈ–క్రాప్‌తో అనుసంధానం చేసి ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టడం ద్వారా ఉచిత బీమా పథకం కిందకు తెచ్చాం. ఇలా మన రాష్ట్రంలో తప్ప దేశంలో ఎక్కడా లేదు.

2 **వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్:** మూడు విడతల్లో వైఎస్సార్ రైతు భరోసా సాయం రూ.13,500 క్రమం తప్పకుండా ఇస్తున్నాం. ఈ నాలుగేళ్లలో 52.38 లక్షల మంది రైతులకు రూ.61,500 చొప్పున వారి ఖాతాల్లో నేరుగా జమ చేశాం. ఈ ఒక్క పథకం ద్వారా రూ.30,985 కోట్లు ఇచ్చాం. ఈ సొమ్ము చిన్న, సన్నకారు రైతులకు సంజీవనిలా ఉపయోగపడుతోంది.

3 **ఆర్బీకేలు:** 10,778 రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) ఏర్పాటు చేశాం. ఇది దేశంలోనే అతిపెద్ద విప్లవాత్మక మార్పు. విత్తనం మొదలు పంట అమ్మకం వరకు.. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు.. సలహాలు సహా ప్రతి అడుగులోనూ రైతులకు అండగా, తోడుగా ఉంటూ వారిని చేయి పట్టుకొని నడిపిస్తున్న వ్యవస్థ గ్రామ స్థాయిలో కనిపిస్తోంది. దేశం మొత్తం మన రాష్ట్రానికి వచ్చి ఎలా జరుగుతోందని చూసి వెళ్తున్నారు.

4 **ఈ-క్రాప్:** ఏ రైతు, ఏ పంట, ఎన్ని ఎకరాల్లో వేశాడన్నది గ్రామ స్థాయిలో, ఆర్బీకే స్థాయిలో స్పష్టంగా తెలిసిపోతుంది. దీని ఆధారంగా ఏ ఒక్క రైతు నష్టపోకుండా ప్రతి రైతుకు పారదర్శకంగా వడ్డీ లేని రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ చివరకు పంటల కొనుగోలులో కూడా మేలు జరుగుతోంది.

5 **పంట నష్టపరిహారం:** ఏ సీజన్‌లో పంట నష్టం ఆ సీజన్ ముగియక మునుపే రైతుల చేతుల్లో పెడుతున్న ఏకైక ప్రభుత్వం మనదే. ఈ నాలుగేళ్లలో 22.74 లక్షల మంది రైతన్నలకు రూ.1,965 కోట్లు ఇచ్చాం. తద్వారా ఎక్కడా దళారులు, మధ్యవర్తులు, లంచాలు లేవు. నేరుగా అర్హులందరికీ మేలు జరుగుతోంది.

6 **సున్నా వడ్డీ:** ఏ రైతు అయినా రుణం సకాలంలో చెల్లిస్తే ప్రోత్సాహం ఇస్తూ సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఇందులో మన రాష్ట్రం అగ్రగామి. గత ప్రభుత్వం సున్నా వడ్డీ, రుణ మాఫీ పథకాల్ని గాలికొదిలేసింది. రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి చివరకు రూ.15 వేల కోట్లు కూడా ఇవ్వకుండా రైతులను నిలువునా ముంచేసింది. ఆ అప్పులపై వడ్డీల మీద వడ్డీలు తడిసి మోపెడై రైతులు ఇబ్బందులు పడ్డారు. అలాంటి రైతులందరికీ మేలు చేస్తూ ఈ రోజు మీ బిడ్డ ప్రభుత్వం సున్నా వడ్డీ పథకం కింద 73.88 లక్షల మందికి రూ.1,835 కోట్లు ఇచ్చింది.

7 **ధాన్యం కొనుగోలు:** ధరలు రాకపోతే రైతులు నష్టపోకుండా ఆదుకోవడం కోసం రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. మిరప, పసుపు, ఉల్లి, చిరు ధాన్యాలు, అరటి బత్తాయి పంటలకూ కనీస మద్దతు ధర ప్రకటించాం. మార్కెట్‌లో రేటు తగ్గితే గ్రామ స్థాయిలో ఆర్బీకేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. దళారీ, మధ్యవర్తుల వ్యవస్థను పూర్తిగా తుడిచేశాం. చివరకి మిల్లర్లను కూడా తీసివేసి ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలుకు రూ.58,767 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. ఇతర పంటల కొనుగోలుకు రూ.7,633 కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ధాన్యం సేకరణ బకాయిలు రూ. 965 కోట్లు మనమే చెల్లించాం. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.384 కోట్ల విత్తన బకాయిలూ ఇచ్చాం. చివరకు గత ప్రభుత్వం ఎగ్గొట్టిన కరెంటు బకాయిలు రూ.8,800 కోట్లు కూడా మనమే కట్టాం.

8 **నాణ్యమైన ఉచిత విద్యుత్:** రైతన్నలకు పగటి పూటే 9 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఇందుకోసం రూ.1700 కోట్లతో ఫీడర్ల కెపాసిటీని అప్‌గ్రేడ్ చేశాం. ఇందుకు ఈ నాలుగేళ్లలో రూ.40,000 కోట్లు ఖర్చు చేశాం. మరో 30 ఏళ్ల పాటు రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చే పరిస్థితి ఉండేలా రూ.2.49కే వ్యవసాయ అవసరాల మేరకు 17వేల మిలియన్ యూనిట్లను సరఫరా చేసేటట్టుగా.. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో ఒప్పందం చేసుకున్నాం. ఆక్వా రైతులకూ యూనిట్ రూ.1.50కే ఇస్తున్నాం. ఇందుకు ఈ నాలుగేళ్లలో రూ.2,968 కోట్లు సబ్సిడీగా భరించాం.

9 **వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం :** ఆర్బీకేల ద్వారా సన్న, చిన్నకారు రైతులకు సాగులో అవసరమయ్యే యంత్రాలను అందుబాటులో ఉంచాం. రూ.1,100 కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం సబ్సిడీ రూపంలో రూ.400 కోట్లు ప్రభుత్వం భరించింది.

10 **భూ హక్కు పత్రాలు:** వంద ఏళ్లకు పైగా చుక్కల భూములుగా మిగిలిపోయిన 2.06 లక్షల ఎకరాలకు సంబంధించి 87,560 మంది రైతన్నలకు సంపూర్ణ భూహక్కు పత్రాలు ఇచ్చాం. గతంలో ఎవరూ పట్టించుకోలేదు.

11 **పశు సంరక్షణ:** పశుసంపద ద్వారా కూడా రైతులకు అదనంగా ఆదాయం పెరగాలని అడుగులు ముందుకు వేశాం. పశువుల కోసం కూడా 340 అంబులెన్స్‌లు తీసుకొచ్చాం. నియోజకవర్గానికి 2 చొప్పున ఈరోజు మనకు కనిపిస్తున్నాయి.

12 **జగనన్న పాల వెల్లువ:** రైతులకు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం పెంచేందుకు సహకార రంగానికి తోడుగా ఉండేటట్టుగా.. ప్రైవేట్ డెయిరీల గుత్తాధిపత్యానికి గండి కొడుతూ అమూల్ రంగ ప్రవేశం చేసేలా అడుగులు వేశాం. అమూల్ వచ్చిన తర్వాత రెండేళ్లలో 8 సార్లు రేట్లు పెంచారు. గేదె పాలు రూ.22, ఆవు పాలు రూ.11 అదనంగా పెరిగింది.

13 **చిరుధాన్యాలకు ప్రోత్సాహం:** బియ్యం మాత్రమే కాకుండా చిరుధాన్యాలను (మిల్లెట్స్) ప్రోత్సహిస్తున్నాం. 8 జిల్లాల్లో ఇంటింటికీ రేషన్ ద్వారా చిరుధాన్యాలు ఇవ్వడం మొదలు పెట్టాం. స్కూళ్లలో రాగిజావ ఇస్తున్నాం. 32 చిరుధాన్యాల ప్రాసెసింగ్ ప్లాంట్లు మొదలు పెట్టాం. చిరుధాన్యాలకు కనీస మద్దతు ధర ఉండేలా అడుగులు వేస్తున్నాం. ఒకవేళ ఆ ధర లేకపోతే ప్రభుత్వమే మార్కెట్‌లో జోక్యం చేసుకుని కొనుగోలు చేస్తుంది.

14 **సమగ్ర భూ సర్వే:** వందేళ్ల తర్వాత సమగ్ర భూ సర్వే నిర్వహిస్తున్నాం. రైతులకు గ్రామ స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా.. వాళ్ల భూములన్నింటికీ సమగ్రంగా సరిహద్దులు ఏర్పాటు చేసి, సర్వే రాళ్లను పాతించి, రైతుల రికార్డులు అప్‌డేట్ చేయించి, వివాదాలకు తావులేకుండా రైతుల చేతిలో భూహక్కు పత్రాలు పెట్టే గొప్ప కార్యక్రమం చేస్తున్నాం.

15 **గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు:** రిజిస్ట్రేషన్ కోసం ఎక్కడికో వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా 17 వేల రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటికే 2 వేల రెవెన్యూ గ్రామాల్లోని సచివాలయాల్లో సబ్ రిజిస్ట్రేషన్ సేవలు అందుతున్నాయి.

16 **మరింత పటిష్టంగా ఆర్బీకేలు:** రాబోయే రోజుల్లో ఆర్బీకేలను ఇంకా పటిష్టపరచబోతున్నాం. ఆర్బీకే స్థాయిలోనే సాయిల్ టెస్టింగ్ చేయించబోతున్నాం. గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ సర్టిఫికేషన్‌ను కూడా ప్రతి రైతన్నకు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. వాటి ద్వారా రైతులు ఇంకా ఎక్కువ ధరకు అమ్ముకునే అవకాశం కల్పించడానికి జీఏపీ సర్టిఫికేషన్ తీసుకురాబోతున్నాం. నానో ఫెర్టిలైజర్స్‌ను తీసుకురాబోతున్నాం. తద్వారా డ్రోన్లు, ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొస్తున్నాం. ఎరువులు ఎంత అవసరమో అంతే వేసేలా చూస్తాం. ఆర్బీకేల పరిధిలో ప్రైమరీ ప్రాసెసింగ్, జిల్లా కేంద్రాల్లో సెకండరీ ప్రాసెసింగ్ తీసుకువస్తున్నాం. అందుకు తగిన విధంగా గోదాములు ప్రారంభిస్తున్నాం. ఇవన్నీ రాబోయే రోజుల్లో జరగబోయే గొప్ప మార్పులు.

క్లుప్తంగా...

పేదల దేవుడు వైఎస్సార్

1,014వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: బహుజనులకు సంక్షేమాన్ని చేరువ చేసి పేదరికాన్ని తరిమేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని బహుజన పరిరక్షణ సమితి నాయకులు కొనియాడారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం 1,014వ రోజుకు చేరాయి. పలువురు నాయకులు మాట్లాడుతూ పేదలకు సేవచేయాలనే వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను ఆయన కుమారుడిగా సీఎం జగన్ సాకారం చేస్తున్నారని తెలిపారు. టీడీపీ అజెండాను భుజాన పెట్టుకుని జడా శ్రావణ్ కుమార్ రాజధానిలో పేదలకు ఇళ్లు వద్దంటూ పాదయాత్ర చేయడం కన్నా దౌర్భాగ్యం ఎక్కడా ఉండదన్నారు. నాయకులు బొలిమేర శ్యామ్యూల్, కారుమూరి పుష్పరాజ్, పెరికే వరప్రసాద్, పులి దాసు, ఈపూరి ఆదాం, బేతపూడి సాంబయ్య, మాదిగాని గురునాథం, జోషి పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు బీసీ సంఘం ఘన నివాళి



వైఎస్సార్ చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న నేతలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర చరిత్రలోనే పేద ప్రజలకు పెద్దదిక్కుగా నిలిచి వారి కన్నీళ్లు తుడిచిన నేత దివంగత సీఎం వైఎస్సార్ అని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మారేష్ అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా విజయవాడలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం వైఎస్సార్ చిత్రపటానికి అంజలి ఘటించారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి అనేక పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. బీసీ సంఘ నేతలు బేబీరాణి, వల్లభనేని మణికంఠ పాల్గొన్నారు.

175స్థానాల్లో గెలుపే లక్ష్యంగా 175 కార్లతో ర్యాలీ



బెంగళూరు నుంచి కుప్పానికి వెళుతున్న ర్యాలీ

సాక్షి, బెంగళూరు: దివంగత సీఎం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని బెంగళూరు ఐటీ విభాగం, సోషల్ మీడియా విభాగం శనివారం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాయి. ప్రగతి పథం పేరిట బెంగళూరు నుంచి ఏపీలోని కుప్పం వరకు భారీ కార్ల ర్యాలీ నిర్వహించాయి. రానున్న ఎన్నికల్లో 175కు 175 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించాయి. ముఖ్యంగా ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కలిగించడమే ప్రధాన లక్ష్యంగా ఈ ర్యాలీ సాగింది. బెంగళూరులోని హోసకోట టోల్‌గేట్ నుంచి శనివారం ఉదయం 6.30 గంటలకు 175 కార్లతో ప్రారంభమైన ర్యాలీలో వందలాదిగా వైఎస్సార్ అభిమానులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూజివీడులో 'ఎంఐజీ జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్'

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని మధ్య తరగతి ఆదాయ కుటుంబాలకు (ఎంఐజీ) స్థిర నివాసాల కల్పనలో భాగంగా ఏలూరు జిల్లా నూజివీడులో కొత్త 'ఎంఐజీ జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్'కు శ్రీకారం చుట్టినట్లు సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలోని మ్యాంగో గార్డెన్ రీసెర్చ్ సెంటర్‌కు ఆనుకుని ఉన్న 40.78 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 393 ప్లాట్లతో కొత్త ఎంఐజీ లేఅవుట్‌ను తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు. ఒక్కో చదరపు గజం ధరను రూ.8,500గా నిర్ణయించామన్నారు. ఆగస్టు 19వ తేదీ సాయంత్రం5 గంటలలోగా దరఖాస్తులను సమర్పించాలన్నారు. సందేహాలకు 0866–2527124 ఫోను నంబరును, మరిన్ని వివరాలకు ఎంఐజీ పోర్టల్ https:// migapdtcp.ap.gov.in ఏపీ సీఆర్డీఏ https://crda.ap.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా సోము వీర్రాజు

సాక్షి, న్యూఢిల్లీ /సాక్షి, అమరావతి: బీజేపీ ఏపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఇటీవల సోము వీర్రాజు స్థానంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరిని బీజేపీ అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే. జాతీయ కార్యవర్గంలోకి సోము వీర్రాజు సహా 10 మంది నాయకులకు అవకాశం కల్పించారు. ఇందులో బీజేపీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ కూడా ఉన్నారు. ఈ మేరకు బీజేపీ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

మహానేత వైఎస్సార్‌కు ఘనంగా స్మృత్యంజలి

ఇడుపులపాయలో సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక ప్రార్థనలు

- అనుబంధాన్ని గుర్తు చేసుకుని పూలమాలలు సమర్పణ
- కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళి
- నివాళులర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు





వైఎస్సార్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ భారతి, వైఎస్ విజయమ్మ తదితరులు.. తనయుడు వైఎస్ జగన్‌ను ఆత్మీయంగా ముద్దాడుతున్న విజయమ్మ

సాక్షి ప్రతినిధి, కడప: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా స్మృత్యంజలి ఘటించారు. ప్రత్యేకంగా అలంకరించిన సమాధిపై పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. అక్కడే ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనుబంధాన్ని తలచుకున్నారు. ఈ సందర్భంగా దివంగత మహానేత సతీమణి వైఎస్ విజయమ్మ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. సీఎం వైఎస్ జగన్ కుటుంబ సభ్యులందరితో పాస్టర్ నరేష్‌బాబు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఇడుపులపాయ చేరుకున్న సీఎం వైఎస్ జగన్.. సతీమణి వైఎస్ భారతి, తల్లి వైఎస్ విజయమ్మ, దివంగత వైఎస్ జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ, వైవీ స్వర్ణమ్మ, వైఎస్సార్ సోదరుడు వైఎస్ సుధీకర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, డాక్టర్ ఈసీ సుగుణమ్మ, డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డిలతో కలిసి వైఎస్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజాద్‌బాషా, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి, ఎమ్మెల్సీలు డీసీ గోవిందరెడ్డి, గంగుల ప్రభాకరరెడ్డి, పోతుల సునీత, రమేష్ యాదవ్, శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానమ్, ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాదరెడ్డి, డాక్టర్ సుధా, ఎస్.రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి పాల్గొన్నారు. సీఎం ప్రత్యేక కార్యదర్శి ధనుంజయరెడ్డి, డీఐజీ సెంథిల్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు, ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, జేసీ గణేష్‌కుమార్ తదితర అధికారులు సీఎం వెంట ఉన్నారు. అనంతరం ఇడుపులపాయలో వైఎస్ కుటుంబీకుల ప్రార్థన మందిరం సమీపంలో సింహాద్రిపురం నేతలతో సీఎం జగన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అంతకు ముందు అనంతపురం జిల్లా నుంచి హెలికాప్టర్‌లో ఇడుపులపాయకు చేరుకున్న సీఎంకు ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, కలెక్టర్ విజయరామరాజు స్వాగతం పలికారు.

వైఎస్సార్‌కు షర్మిల నివాళి

వేంపల్లె : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన కుమార్తె, వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఉదయం 8.10 గంటలకు వైఎస్సార్ సతీమణి విజయమ్మ, దివంగత వైఎస్ జార్జిరెడ్డి సతీమణితో కలిసి వైఎస్సార్ సమాధి వద్ద ఘనంగా నివాళులర్పించారు. షర్మిల వెంట ఆమె కుమారుడు రాజారెడ్డి, కుమార్తె అంజలి కూడా ఉన్నారు.



విజయనగరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బొత్స సత్యనారాయణ, కోలగట్ల వీరభద్రస్వామి తదితరులు



చిత్తూరు జిల్లా నగరి మండలం బుగ్గ అగ్రహారంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి రోజా



సత్తెనపల్లిలో మహిళకు కుట్టుమిషన్ అందజేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

వైఎస్సార్ అమర్‌రహే

రాష్ట్రంలో వాడవాడనా ప్రతిధ్వనించిన నినాదం.. 74వ జయంతి సందర్భంగా వైఎస్‌కు ఘనంగా నివాళులు

- పలు పొరుగు రాష్ట్రాల్లోనూ ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు
- 17 దేశాల్లో మహానేతకు ఎన్నారైల నివాళులు
- పేదలకు వస్త్ర, అన్నదానం చేసిన అభిమానులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- భారీ ఎత్తున రక్తదానం చేసి వైఎస్సార్‌పై అభిమానం చాటుకున్న ప్రజలు

సాక్షి, అమరావతి: పరిపాలనలో మానవత్వాన్ని జోడించి ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకంగా నిలిచి, పాలకుడంటే ఎలా ఉండాలో చాటిచెప్పిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా ప్రజలు, అభిమానులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. 'జోహార్ వైఎస్సార్.. వైఎస్సార్ అమర్‌రహే'' అంటూ వాడవాడనా నినదించారు. ప్రజలు మహానేత అందించిన పథకాలను గుర్తుచేసుకున్నారు. గ్రామగ్రామాన కేక్‌లు కట్ చేసి.. పేదలకు వస్త్ర, అన్నదానం చేశారు. భారీ ఎత్తున రక్తదానం చేసి మహానేతపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గాల్లో వైఎస్ జయంతి వేడుకలను వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పండుగలా నిర్వహించారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు సహా దేశంలో పలు రాష్ట్రాల్లో అభిమానులు, ప్రజలు మహానేతకు ఘనంగా నివాళులు అర్పించారు.

మీ పథకాలు మరువలేనివి

వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఘనంగా నిర్వహించారు. విజయవాడ పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యేలు పూల మాల వేసి నివాళులర్పించారు. జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లో జరిగిన కార్యక్రమాల్లో అభిమానులు కేక్ కట్ చేశారు. పెడన, గుడివాడ పట్టణాల్లో జరిగిన కార్యక్రమాల్లో మంత్రులు జోగి రమేష్, విడదల రజిని పాల్గొన్నారు. ఏలూరు జిల్లా గుండుగొలనులోని మెగా జగనన్న హౌసింగ్ కాలనీ ద్వారం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు. ఒంగోలు, సంతనూతలపాడు, మార్కాపురం, గిద్దలూరు, చీరాల, యర్రగొండపాలెం, దర్శి, అద్దంకి నియోజకవర్గాల్లో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి జయంతి వేడుకలు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఘనంగా జరిగాయి. పల్నాడులో జరిగిన కార్యక్రమాల్లో మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు, బాపట్లలో మేరుగ నాగార్జున పాల్గొన్నారు. నెల్లూరు జిల్లాలో ఊరూరా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ,, రైతులకు ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేసి తమ మనసుల్లో వైఎస్సార్ గుర్తుండిపోయారని ప్రజలు, అభిమానులు కొనియాడారు.

గుండెల్లో కొలువైన నేతకు జన నీరాజనం

ఉమ్మడి విశాఖ జిల్లాలో వైఎస్సార్ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పలువురు ఎమ్మెల్యేలు, నేతల ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీచేశారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆసుపత్రుల్లో పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. తమ గుండెల్లో కొలువైన జననేత వైఎస్సార్ జయంతి వేడుకలను ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. పార్వతీపురంలో వైఎస్సార్ విగ్రహానికి వేలాది మంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి పీడిక రాజన్నదొర సాలూరులో, విజయనగరంలో వైఎస్సార్ విగ్రహాలకు మంత్రి బొత్స సత్యనారాయణ, శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలో జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కోరుకొండలో రక్తదానశిబిరాన్ని నిర్వహించారు. కాకినాడ సిటీ బులుసు సాంబమూర్తి పాఠశాలలో పార్టీ, నాయకులు, కార్యకర్తలు, అన్న, వస్త్రదానం చేశారు. అమలాపురం ఏరియా ఆస్పత్రిలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు రక్తదాన శిబిరం నిర్వహించారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

విదేశాల్లో వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు..

ప్రపంచ వ్యాప్తంగా విదేశాల్లో ఎన్నారైలు, ప్రవాసాంధ్రులు మహానేత వైఎస్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, యూకే, జర్మనీ, దక్షిణాఫ్రికా, సింగపూర్, మలేసియా, ఒమన్, యూఏఈ, సౌదీ అరేబియా తదితర 17 దేశాల్లో ప్రవాసాంధ్రులు, భారతీయులు మహానేత వైఎస్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్రానికి, దేశానికి మహానేత వైఎస్ చేసిన సేవలను స్మరించుకున్నారు.

సేవా మార్గంలో జయంతి వేడుకలు..

దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అన్నదానం, రక్తదానం, వస్త్రదానం తదితర సేవామార్గాల్లో నిర్వహించారు. గంగాధరనెల్లూరు మండలం వెజ్జుపల్లెలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆధ్వర్యంలో, నగరి మండలంలోని బుగ్గ అగ్రహారంలో మంత్రి ఆర్కే రోజా ఆధ్వర్యంలో వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చిత్తూరు, పూతలపట్టు, కుప్పం, పలమనేరు, పుంగనూరులో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. తిరుపతిలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి గుమ్మనూరు జయరాం ఆలూరు నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కర్నూలు, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, ఎమ్మిగనూరు, నంద్యాల, నందికొట్కూరు, బనగానపల్లె, పాణ్యం, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ జయంతి ఉత్సవాలు ఆయన సొంత జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. కడపలో హెడ్ పోస్టాఫీసు వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి డిప్యూటీ సీఎం అంజద్‌బాషా క్షీరాభిషేకం చేశారు. పులివెందులలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్, జమ్మలమడుగు, కమలాపురం, రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగనే సీఎం: వైవీ సుబ్బారెడ్డి

త్వరలోనే ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా విశాఖ



వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వైవీ సుబ్బారెడ్డి

అచ్యుతాపురం (అనకాపల్లి): రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం ఖాయమని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ కాలనీలో వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న జగన్‌ను సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగించే సత్తా సీఎం జగన్‌కే ఉందన్నారు. త్వరలోనే విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా మారనుందని స్పష్టం చేశారు.

అధ్యయనం తర్వాతే పొత్తులపై నిర్ణయం: పవన్‌కళ్యాణ్



సాక్షి, అమరావతి: పొత్తుల గురించి ఆలోచించేందుకు సమయం ఉందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలా, పొత్తులతో వెళ్లాలా అనేది తర్వాత మాట్లాడుకునే విషయమన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వారాహి విజయ యాత్ర సాగిన నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, పరిశీలకులతో మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ మండల స్థాయిలో సమగ్ర అధ్యయనం తర్వాతే పొత్తులపై నిర్ణయం తీసుకుంటామన్నారు. బలంగా పనిచేస్తే అధికారం దానంతట అదే వచ్చి తీరుతుందన్నారు. జనసేన పార్టీ ప్రజల్లోకి బలంగా వెళ్తోందన్నారు. పార్టీ నేతలు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత పవన్ యాత్ర నాలుగు రోజులు

పవన్ రెండో విడత రాజకీయ పర్యటన ఆదివారం నుంచి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మొదలు పెట్టనున్నారు. ఈ విడతలో నాలుగు రోజులు మాత్రమే యాత్ర షెడ్యూల్‌ను జనసేన ప్రకటించింది. ఆదివారం ఏలూరు బహిరంగ సభ ఉంటుంది. 10న ఏలూరులో, 11న దెందులూరు నియోజకవర్గంలోనూ, 12న తాడేపల్లిగూడెంలో జరుగనున్న కార్యక్రమాల్లో పవన్ పాల్గొంటారని పార్టీ పేర్కొంది. కాగా, 12 తర్వాత కూడా యాత్రను పొడిగించే అవకాశం ఉందని తెలిపింది.

తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా వైఎస్సార్

- తండ్రికి తగ్గ తనయుడిగా సీఎం వైఎస్ జగన్ పరిపాలన
- ఆంధ్రరాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేలా సీఎం జగన్ అడుగులు
- వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వైఎస్సార్ జయంతి



రక్తదానం చేస్తున్న కార్యకర్తను అభినందిస్తున్న నేతలు

సాక్షి, అమరావతి: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ పదిలంగా ఉంటారని, ఆ మహామనిషిని ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నేతలు అన్నారు. మహానేత వైఎస్సార్ మరణించినా.. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్ పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. రాజన్న బిడ్డలం.. జగనన్న మనుషులం.. జగనన్న అనుచరులం .. జగనన్న సహచరులం.. ఆయన కుటుంబసభ్యులం అని లక్షలాది మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు గర్వంగా చెప్పుకునేలా పాలన ఉందన్నారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేశారు. పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(ప్రజావ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంపీ నందిగం సురేష్ ప్రారంభించారు. సజ్జల మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ రూపంలో వైఎస్సార్ మన మధ్యనే ఉన్నారని, ఆంధ్ర రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేలా సీఎం వైఎస్ జగన్ అడుగులు వేస్తున్నారని చెప్పారు. మంత్రి మేరుగు నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి ప్రభాకరరావు, ప్రభుత్వ సలహాదారులు చల్లా మధు, ఎస్.ఎం జియాఉద్దీన్, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, లిడ్‌క్యాప్ చైర్మన్ కె.రాజశేఖర్, నవరత్నాల ప్రోగ్రామ్ వైస్ చైర్మన్ నారాయణ మూర్తి పాల్గొన్నారు.

13న పురందేశ్వరి బాధ్యతల స్వీకరణ

సాక్షి, అమరావతి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరి ఈ నెల 13వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆమె రాష్ట్ర అధ్యక్షురాలి హోదాలో ఈ నెల 13న విజయవాడలోని రాష్ట్ర కార్యాలయానికి రానున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణరాజు తెలిపారు. పురందేశ్వరి బాధ్యతలు స్వీకరించిన అనంతరం వెన్యూ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న సమావేశంలో ప్రసంగిస్తారని చెప్పారు.

పేద ప్రజలకు చేరువగా వైద్యం

- ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో వైఎస్సార్ చరిత్ర సృష్టించారు
- సీఎం జగన్ వైద్య రంగాన్ని అభివృద్ధి బాట పట్టించారు
- గుడివాడ ప్రభుత్వాస్పత్రి నూతన బ్లాక్ ప్రారంభోత్సవంలో మంత్రి విడదల రజిని



భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రజిని

గుడివాడ టౌన్: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మాదిరిగానే ఆయన తనయుడు సీఎం జగన్ కూడా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ వంటి పథకాలతో ఇప్పటికే ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని చేరువ చేశారని పేర్కొన్నారు. శనివారం కృష్ణా జిల్లా గుడివాడలో రూ.10.28 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ ఏరియా ఆస్పత్రి బ్లాక్–2 భవనాన్ని ఆమె ప్రారంభించారు. తొలుత ఆస్పత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ వైఎస్సార్ జయంతి రోజున 100 పడకల ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన దేశంలో ఒక చరిత్ర సృష్టించిందన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించాలనే సంకల్పంతో వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి సేవలందిస్తే.. ఆయన తనయుడు సీఎం జగన్ వైద్య రంగం మొత్తాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలు మార్చడంతో పాటు కొత్తగా 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గతంలో ఏరియా ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరడంతో రోగులు ఇబ్బందులు పడేవారని వివరించారు. తాము అధికారంలోకి రాగానే ఆస్పత్రి దుస్థితిని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఆయన వెంటనే స్పందించి రూ.10 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. 22మంది వైద్యులు, 80 మందికి పైగా నర్సులు, ఇతర సిబ్బందితో వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. పలువురు అధికారులు, నేతలు పాల్గొన్నారు.

తెలంగాణ

ఉమ్మడి ఏపీ అభివృద్ధిపై చెరగని సంతకం వైఎస్సార్

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా చూసిన మహానేత
- వైఎస్సార్ 74వ జయంతి వేడుకల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



హైదరాబాద్‌లో వైఎస్ విగ్రహానికి నేతల నివాళి

సాక్షి, హైదరాబాద్, బంజారాహిల్స్, సాక్షి ప్రతినిధి, ఖమ్మం : మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని శనివారం వాడవాడలా నిర్వహించారు. కాంగ్రెస్ శాసనసభా పక్షం (సీఎల్పీ) నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, కోటింరెడ్డి వినయ్‌రెడ్డి తదితరులు ఉదయం బంజారాహిల్స్ సిటీ సెంటర్, పంజాగుట్ట సర్కిల్‌లలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీభవన్, సీఎల్పీ కార్యాలయంలో వైఎస్సార్ ఫొటోకు పూలమాల వేసి ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు ఆర్థిక సాయం అందించారు. అనంతరం భట్టి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి తన రెండు కళ్లుగా భావించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన గొప్ప దార్శనికుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ అని కొనియాడారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిపై చెరగని సంతకం వైఎస్సార్ అని వ్యాఖ్యానించారు. సమాజంలో అసమానతలు తొలగించాలని, పుట్టిన ప్రతిబిడ్డ చదవాలని ఆకాంక్షించిన నాయకుడు వైఎస్సార్ అని గుర్తు చేశారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలనే వైఎస్సార్ చివరి కోరికను నిజం చేయడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కంకణ బద్ధులై, అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా భట్టి పిలుపునిచ్చారు.

తెలంగాణలో వైఎస్ పాలన రావాలి: మాజీ ఎంపీ పొంగులేటి

అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకెళ్లిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డికే దక్కుతుందని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పలుచోట్ల వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించడంతో పాటు వైరా తదితర ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణలో మళ్లీ వైఎస్ తరహా పాలన రావాలన్నారు.



చీమలు బలములేని జీవులు అయినను అవి వేసవిలో తమ ఆహారమును సిద్ధపరచుకొనును.
– క్రైస్తవ ధర్మం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, **తిథి:** బ. సప్తమి రా. 1.23 వరకు, తదుపరి అష్టమి, **నక్షత్రం:** ఉత్తరాభాద్ర రా. 1.15 వరకు, తదుపరి రేవతి, **వర్జ్యం:** ఉ. 11.35 నుండి 1.08 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.50 నుండి 5.43 వరకు, **అమృతఘడియలు:** రా.8.42 నుండి 9.54 వరకు.

సూర్యోదయం : 5.35
సూర్యాస్తమయం : 6.35
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

ప్రజాస్వామ్యాన్ని కాపాడేదెలా?

మహారాష్ట్రలో శివసేన పార్టీలో వచ్చిన చీలిక సంక్షోభం ఒక కొలిక్కి రాకుండానే, తాజాగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లోనూ ఉపద్రవం పుట్టింది. అనిశ్చితి అనేది రాజకీయాల్లో భాగమే కావచ్చు, కానీ ఈ రాజకీయ సంక్షోభాల వల్ల ప్రభుత్వాలు అస్థిరపడుతున్నాయి. దీనివల్ల ప్రజాస్వామ్యం అన్నది అపహాస్యం పాలవుతోంది. దీంతో ఫిరాయింపుల నిరోధక చట్టం మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఈ చట్టాన్ని మరింత పటిష్ఠపరిస్తే ప్రయోజనం ఉంటుందని కొందరూ, అసలు ఆ చట్టాన్నే రద్దు చేయాలని మరికొందరూ వాదిస్తున్నారు.

పార్టీ ఫిరాయింపులను చట్టాలు నిరోధించలేవు!

అభిప్రాయం



చక్షు రాయ్

రాజకీయ పార్టీలో అంతర్గత విభేదాలు ఎప్పుడూ ఒక పద్ధతిని అనుసరిస్తాయి. వర్గ విభేదాలు బహిరంగంగా మారిన తర్వాత, ప్రతి ఒక్క పక్షం కూడా పార్టీపై నియంత్రణ సాధించడానికి ప్రయత్నిస్తుంది. మొదటగా, రెండు గ్రూపులూ తమతమ కార్యకర్తలను నియమిస్తాయి, పార్టీ స్థానాల నుండి ప్రత్యర్థులను తొలగిస్తాయి. అప్పుడు, రెండు వైపులా ప్రత్యర్థి సమూహానికి చెందిన చట్టసభ సభ్యుల సభ్యత్వం నుండి అనర్హులుగా ప్రకటించే ప్రక్రియను ప్రారంభిస్తాయి. చివరగా, పార్టీపై నియంత్రణను చేజిక్కించుకోవడానికి చట్టపరమైన తగాదాలు ప్రారంభమవుతాయి. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పార్టీ గుర్తు, దాని పేరు ఏ వర్గాని దన్న సంగతి నిర్ణయిస్తుంది. అనర్హత నిర్ణయించే క్రమంలో తెలుసుకున్న సమాచారం మేరకు శాసనసభ ప్రిసైడింగ్ అధికారి (స్పీకర్) ప్రతి వర్గానికి చెందిన చట్ట సభ సభ్యుల బలం ఎంతో నిర్ణయిస్తారు. ప్రతి దశలో, ప్రతి గ్రూపునకు చెందిన సంఖ్యా బలం, పార్టీ రాజ్యాంగం ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషిస్తాయి.

మహారాష్ట్రను చుట్టుముట్టిన రాజకీయ నాటకంలో, శరద్ పవార్, అజిత్ పవార్‌ల నుండి మొదటి రెండు దశలు అంటే... టిట్-ఫర్-టాట్ తొలగింపులు, అనర్హతా పిటిషన్ల దాఖలు చేయడం ఇప్పటికే పూర్తయ్యాయి. మూడవ దశ ప్రారంభం కావడానికి కొద్ది సమయం మాత్రమే ఉంది.

ఎన్సీపీకి శాసనసభలో 53 మంది, శాసనమండలిలో తొమ్మిది మంది, లోక్‌సభలో ఐదుగురు, రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. అయితే ఎవరి వర్గంలో గణనీయమైన సంఖ్యలో నాయకులు ఉన్నారనే విషయం తెలియడంలేదు. ఇది కీలకమైనది. శివసేన కేసులో, ఎన్నికల చిహ్నాలపై, ఫిరాయింపులపై నిర్ణయం తీసుకునేటప్పుడు ఈసీఐ, స్పీకర్ ఇద్దరూ శాసనసభలో, పార్టీ సంస్థాగత విభాగాలలో వర్గ బలాలను పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది.

సుప్రీంకోర్టు నొక్కిచెప్పిన రెండో అంశం పార్టీ రాజ్యాంగం. ఎన్సీపీ రాజ్యాంగం ఒక వివరణాత్మక పత్రం. ఇది పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల నియామకం, వారి పాత్ర, క్రమశిక్షణా చర్యల ప్రక్రియను నిర్దేశిస్తోంది. చివరి నుంచి రెండో నిబంధన పార్టీని రద్దు చేయడం లేదా మరొక సంస్థలో విలీనం చేసే ప్రక్రియను తెలియజేస్తోంది. ఈ అంశంపై పార్టీ జాతీయ కమిటీ మాత్రమే నిర్ణయం తీసుకోగలదని అది పేర్కొంది. పార్టీ అధ్యక్షుడు ఈ కమిటీ సమావేశానికి నెల రోజుల ముందు నోటీస్ ఇస్తారు. కోరమ్, కమిటీలోని ఎన్నుకోబడిన సభ్యులలో 75 శాతం అని కూడా ఈ పత్రం నిర్దేశిస్తోంది. పార్టీని రద్దు చేయడానికి లేదా విలీనం చేయడానికి 90 శాతం మంది అంగీకరించాలి.

మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్ ఫిరాయింపు పిటిషన్లపై విచారణ ప్రారంభించినప్పుడు, ఆయన ముందు ఈ పత్రం ఉంటుంది. గత సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న సేన పిటిషన్లతోపాటు రెండు ఎన్సీపీ వర్గాల ఫిరాయింపు అభ్యర్థనలు 11 వరకు ఆయన ముందు ఉన్నాయి. ఎన్సీపీ సంక్షోభం ముదిరితే, సేన మాదిరిగానే, దాదాపు ఎన్సీపీ శాసనసభ్యులందరూ ఏదో ఒక వర్గం నుండి అనర్హత ప్రమాదాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. రాష్ట్రంలోని దాదాపు 100 మంది చట్టసభ సభ్యులు అంటే అసెంబ్లీ బలంలో మూడింట ఒక వంతు – ఫిరాయింపుల నిరోధక చట్టంలో చిక్కుకునే పరిస్థితిని ఇది సృష్టించవచ్చు.


దురదృష్టవశాత్తు, ఈ చట్టం తరచుగా పరిష్కారం కంటే సమస్యగానే ఉంటోంది. శాసనసభ అమాయకత్వం లేదా రాజకీయ వంచన 1985లో ఈ చట్టం ఆమోదం పొందడానికి దారి తీసింది. ఒక రాజకీయ పార్టీ టిక్కెట్‌పై ఎన్నికైన చట్టసభ సభ్యులు పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా ప్రవర్తించినా లేదా ఓటు వేసినా రెండు మినహాయింపులతో తమ స్థానాన్ని కోల్పోతారని ఇది పేర్కొంది. మొదటి మినహాయింపు ఏమిటంటే, చట్టసభ సభ్యులలో మూడింట ఒక వంతు మంది పార్టీ నుండి విడిపోతే, దానిని ఫిరాయింపుగా పేర్కొనరు. ఈ నిబంధన ప్రభుత్వాలను పడగొట్టడానికి విస్తృతంగా ఉపయోగపడింది. చివరికి 2003లో పార్లమెంటు దానిని తొలగించింది. రెండవ మినహాయింపు – విలీన నిబంధన అని పిలవబడేది – ఒక రాజకీయ పార్టీ మరొక దానితో విలీనం అయితే, విలీనంలో భాగమైన చట్టసభ సభ్యులను అనర్హులుగా ప్రకటించరు. పైగా పార్టీ శాసనసభ్యులలో మూడింట రెండొంతుల మంది అంగీకరించినట్లయితే అటువంటి విలీనం జరిగినట్లు పరిగణిస్తారు.

దీన్ని యథాతథంగా తీసుకుంటే, ఒక రాజకీయ పార్టీని మరొక దానితో విలీనం చేయడానికి కావాల్సిందల్లా దాని శాసన సభ్యులలో మూడింట రెండు వంతుల మందిని ఒప్పించడమే. ఉదాహరణకు, 2019 రాష్ట్ర ఎన్నికల తర్వాత, 10 మంది సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ ఎమ్మెల్యేలు బీజేపీలో విలీనం అయ్యారు. ఫలితంగా ఇంతకుముందు ఒక్క సభ్యుడు కూడా లేని బీజేపీ ఒక్కసారిగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది.

అయితే పార్టీ ఫిరాయింపులను నిరోధించే ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అర్థం చేసుకోవాలని సుప్రీం కోర్ట్ శివసేన కేసు విషయంలో భావించింది. పార్టీకి చెందిన చట్ట సభలకు ఎన్నికైన సభ్యులలో మూడింట రెండు వంతుల మంది విలీనం కావడానికి ముందు... ఆ రాజకీయ పార్టీకి చెందిన కార్యకర్తలు, సభ్యులు విలీనం అవ్వాలి. అప్పుడే ఒక పార్టీ మరో పార్టీలో విలీనం అయినట్లు పరిగణిస్తారు. విలీనాన్ని నిర్ధారించ వలసిన చట్ట సభ స్పీకర్ విలీనానికి ఎంత మంది పార్టీ కార్యకర్తలు అనుకూలంగా ఉన్నారో ఎలా తెలుసుకుంటారు? అందుకే 1999లో లా కమిషన్ విలీన నిబంధనను తొలగించాలని సిఫార్సు చేసింది. కానీ అది అమలుకు నోచుకోలేదు.

ఫిరాయింపుల నిరోధక చట్టం ఏనాడూ పని చేయలేదు. ఉదాహరణకు, సేన ఫిరాయింపు కేసు గత ఏడాది జూన్‌లో ప్రారంభమైంది, కానీ ఎక్కడా అది ముగింపునకు రాలేదు. ప్రస్తుత ఎన్సీపీ ఫిరాయింపు పిటిషన్‌లకు కూడా ఒక సంవత్సరం పట్టవచ్చు. అప్పటికి ఎన్నికలు సమీపిస్తాయి. దీంతో అప్పటి వరకు జరిగిన ప్రక్రియ అంతా–కనీసం రాజకీయంగా చూసినా నిష్ఫలమైనట్లే. రాజ్యాంగంలో కొన్ని చట్టపరమైన నిబంధనలను చేర్చినంత మాత్రాన రాజకీయ నైతికతను సాధించలేమని మనం గ్రహించాల్సిన సమయం ఇది. ఫిరాయింపుల సమస్యను ఎప్పటికైనా పరిష్కరిస్తుందనే ఆశతో అంటిపెట్టుకోకుండా 'ఫిరాయింపుల నిరోధక చట్టా'న్ని పూర్తిగా తొలగించడం మంచిది. ఫిరాయింపులు రాజకీయ సమస్యలు, వాటికి రాజకీయ పరిష్కారాలు అవసరం. ఈ విషయంలో చట్టం పరిమిత పాత్ర మాత్రమే పోషిస్తుంది.

వ్యాసకర్త లెజిస్లేటివ్, సివిక్ ఎంగేజ్‌మెంట్ హెడ్, పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్
('ది హిందుస్థాన్ టైమ్స్' సౌజన్యంతో)



చట్టాన్ని మరింత శక్తిమంతం చేయాలి!

అభిప్రాయం



సాయంతన్ ఘోష్

మహారాష్ట్రలో ఫిరాయింపుల రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నిలువునా చీలిపోవడం, మరాఠా యోధుడు శరద్ పవార్‌ను తోసిరాజంటూ ఆయన కుమారుడి వరసైన అజిత్ పవార్ శివసేన (షిండే)– భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వంలో భాగమైపోవడం చాలామందిని ఆశ్చర్యచకితులను చేసింది. అనిశ్చితి అనేది రాజకీయాల్లో భాగమే కావచ్చు కానీ ఈ సంఘటనతో ఫిరాయింపులు, ప్రజాస్వామ్య పరిరక్షణ అన్న అంశాలు మరోసారి ముఖ్యమైన చర్చనీయాంశాలుగా మారాయి. తరువాతి పరిణామాల్లో ప్రజలు ఒకింత గందరగోళంలోనూ, ఆందోళనలోనూ పడిపోయారు. ఎన్నో ప్రశ్నలు వారినిప్పుడు ముప్పిరిగొంటున్నాయి. పార్టీ చీలిపోనుందని శరద్ పవార్ ముందుగా అంచనా వేయలేకపోయారా? ఈ రాజకీయ తిరుగుబాటు ప్రాముఖ్యత ఎంత? బీజేపీపై దీని ప్రభావం ఏమిటన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ ప్రశ్నలుగా ఉన్నాయి.

రాజకీయాల్లో ఫిరాయింపులు ఇప్పుడు చాలా సాధారణ విషయమైపోయాయి. ఎంతగానంటే.. ఇది తప్పు అని ఖండించడమూ దండగ అనుకునేంత. కొన్ని ప్రతిపక్ష పార్టీలను మినహాయిస్తే ఈ ఫిరాయింపు రాజకీయాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలన్న విషయంపై ఏకాభిప్రాయం లేదు. ఈ నేపథ్యంలోనే ప్రజాస్వామ్య పరిరక్షణ మాటేమిటన్న కీలకమైన ప్రశ్న ఎదురవుతోంది. ఫిరాయింపుల అంశం చట్టసభలకు సంబంధించిన అంశమైనప్పటికీ అవి అర్థవంతమైన చర్య ఏదీ తీసుకునే పరిస్థితుల్లో లేవన్నది సుస్పష్టం. ఇది దురదృష్టకరమైన అంశం. అందుకే న్యాయ వ్యవస్థ అయినా ఆచరణ సాధ్యమైన రీతిలో ఈ ఫిరాయింపుల భాగోతానికి ఒక ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేయాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలుపుతూ గర్హనీయమైన ఫిరాయింపులను దూరం చేయాలి.

రాజకీయ ఫిరాయింపులను నిరోధించేందుకు... నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా చేసేందుకు, రాజకీయ స్థిరత్వం లక్ష్యాలుగా 1985లో 'ఫిరాయింపుల నిరోధక చట్టం' ఏర్పాటయ్యింది. ఈ చట్టాన్ని భారత రాజ్యాంగంలో పదవ షెడ్యూల్‌లో ప్రక్షిప్తం చేశారు. రాజకీయ నేతలు తమ ఇష్టానుసారం పార్టీలు మారుతూండటాన్ని నిలపాలన్నదే దీని లక్ష్యం. ప్రజా ప్రతినిధుల్లో ఒకింత నిబద్ధత, విశ్వసనీయత పెంపొందించాలన్నది సంకల్పం. దీనివల్ల రాజకీయ ముఖచిత్రంలో తరచూ మార్పులుండవని భావించారు. అనైతిక పార్టీ ఫిరాయింపులకు ప్రతిక్రియగా రూపొందిన ఈ చట్టం ప్రజాస్వామ్య మౌలిక విలువలూ, సిద్ధాంతాలకూ ముప్పుగా మారిన విషయం తెలిసిందే. అంతేకాకుండా ఈ దేశ రాజకీయ ప్రక్రియలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లేందుకూ ఈ ఫిరాయింపులు కారణమయ్యాయి. అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గమనిస్తే ఈ ఫిరాయిపుల నిరోధక చట్టాన్ని మరింత బలపరచాల్సిన సమయం ఆసన్నమైనట్లే కనిపిస్తోంది. దీనిద్వారా ప్రజాస్వామ్య సంస్థల పవిత్రతను కాపాడవచ్చు.

మహారాష్ట్రలో ఇటీవలి పరిణామాలు అందరినీ ఆశ్చర్యపరిచిన మాట నిజం. శివసేన, ఎన్సీపీ లాంటి ప్రముఖ రాజకీయ పార్టీలు ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఏమాత్రం లెక్క చేయకుండా వ్యవహరించాయి. బీజేపీ ప్రభుత్వానికి మద్దతిచ్చే క్రమంలో ఈ రెండు పార్టీలు నైతికంగా పతన మయ్యాయని చెప్పాలి. ఈ ఉదంతం మరోసారి స్పష్టం చేసేది ఏమిటంటే... రాజకీయ నేతలకు ఫిరాయింపుల నిరోధక చట్టంపట్ల ఏమాత్రం గౌరవం లేదని! దురదృష్టకరమైన అంశం ఏమి టంటే అసెంబ్లీ స్పీకర్, గవర్నర్లు కూడా ఈ విషయంలో కుమ్మక్కై వ్యవహరిస్తూండడం. ఫిరాయింపులను ప్రోత్సహిస్తూండటం. శివసేన విషయంలో గవర్నర్లు, స్పీకర్ల ఈ అనైతిక కుమ్మక్కు విషయమై దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇప్పటికే ఒక విస్పష్టమైన తీర్పు నిచ్చింది. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో పార్టీ చీలినప్పుడు జరిగిన అవ్యవహారాలు అన్నింటినీ ఎత్తిచూపింది.

ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని బలపరచడం ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత సుసంపన్నం చేయడమే. ప్రభుత్వాలు ఎన్నికైన కాలం మొత్తం కొనసాగేందుకు అవకాశం కల్పించడమే. సైద్ధాంతిక సారూప్యత, పార్టీ క్రమశిక్షణ, ప్రజాభీష్టాలకు గౌరవం దక్కేలా చేయడం. రాజకీయ సుస్థిరత అనేది ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేసేందుకు చాలా కీలకం అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తరచూ ఫిరాయింపులు చోటు చేసుకుంటూంటే పరిపాలన అనేది బలహీనపడుతుంది. విధానాల అమలుకూ అవరోధాలు ఎదురవుతాయి. బలమైన చట్టం మాత్రమే నేతలు తమ స్వప్రయోజనాల కోసం పార్టీలు మారడాన్ని అడ్డుకోగలదు.

ప్రస్తుతం దేశంలో చోటు చేసుకుంటున్న ఫిరాయింపులను దృష్టిలో ఉంచుకుంటే ఇంకో ముఖ్యమైన విషయాన్ని కూడా మనం గుర్తుంచుకోవాలి. రాజకీయ నేతలు పార్టీలు మార్చినంత సులువుగా సిద్ధాంతాలనూ వదిలేసుకుంటున్నారు. రాజకీయాల పరిధిలో ఇది బాధాకరమైన ధోరణి. తాము ప్రకటించే సైద్ధాంతిక ఆలోచనలకు భిన్నంగా మనం ఎన్నుకున్నవారు వ్యవహరిస్తూండడం మనం చూస్తూనే ఉన్నాం. వ్యక్తిగత లాభాల కోసం, తమ రాజకీయ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు తాము నమ్మి ఆచరించే సిద్ధాంతాలను కూడా వదిలించుకునే పరిస్థితి ఏర్పడిందన్నమాట.

పార్లమెంటులో కేవలం రెండు స్థానాలు మాత్రమే కలిగి ఉన్న స్థితి నుంచి భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టే స్థాయికి ఎదగడం గురించి తెలిసిందే. గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేసిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఎదిగిన వైనమూ మనం చూశాం. ఈ అనూహ్యమైన ఎదుగుదల వేర్వేరు నేపథ్యాలున్న రాజకీయ నేతల్లోనూ... కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రాంతీయ పార్టీల్లోనూ, బీజేపీ అసంతృప్త నేతల్లోనూ ఆసక్తిని రేకెత్తించింది. అధికార పార్టీ పక్షాన ఉంటే లభించే లాభాలేమిటో మన నేతలకు చాలా స్పష్టంగా తెలుసు.

ఈ నేపథ్యంలో ప్రస్తుతం భారత ప్రజాస్వామ్యానికి గడ్డు కాలమని చెప్పక తప్పదు. ప్రజాస్వామ్య పరిరక్షణ అవసరాన్ని కూడా ప్రస్తుత పరిస్థితులు చెబుతున్నాయి. మహాత్మగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, అటల్ బిహారీ వాజ్‌పేయి, జయప్రకాశ్ నారాయణ్ వంటి మహామహులైన రాజకీయ నేతలున్న ఈ దేశంలో ఇప్పుడు తమదైన రాజకీయ సిద్ధాంతాలు కలిగిన వాటికి నిజాయితీతో కట్టుబడి ఉన్న నేతలు కరవయ్యారంటే బాధాకరమే. ఇదో రకమైన రాజకీయ శూన్యతని చెప్పాలి. ప్రభుత్వం, ప్రజలపట్ల ఏమాత్రం బాధ్యత లేని నేతలున్న కాలం. ఇప్పటికైనా న్యాయస్థానాలు చొరవ తీసుకుని ఈ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని బలపరచడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ప్రయత్నం చేస్తాయని ఆశిద్దాం!

వ్యాసకర్త జర్నలిజం అధ్యాపకులు, కాలమిస్టు
('ఫ్రీ ప్రెస్ జర్నల్' సౌజన్యంతో)

శరద్ పవార్ (ఎన్సీపీ అధ్యక్షుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

అజిత్ ఇంతపని చేస్తాడని నేనస్సలు ఎప్పుడూ ఊహించకుండా లేను. 63 ఏళ్లకు కాకున్నా తన 82 లేదా 83వ యేటనైనా అజిత్ ఈ పని చేసి ఉండేవాడు. అతడికి కావలసింది చిన్నాన్న శరద్ పవార్ కాదు. జీవితంలో ఒక్కరోజైనా సీఎం పవర్.

చవాన్ దగ్గర నాలుగేళ్లు డిప్యూటీ సీఎంగా ఉన్నాడు. ఫడ్నవిస్ దగ్గర నాలుగు రోజులు డిప్యూటీ సీఎంగా ఉన్నాడు. ఉద్ధవ్ దగ్గర రెండున్నరేళ్లు డిప్యూటీ సీఎంగా ఉన్నాడు. ఇప్పుడు షిండే దగ్గర ఎనిమిది రోజులుగా డిప్యూటీ సీఎంగా ఉంటున్నాడు.

జీవితమంతా డిప్యూటీనేనా అని అజిత్ ఫ్రస్ట్రేషన్. ఈసారైనా సీఎం కాలేకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయేలా ఉన్నాడు.

నేనొకవేళ ఇప్పుడు సీఎంగా ఉండి ఉంటే సొంత చిన్నాన్నే కదా అనే చనువుతో పార్టీని చీల్చి తను సీఎం అయి ఉండేవాడు. సీఎంగా లేను కనుక 'పార్టీని, పార్టీ సింబల్‌ని నాకు ఇచ్చేస్తే కనీసం ఇప్పుడైనా సీఎంని అవుతాను కదా చిన్నాన్నా.. 82 ఏళ్లు నిండాయి మీకు. ఇంకా ఎన్నాళ్లు ఉంటారు?" అని విజ్ఞాపనగా



నిందిస్తున్నాడు. "నువ్వు దేవుడివి చిన్నాన్నా. నువ్వంటే నాకు గౌరవం చిన్నాన్నా.." అంటూనే "ఐ.ఎ.ఎస్.లు 60 ఏళ్లకు, బీజేపీలో 75 ఏళ్లకు రిటైర్ అవుతున్నారు చిన్నాన్నా.." అంటున్నాడు!

వారం అయింది. తొమ్మిది మంది ఎమ్మెల్యేలను తీసుకుని పక్కకు వెళ్లిపోయాడు అజిత్. ఆ తొమ్మిది మంది ఈ వారం రోజుల్లో 32 మంది అయ్యారని బయటి నుంచి ఫోన్ చేసి.. "బ్లెస్ చెయ్యండి చిన్నాన్నా.." అని అడుగుతున్నాడు! బ్లెస్ చెయ్యడం అంటే.. మిగతా 21 మంది ఎమ్మెల్యేలను తనకు ఇచ్చేయడం.

ఒకరు ఇస్తే వచ్చేది ఒకరు తీసుకుంటే పోకుండా ఉంటుందా? ఎవరికై వాళ్లు సాధించుకోవాలి. 83 ఏళ్ల పవార్ పోతేనే 63 ఏళ్ల పవార్ వచ్చే పనైతే 53 మంది ఎమ్మెల్యేలు ఏ పవార్‌తో ఉన్నట్లో ఆలోచించాడా అజిత్?

లోపలే ఉండి లోపల ఉండేవాళ్లతో పోరాడేవారు ఎప్పటికీ గెలవలేరు. బయటికి వచ్చేయాలి. అవసరం అయితే బయటకు పంపించుకునేలా పోరాటం చేయాలి.

అజిత్‌కి సీఎం అవ్వాలని ఉన్నట్లే, నాకూ పీఎం అవాలని ఉండేది. అవాలని ఉండటం కాదు, పీఎం అయ్యే అవకాశం కూడా వచ్చింది. కానీ అయ్యానా? కానిచ్చారా?

"నువ్విక ఎప్పటికీ వెళ్లిపోవా చిన్నాన్నా.." అని అజిత్ ఇప్పుడు అడిగినట్లే.. "పవార్ ప్రధాని అయ్యాడంటే ఇక ఎప్పటికీ వెళ్లిపోడు.." అని అప్పట్లో కాంగ్రెస్ అనుకుంది. నాకు బదులుగా పీవీని ప్రధానిని చేసింది. నాకై నేను బయటికి పంపించుకునేలా పోరాడి, వేరే పార్టీ పెట్టుకున్నాను. ఆ పార్టీనే అజిత్ ఇప్పుడు తనకు ఇమ్మని అడుగుతున్నాడు!

"శరద్‌జీ.. దేవగిరి బంగళా నుంచి మిమ్మల్ని కలిసేందుకు ఒకరు వచ్చారు.." అని చెప్పారు అశోక్‌రావ్ నా గదిలోకి వచ్చి. ఆదివారం అజిత్ వైపు వెళ్లి, గురువారం మళ్లీ నా వైపు తిరిగి వచ్చిన ఎమ్మెల్యే అశోక్‌రావ్.

"దేవగిరి బంగళా అంటే అజిత్ పవారే కదా.." అని అంటున్నానూ.. "చిన్నాన్నా.. నన్ను ఆశీర్వదించండి. జూలై 22న నా బర్త్‌డే.." అంటూ అజిత్ నేరుగా లోపలికి వచ్చేశాడు!

"ఇంత ముందుగా ఏంటి అజిత్!" అన్నాను.. తనను దగ్గరకు తీసుకుంటూ.

"ఎందుకో ముందుగానే మీ ఆశీస్సులు తీసుకోవాలనిపించింది చిన్నాన్నా.." అన్నాడు!

"82 అయినా, 92 అయినా నేనెప్పుడూ ఎఫెక్టివ్‌గానే ఉంటాను అజిత్.." అని నవ్వాను.

"చిన్నాన్నా.. ఒక డౌట్. కొన్ని జీవితాలు ఎందుకని ఎప్పుడూ సెకండ్ ప్లేస్‌లోనే ఉండాలి?!" అని ఆవేదనగా అడిగాడు.

ఏం చెప్పి అతడిని డిప్రెషన్ నుంచి తప్పించాలి?

ప్లేస్‌లు ముఖ్యం కాదు అజిత్, ఏ ప్లేస్‌లో ఉన్నా ఎఫెక్టివ్‌గా ఉండటం ముఖ్యం.. అని చెబితే కన్విన్స్ అవుతాడా? అవకుండా 'మీ బ్లెసింగ్స్ ఉంటే చాలు చిన్నాన్నా, సెకండ్ ప్లేస్ నుంచి ఫస్ట్ ప్లేస్‌లోకి వెళ్లిపోతాను..' అంటాడా?!

బౌద్ధాన్ని కలిపేసుకున్నారు!

అభిప్రాయం



డా॥ దేవరాజు మహారాజు

బౌద్ధం బలంగా ఉన్న దేశాలలో రాముణ్ణి, రావణుణ్ణి ఇప్పటికీ బౌద్ధులు గానే పరిగణిస్తారు. వేల సంవత్సరాలుగా అక్కడ ప్రచారంలో ఉన్న సాహిత్య ప్రభావం అక్కడి ప్రజల మీద ఉంది. ఇతర దేశాలలో మనువాదుల ప్రభావం లేదు కాబట్టి, మార్పులకు లోను కాని మూల రచనలే అక్కడ కొనసాగుతున్నాయి.

బౌద్ధుల 'వైపుల్య సూత్రా'లలో 'లంకావతార' అనే ఒక పేరు తటస్థ పడుతుంది. అందులో బుద్ధుడు బౌద్ధ రాజు రావణుడికి ఉపదేశం ఇస్తాడు. అలాగే 'దశరథ' జాతక కథ అనేది మరొకటి ఉంది. ఈ రెండు కథలను జోడించి, సీతాపహరణం రావణుడితో చేయించి బ్రాహ్మణవాదులు ఒక కొత్త కథకు రూపకల్పన చేశారని పరిశీలకులు చెబుతున్నారు. ఐదవ శతాబ్దంలో బుద్ధ ఘోషుడు ఈ సీతాపహరణాన్ని తన రచనలో వ్యతిరేకించాడని కూడా చెబు తారు. విష్ణువు, ఈశ్వరుడు, వ్యాసుడు, ఇంద్రుడు, బలి, వరుణుడు వంటి పేర్లన్నీ ఇప్పటికీ బ్రాహ్మణ సమాజంలో చలామణిలో ఉన్నాయి. అయితే ఈ పదాలు ఎక్కడివి? అని ప్రశ్నించుకుంటే – ఇవన్నీ పాలి, ప్రాకృత భాషల సమ్మేళనంతో మహా యానంలో ఏర్పడ్డవి. సంస్కృతం ఒక భాషగా అప్పటికి పూర్తిగా రూపుదిద్దుకోని సమయంలో బ్రాహ్మణవాదులు పాలి, ప్రాకృత భాషా పదాల మిశ్రమాన్ని తమ సంస్కృత భాషలోకి స్వీకరించి వ్యవహారంలోకి తెచ్చారు. అందువల్ల, సంస్కృతం – బౌద్ధ హైబ్రిడ్ సంస్కృతం (బీహెచ్ఎస్)గా నిలిచిపోయింది.

దేశం ముస్లింల పాలనలో ఉన్నప్పుడు, బ్రాహ్మణాచార్యులు బౌద్ధ సాహిత్యాన్ని మార్చి తమ బౌద్ధ హైబ్రిడ్ సంస్కృత భాషలో అమోఘంగా తిరగరాసుకున్నారు. పాలి, ప్రాకృతాలు ముడి భాషలైతే అందులోంచి సంస్కరించబడిందే సంస్కృతమని భారతీయ పరిశోధకులు తేల్చి చెప్పారు. తమ పొట్ట కూటి కోసం బోధిసత్వుడి పేర్లు మార్చి, హిందూ దేవీ దేవతలకు ఆపాదించుకుని, తమకు లెక్కలేనంత మంది దేవతలున్నారని ఒక భ్రమ కల్పించారు.

మహాయాన్ 'వైపుల్య సుత్తం'లో భగవాన్ బుద్ధుడికి అనేకానేక పేర్లున్నాయి. 'లలిత్ విస్తార్' అనే గ్రంథంలో బుద్ధుడికి ఒక పెద్ద పేర్ల పట్టికే ఉంది. అలాగే, 'మహా వస్తు' అనే గ్రంథంలో పేర్ల జాబితా మరింత పెరిగి వంద దాటింది. ఎలాగైతే ఒక వస్తువుకు ఉన్న ఆకృతి, ఉపయోగాలను బట్టి, వేరు వేరు పేర్లతో పిలవబడుతుందో...



అలాగే, బుద్ధుడి అనుయాయులు ఆయనను అనేక పేర్లతో పిలుచుకున్నారు. 'లంకావతార్' సూత్రంలో కొందరు ఆయనను 'తథాగతుడు' అని పిలిస్తే, మరికొందరు 'స్వయంభూ నాయక్' అనీ, 'వినాయక్' అనీ, 'పరిణాయక్' అనీ, బుద్ధుడు, రుషీ, వృషమ్, బ్రాహ్మణ, విష్ణు, ఈశ్వర్, ప్రధాన కపిల్, భూతాంత్, రామ్, వ్యాస్, శుక్ర్, ఇంద్ర్, బలి, వరుణ వంటి అనేక పేర్లతో పిలుచుకునేవారు. అనిరోధానుత్పాదం, శూన్యత, సత్యం, ధర్మధాతు, నిర్వాణ్ – అని కూడా అన్నారు.

బుద్ధుణ్ణి దశావతారాలలో తొమ్మిదో అవతారంగా చేర్చుకుని, ఆయన గురించి వాస్తవాలు దాచేసి, బ్రాహ్మణాచార్యులు అబద్ధాలు ప్రచారం చేశారు. బుద్ధుడు ఇల్లువిడిచి వెళ్లి చెట్టుకింద ధ్యానముద్రలో ఉండగా 'నాగ ముచిలింద'డనే నాగుపాము వచ్చి, పడగ విప్పి ఆయనకు నీడనిచ్చింది వంటి కల్పనలు ప్రచారం చేశారు. నాగుపాము అనేది కల్పన. అక్కడ వాస్తవమేమంటే, నాగజాతి ఆదివాసులు బుద్ధుని బోధనలకు ఆకర్షితులయ్యారు. ఆయన వెన్నంటే రక్షణగా ఉండేవారు.

బుద్ధావతారానికి ముందున్న ఎనిమిది అవతారాలలో అభూత కల్పనలున్నట్టే, బుద్ధుడి నిజ జీవితాన్ని కూడా కల్పనలతో నింపేశారు. బుద్ధుడు ఒక చారిత్రక పురుషుడు. ఈ నేల మీద వాస్తవంగా తిరిగిన ఒక మహానుభావుడు. ఇది చాలా సున్నితమైన అంశం. అర్థం చేసుకోవడానికి అవగాహన కొంచెం పెంచుకోవాల్సి ఉంటుంది. వైదిక ధర్మాన్ని విశ్వసించే మునులు, రుషులు చేసే తపస్సుకూ, బుద్ధుడు చేసిన ధ్యానానికీ చాలా తేడా ఉంది. వైదికులు చేసే తపస్సు దైవాన్ని తలపోస్తూ చేసేది. దైవాన్ని విశ్వసించని బుద్ధుడు చేసింది తనలోకి తాను చేసిన ప్రయాణం! సమాజ హితం కోరి చేసిన తీవ్రమైన ఆలోచన. మనిషి జీవితంలో నైతికత ప్రాధాన్యత గురించిన అంతర్మథనం. ఈ లోకంలోని దుఃఖాన్ని పోగొట్టడమెలాగా? అని తీవ్రంగా మథనపడటం. జాగ్రత్తగా అవలోకిస్తేగానీ, రెండు ధర్మాల మధ్య తేడా ఏమిటో బోధపడదు.

బుద్ధుణ్ణి 'భగవాన్' అని ఎందుకు పిలుచుకుంటారూ? అనే అనుమానం చాలామందికి వస్తుంది. బౌద్ధ ధమ్మం ప్రకారం భగవాన్ అంటే పరిపూర్ణతను సాధించినవాడు అని అర్థం. ఆ పదాన్ని కూడా కాపీ కొట్టి వైదిక ప్రచారకులు వాడుకున్నారు. ఉనికిలో లేని ఒక శూన్యాన్ని దేవుడిగా భావించి, పిలుచుకున్నారు. సర్వాంతర్యామి, జగద్రక్షకుడు లాంటి అర్థాలు చెప్పి, కొన్ని శతాబ్దాలుగా జనాన్ని నమ్మిస్తూ వస్తున్నారు. కనపడని 'దేవుణ్ణి' బ్రాహ్మణాచార్యులు భగవాన్ అంటే, ఒకప్పుడు ఈ నేల మీద జీవించిన ఒక మహా మానవుణ్ణి బౌద్ధులు భగవాన్ – పరిపూర్ణతను సాధించిన వాడా అని గౌరవించుకుంటున్నారు. ఆ తేడాను మనం గమనించాలి.

వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత, జీవశాస్త్రవేత్త

జాతి పునర్నిర్మాణమే ధ్యేయం

సాధారణ విద్యార్థులను రాజకీయాలకు అతీతంగా దేశభక్తులుగా తీర్చిదిద్దుతూ, మన దేశాన్ని ప్రపంచంలో గౌరవప్రద స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తోంది 'ఏబీవీపీ'. స్వాతంత్ర్యం వచ్చాక దేశ యువతలో బానిసత్వాన్ని తొలగించి, వారిని చైతన్య పరిచేందుకు 1949 జూలై 9న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఏర్పాటైంది. విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంచుతూ జాతి పునర్నిర్మాణమే లక్ష్యంగా ఏబీవీపీ పనిచేస్తోంది. వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతి పునర్నిర్మాణం సాధ్యమనే సిద్ధాంతాన్ని నమ్ముతోంది.

దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైన ఏబీవీపీ– నేడు కశ్మీర్ నుండి కన్యాకుమారి, అటక్ నుండి కటక్ వరకు విస్తరించింది. 35 లక్షల మంది సభ్యులతో ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా విరాజిల్లుతోంది. మారుమూల గ్రామాల నుంచి మహా నగరాల వరకు విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడుతోంది. దేశాన్ని విచ్ఛిన్నం చేసే సంఘటన ఎక్కడ జరిగినా అనుక్షణం స్పందిస్తోంది.

కాలేజీ క్యాంపస్‌లలో 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' అని నినదిస్తే చంపేస్తామని బెదిరించే కాలమొకటి నడిచింది. కాకతీయ యూనివర్సిటీలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అప్పటి వీసీ జాతీయ జెండాను ఎగురవేస్తుంటే, ఇది బూటకపు స్వాతంత్ర్యమని రాడికల్స్ నల్ల జెండాను ఎగురవేస్తున్న సమయంలో ఏబీవీపీ కార్యకర్త జగన్మోహన్‌జీ ఒక్కడే రాడికల్స్‌ను ఎదిరించి జాతీయ జెండాను ఎగురవేశాడు. దీంతో వాళ్లు ఆయనను కిరాతకంగా హతమార్చారు. ఇదే మాదిరిగా ఓయూలో మేరెడ్డి చంద్రన్న, నల్గొండ జిల్లాలో ఏచూరి శ్రీనన్న, జగిత్యాలలో రామన్న, గోపన్న ఇలా తెలంగాణ ప్రాంతంలో 40 మందికి పైగా ఏబీవీపీ కార్యకర్తలు బలయ్యారు.

ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా 'సృజన'; మెడికల్ విద్యార్థుల కోసం 'మెడివిజన్'; మన దేశంలో చదువుతున్న విదేశీ విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేలా 'వోసీ', ఈశాన్య రాష్ట్రాల విద్యార్థుల కోసం 'సెయిల్'; గిరిజన విద్యార్థుల కోసం 'వనవాసి'; పర్యావరణ పరిరక్షణ కోసం 'స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్'; విద్యార్థుల్లో సేవా భావం పెంచేందుకు 'స్టూడెంట్ ఫర్ సేవ'; విద్యార్థి కళాకారులను ప్రోత్సహించేందుకు 'కళా మంచ్'; ఐఐటీ, నిట్ స్థాయి విద్యార్థుల కోసం 'థింక్ ఇండియా'; క్రీడలపై ఆసక్తి గల విద్యార్థుల కోసం ఖేల్... ఇలా అనేక రకాల కార్యక్రమాలతో విద్యార్థులకు నాయకత్వం వహిస్తూ, దేశ వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ కృషి చేస్తోంది.

– సభావట్ కళ్యాణ్, ఏబీవీపీ తెలంగాణ నాయకులు
(నేడు ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం)

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

క్లుప్తంగా...

ముక్కంటి సేవలో హిమాచల్‌ప్రదేశ్ డిప్యూటీ సీఎం



ముఖేష్ అగ్నిహోత్రికి తీర్థప్రసాదాలు అందజేస్తున్న ఆలయ అధికారులు

శ్రీకాళహస్తి(తిరుపతి జిల్లా): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని హిమాచల్‌ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి ముఖేష్ అగ్నిహోత్రి కుటుంబసభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ దక్షిణగోపురం వద్ద అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా వారు ప్రత్యేక రాహుకేతు పూజలను చేయించుకున్నారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సతీష్‌మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు ఆధునిక వైద్యం అందించాలి

- రాష్ట్ర స్థాయి గైనిక్ సదస్సులో డాక్టర్ వైఎస్సార్ హెల్త్ వర్సిటీ వీసీ బాబ్జి



కడప రూరల్: గైనకాలజిస్టులు సాంకేతికతను అందిపుచ్చుకొని గర్భిణులకు ఆధునిక వైద్యం అందించాలని డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ కోరుకొండ బాబ్జి సూచించారు. వైఎస్సార్ జిల్లా కడపలోని మాధవి కన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ సొసైటీ పర్యవేక్షణలో కడప శాఖ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పద్మలత యారాశి, కార్యదర్శి డాక్టర్ వై.ప్రయోదారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 8వ గైనిక్ రాష్ట్ర స్థాయి సదస్సును శనివారం వీసీ ప్రారంభించారు. అనంతరం వీసీ బాబ్జి మాట్లాడుతూ తల్లీబిడ్డ ఆరోగ్య సంరక్షణకు గైనకాలజిస్టులు చేస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. తమ వర్సిటీలో రీజినల్ సెమినార్ ఆన్ మెడికల్ ఎడ్యుకేషన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు సుమారు 1200 మందికి పైగా వైద్యులు హాజరై కొత్త విషయాలు తెలుసుకోవడం, తెలిసిన విషయాలు పంచుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కులకర్ణి సంతాన సాఫల్యత, డాక్టర్ అనిల్ గుడి గోనడోట్రోఫిన్స్, డాక్టర్ అపూర్వ కుమార్ దత్తా ఫిమేల్ సెక్సువల్ డిస్‌ఫంక్షన్ అనే అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రసాద్‌రెడ్డి, సునీత, ఫరూక్, వరలక్ష్మి, లక్ష్మి సుశీల పాల్గొన్నారు.

విధి నిర్వహణలో కానరాని లోకాలకు..

- ఐచర్ వాహనాన్ని తప్పించబోయి ఎంవీఐ వాహనాన్ని ఢీకొన్న లారీ
- ప్రమాదంలో ఎంవీఐ, సహాయకుడి మృతి



శివప్రసాద్‌రాజు (ఫైల్)



కేశవ మృతదేహం

కడప వైఎస్సార్ సర్కిల్/చెన్నూరు: విధి నిర్వహణలో ఉన్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ), అతని సహాయకుడిని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. వివరాల్లోకి వెళితే.. కడప రవాణాశాఖ కార్యాలయంలో ఎంవీఐగా పనిచేస్తున్న అక్కిరాజు శివప్రసాద్‌రాజు, హోం గార్డులు పవన్, నాగరాజు, సహాయకుడు చెన్నంశెట్టి కేశవ, వాహనాలు తనిఖీ చేసేందుకు శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో వైఎస్సార్ జిల్లా కడప నగర శివార్లలోని ఆలంఖాన్‌పల్లె వైఎస్సార్ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ వాహనాలను తనిఖీ చేస్తుండగా పులివెందుల నుంచి చెన్నై వెళుతున్న ఐచర్ వాహనం గుజరాత్ నుంచి తిరుపతికి టైల్స్ లోడుతో వెళుతున్న లారీ ఎదురెదురుగా వస్తున్నాయి. దీంతో ఐచర్ వాహనాన్ని తప్పించబోయి వాహనాలు తనిఖీ చేస్తున్న ఎంవీఐ శివప్రసాద్‌రాజు (56), అతని సహాయకుడు చెన్నంశెట్టి కేశవ (37)ను లారీ బలంగా ఢీకొంది. దీంతో ఘటనా స్థలంలోనే చెన్నంశెట్టి కేశవ మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన ఎంవీఐ శివప్రసాద్‌రాజును చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ప్రమాదంలో ఎంవీఐ వాహనం కూడా ధ్వంసమై పక్కనున్న మార్కెట్ యార్డు చెక్‌పోస్టులోకి దూసుకెళ్లింది. ఎంవీఐ శివప్రసాద్‌రాజుకు భార్య ఝాన్సీ, కుమారులు అఖిల్, ఆకాశ్ ఉన్నారు. వీరు ఉద్యోగ రీత్యా అమెరికాలో ఉన్నారు. కేశవకు భార్య మహేశ్వరి, కుమారుడు కేతన్, ఓ కుమార్తె ఉన్నారు.

తెలంగాణ

యాదాద్రిలో ఏపీ హైకోర్టు జడ్జి పూజలు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం పూజలు చేశారు. ముఖమండపంలో సువర్ణ పుష్పార్చన, అష్టోత్తర పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆచార్యులు జస్టిస్ గోపాలకృష్ణారావుకు స్వాగతం పలికారు. వేదాశీర్వచనం అనంతరం లడ్డూ ప్రసాదం అందజేశారు.

తీరంలో తనివితీరా!

బీచ్‌లకు పర్యాటకుల పరుగు

- సూర్యలంక, రామాపురం బీచ్‌లలో పెరిగిన రద్దీ
- తెలంగాణ నుంచి అధికంగా తరలివస్తున్న పర్యాటకులు
- వీకెండ్స్‌లో రోజుకు 50 వేలకు పైనే..
- ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్న రిసార్ట్‌లు, రెస్టారెంట్లు
- పర్యాటకాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం



సూర్యలంక తీరంలోని హరిత రిసార్ట్స్



సాక్షి ప్రతినిధి, బాపట్ల: సముద్రతీర ప్రాంతానికి పర్యాటకుల రద్దీ పెరిగింది. బాపట్ల జిల్లాలోని బాపట్ల సూర్యలంక, చీరాల రామాపురం, ఓడరేవు, పాండురంగాపురం బీచ్‌లను చూసేందుకు సందర్శకులు ఎగబడుతున్నారు. గతంతో పోలిస్తే సముద్ర తీరం చూసేవారి సంఖ్య మరింతగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి నిత్యం సందర్శకులు బీచ్‌లకు తరలివస్తున్నారు. వారాంతంలో సందర్శకుల సంఖ్య రెట్టింపునకు మించి ఉంటోంది. ప్రధానంగా హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకులు ఇక్కడి బీచ్‌లకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. విశాఖ, గోవా, చెన్నైలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రానికి బాపట్ల, చీరాల బీచ్‌లు మరింత దగ్గరగా ఉన్నాయి. రైల్వేతో పాటు ఇతర రవాణా సౌకర్యాలున్నాయి. సొంత వాహనాలే కాకుండా రైల్లో రావాలనుకునేవారికి మరింత అనుకూలంగా ఉంది. ఖర్చుకూడా తక్కువవుతుండటంతో ఇక్కడ సందర్శకుల తాకిడి పెరిగింది. వీకెండ్స్‌లో చీరాల, బాపట్ల తీరప్రాంతంలోని బీచ్‌లకు రోజుకు 50 వేలకు మించి సందర్శకులు వస్తున్నారు. మిగిలిన రోజుల్లోనూ 20 వేల మందికి తగ్గకుండా వస్తున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ, మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహ స్వామి, నరసరావుపేటలోని శ్రీ త్రికోటేశ్వరస్వామి, బాపట్లలోని సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీరభావన్నారాయణస్వామి, పొన్నూరులోని శ్రీ ఆంజనేయస్వామి లాంటి ప్రసిద్ధి చెందిన ఆలయాలు ఈ ప్రాంతంలో ఉండటంతో సందర్శకులు అటు దేవాలయాలను, ఇటు బీచ్‌లను చూసుకుని వెళుతున్నారు.

పెరిగిన రిసార్ట్‌లు

బీచ్‌లకు సందర్శకులు పెరగడంతో అంతే స్థాయిలో ఇక్కడ రిసార్టులూ పెరుగుతున్నాయి. బాపట్ల సూర్యలంకలో 32 రూమ్‌లతో హరిత రిసార్ట్స్ హోటల్ ఉంది. అటవీశాఖ ఆధ్వర్యంలో ఎకో రిసార్ట్స్ ఏర్పాటు చేసింది. రోజూ 90 శాతం రూమ్‌లు ఫుల్ అవుతుండగా.. వీకెండ్స్‌లో వంద శాతం నిండిపోతున్నాయి. గడిచిన నాలుగేళ్లలో రద్దీ 50 శాతానికి పైగా పెరిగిందని అధికారులు చెబుతున్నారు. గతంలో నెలకు రూ.20 లక్షల వ్యాపారం జరగ్గా.. ఇప్పుడది రూ.40 లక్షలకు పెరిగిందని హరిత రిసార్ట్స్ మేనేజర్ చెప్పారు. హరిత రిసార్ట్స్‌లో రోజుకు రూమ్‌రెంట్ రూ.2,500 నుంచి 4,500 వరకూ ఉంది. ఇక ఈ ప్రాంతంలో గోల్డెన్ శాండ్, వీ.హోటల్ , సీబ్రీజ్, రివేరా తదితర పేర్లతో వందలాది రూమ్‌లతో కార్పొరేట్ స్థాయి ప్రైవేటు రిసార్ట్స్‌లు పెద్ద ఎత్తున వెలిశాయి. వీటిల్లో రోజుకు రూమ్‌రెంట్ రూ.10 వేల నుంచి 20 వేల వరకూ ఉంది. ఆన్‌లైన్ బుకింగ్స్‌తో ఇవి నిత్యం నిండిపోతున్నాయి. ఇక సాధారణ స్థాయిలో వందలాదిగా రిసార్ట్‌లు వెలిశాయి. వీటిల్లో రోజుకు రూమ్‌కు రూ.3 వేలకు పైనే రెంట్ ఉంది. చీరాల, బాపట్ల పట్టణాల్లోనూ ఇబ్బడి ముబ్బడిగా హోటళ్లు వెలిశాయి. బీచ్‌ల ఎఫెక్ట్‌తో అన్నీ నిత్యం రద్దీగా ఉంటున్నాయి. నాణ్యంగా ఫుడ్ ఉంటుందని పేరున్న హోటళ్లకు మరింత డిమాండ్ ఉంది.

పర్యాటకాభివృద్ధికి పెద్దపీట..

తీరంలో సందర్శకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రభుత్వం ఇక్కడ పర్యాటకాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. తీరప్రాంతానికి రోడ్లు వేసి రవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపర్చింది. తీర ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో సొంతంగా రిసార్టుల నిర్మాణానికి సిద్ధమైంది.

గోవా బీచ్ కన్నా బాగుంది



సూర్యలంక బీచ్ గోవా బీచ్ కన్నా బాగుంది. ఇక్కడి వాతావరణం ప్రశాంతంగా ఉంది. మొదటిసారి సూర్యలంక బీచ్‌కు వచ్చాం. మళ్లీ మళ్లీ రావాలనిపిస్తోంది. బీచ్ పరిశుభ్రంగా ఉంది. సెక్యూరిటీ కూడా బాగుంది.

– సాద్, అతీఫ్, అమాన్‌అలీ, నాసిద్.. హైదరాబాద్

ఖర్చు చాలా తక్కువ

రైలు సౌకర్యం అందుబాటులో ఉండటంతో చీరాల, బాపట్ల బీచ్‌లకు రాగలుగుతున్నాం. ఖర్చు కూడా చాలా తక్కువగా అవుతోంది. బీచ్ చాలా బాగుంది. ప్రైవేటు రిసార్ట్‌లలో అద్దె చాలా ఎక్కువగా వసూలు చేస్తున్నారు.

– నవీన్, ప్రభాకర్, అజయ్.. మిర్యాలగూడ



మూడేళ్లుగా మరింత రద్దీ



సూర్యలంక, చీరాల ప్రాంతంలోని బీచ్‌లకు సందర్శకులు పెరిగారు. మూడేళ్లుగా పర్యాటకుల రద్దీ మరింతగా పెరిగింది. సోమవారం నుంచి గురువారం వరకు 90 శాతం రూమ్‌లు బుక్ అవుతుండగా.. శుక్రవారం నుంచి ఆదివారం వరకు 100 శాతం బుక్ అవుతున్నాయి. హోటల్ వ్యాపారం మరింతగా వృద్ధి చెందింది. రద్దీ పెరగడం వల్లే ఈ ప్రాంతంలో రిసార్టులు పెద్ద ఎత్తున వెలుస్తున్నాయి.

– నాగభూషణం, మేనేజర్, హరిత రిసార్ట్స్

నేటి నుంచి దుర్గమ్మ భక్తులకు ఉచిత బస్సు సేవలు

- దుర్గాఘాట్ నుంచి కొండపైకి తరలింపు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ఆదివారం నుంచి భక్తులకు ఉచిత బస్సు సేవలు అందుబాటులోకి రానున్నాయి. దేవస్థాన ఘాట్‌రోడ్డులోని ఓం టర్నింగ్ నుంచి ఉచిత బస్సు సర్వీసులను దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ ఉదయం 9.35 గంటలకు జెండా ఊపి ప్రారంభించనున్నారు. కొండపై నుంచి కొండ దిగువన దుర్గాఘాట్ స్నానాల రేవు, స్నానాల రేవు నుంచి కొండపైకి ఓం టర్నింగ్ వరకు రెండు సర్వీసులను దేవస్థానం నడపనుంది. కరోనాకు ముందు దుర్గాఘాట్ నుంచి ఉచిత బస్సు సర్వీసులు నడిపిన దేవస్థానం కరోనా సమయంలో నిలిపివేసింది. మళ్లీ పాలక మండలి ప్రతిపాదనలతో బస్సు సర్వీసులు భక్తులకు అందుబాటులోకి రానున్నాయి.

దుర్గమ్మకు శ్రీశైల దేవస్థానం సారె సమర్పణ

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ)/ శ్రీశైలం టెంపుల్: ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం నుంచి చైర్మన్ శ్రీరెడ్డివారి చక్రపాణిరెడ్డి దంపతులు, ఈవో లవన్న, పాలక మండలి సభ్యులు ఆషాఢ సారెను సమర్పించారు. తొలుత వీరికి దుర్గగుడి ఈవో భ్రమరాంబ, స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం శ్రీశైల దేవస్థానం తరపున దుర్గగుడి ఈవో భ్రమరాంబకు పట్టుచీర, పూలు, పసుపు, కుంకుమ పూజా సామాగ్రిని అందజేశారు. మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవ మూర్తికి శ్రీశైల దేవస్థానం తరపున సారెను సమర్పించారు.



అమ్మవారికి సారె తీసుకొస్తున్న శ్రీశైలం దేవస్థాన చైర్మన్, ఈవో, అర్చకులు

గుడివాడలో 'మెమరీ' కిడ్!

- రెండేళ్లవయసులోనే ఆరు రికార్డులు
- అబ్బురపరచే జ్ఞాపకశక్తి
- 11 నిముషాల్లోనే 150 పైగా పక్షులు, జంతువులు, వస్తువుల పేర్లు చెబుతున్న బుడతడు

తెనాలి: రెండేళ్ల బుడతడు తన అద్భుతమైన మెమరీ పవర్‌తో రికార్డుల వేట సాగిస్తున్నాడు. సూపర్ కిడ్ అంటూ రికార్డు పుస్తకాల్లో ఆ చిన్నారి పేరు చేరిపోతోంది. అవార్డులనూ అందుకుంటున్నాడు. అందులో ఐదు ప్రపంచ రికార్డులైతే, మరొకటి జాతీయ రికార్డు. ఆ బాలుడే ప్రదీప్‌నారాయణ్. 150 పైగా జంతువులు, పక్షులు, కూరగాయలు, ఇంట్లోని ఇతర వస్తువుల పేర్లు 11 నిమిషాల్లోనే చెప్పేస్తున్నాడు. మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ.. వారం కిందట రెండు కేటగిరీల్లో బాలుడికి 'బెస్ట్ ఎచీవర్స్ కిడ్', 'సూపర్ గ్రాస్పింగ్ అండ్ మెమరీ పవర్' అవార్డులనిచ్చి రికార్డ్స్ పుస్తకంలో నమోదు చేసింది. వీటితో కలిపి ఈ బుడతడికి మొత్తం ఆరు అవార్డులొచ్చాయి. ప్రదీప్‌నారాయణ్ తల్లిదండ్రులు గుణప్రియ, రాజేష్. రాజేష్ స్వగ్రామం గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని గుడివాడ. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే. వర్క్ ఫ్రమ్ హోమ్‌లో భాగంగా గుడివాడలోనే ఉంటున్నారు. వారి ఏకైక సంతానమే ప్రదీప్‌నారాయణ్. బాబుకు ఏడాదిన్నర వయసులో కొన్ని పదాలు చెప్పగానే రెండు మూడు రోజుల తర్వాత కూడా అదే పనిగా చెప్పగలుగుతున్నాడు. మరికొన్ని పదాలు నేర్పడంతో వాటిని వల్లెవేయడం మొదలెట్టాడు. ఆయా వస్తువులను చూపితే పేర్లు చెప్పసాగాడు. వాటిన్నింటినీ తల్లిదండ్రులు వీడియో రికార్డ్ చేసి వాటిని ఐదారు నెలల కిందట సరదాగా అమృత్‌సర్‌కు చెందిన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపారు. ఆశ్చర్యకరంగా ఆ సంస్థ బాలుడిని 'సూపర్ టాలెంటెడ్ కిడ్'గా రికార్డ్ పుస్తకంలో నమోదుచేసింది. మరింత ఉత్సాహంతో పిల్లాడికి నేర్పుతూ వచ్చారు. అబ్బాయి చెప్పే విశేషాలను వీడియో రికార్డ్ చేసి చెన్నైలోని కలామ్ వరల్డ్ రికార్డ్స్‌కు పంపితే.. వారు కూడా 'కలామ్ బెస్ట్ కిడ్ అవార్డు'ను ప్రకటించారు. తర్వాత న్యూఢిల్లీకి చెందిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ 'బెస్ట్ కిడ్'గా నామినేట్ చేసింది అన్నింటికీ మించి జైపూర్‌లోని ఇన్‌ఫ్లుయెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రదీప్‌నారాయణ్‌కు చోటు లభించడం విశేషం. ఏటా వివిధ రంగాల్లోని నిష్ణాతులను వందమందిని ఎంపికచేసి, అవార్డులను ప్రదానం చేసే ఆ సంస్థ, చిన్నవయసులోనే ప్రదీప్‌నారాయణ్ జ్ఞాపకశక్తిని గుర్తించి, 11వ స్థానం ఇచ్చిందని తల్లిదండ్రులు చెప్పారు.



రికార్డులతో ప్రదీప్‌నారాయణ్

'వాన్‌పిక్' ఆస్తుల అటాచ్‌మెంట్ చెల్లదు

▶ మొదటి పేజీ తరువాయి

వాటిని అడ్జ్యుడికేటింగ్ అథారిటీ సమర్థించడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అలాగే, వాన్‌పిక్ భూముల జప్తును కొనసాగిస్తూ, భూముల విడుదల కోసం మనీలాండరింగ్ నిరోధక ప్రత్యేక న్యాయస్థానాన్ని ఆశ్రయించాలంటూ వాన్‌పిక్‌కు అప్పిలేట్ ట్రిబ్యునల్ సూచించడం కూడా సరికాదంది. ఒకవైపు ఆస్తుల జప్తు చట్టవిరుద్ధమని చెబుతూనే విడుదలకు కింది కోర్టును ఆశ్రయించమని ట్రిబ్యునల్ ఎలా సూచిస్తుందని ప్రశ్నించింది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డిల ధర్మాసనం తీర్పునిచ్చింది.

కేసు నేపథ్యం ఇదీ..

'వాన్‌పిక్' ఏర్పాటు నిమిత్తం దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ప్రకాశం–గుంటూరు జిల్లాల పరిధిలో 13,221.69 ఎకరాల భూములను కేటాయించింది. వాన్‌పిక్ ప్రాజెక్టు విషయంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దేశాల్లో ఒకటైన రస్ అల్ ఖైమాతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రాజెక్టు అమలుకు వ్యాపారవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కు చెందిన వాన్‌పిక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వాన్‌పిక్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ)గా ఏర్పాటయ్యాయి. అయితే, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినందుకుగాను క్విడ్ ప్రో కోలో భాగంగా నిమ్మగడ్డ ప్రసాద్‌కు చెందిన కంపెనీలకు ఈ కేటాయింపులు జరిగాయంటూ సీబీఐ ఆరోపించింది. సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసింది. ఆ తరువాత వాన్‌పిక్‌కు భూకేటాయింపులపై సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ చార్జిషీట్ ఆధారంగా వాన్‌పిక్‌కు చెందిన 1,416.91 ఎకరాల భూమిని 2014లో జప్తుచేస్తూ ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీచేసింది. దీనిపై వాన్‌పిక్ పోర్ట్స్, వాన్‌పిక్ ప్రాజెక్ట్స్.. అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాయి. దీనిపై విచారణ పెండింగ్‌లో ఉండగానే మరో 11,804.78 ఎకరాల అసైన్డ్ భూమిని 2017లో జప్తుచేస్తూ ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులతో 13,221.69 ఎకరాలను పూర్తిగా జప్తుచేసింది. ఈ ఉత్తర్వులను అడ్జ్యుడికేటింగ్ అథారిటీ సమర్థించింది.

హైకోర్టును ఆశ్రయించిన వాన్‌పిక్..

భూమి విడుదలకు సంబంధించి అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ వాన్‌పిక్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వాన్‌పిక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టులో వేర్వేరుగా మూడు అప్పీళ్లు దాఖలు చేశాయి. వీటిపై సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. వాన్‌పిక్ తరపున సీనియర్ న్యాయవాది అతుల్ నంద, ఈడీ తరపున అనిల్ ప్రసాద్ తివారీ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం.. 561 ఎకరాలు, 855 ఎకరాల జప్తు విషయంలోని రెండు అప్పీళ్లకు సంబంధించి గత సెప్టెంబర్‌లో తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. వెంటనే 1,416.91 ఎకరాలను విడుదల చేయాలని ఆదేశించింది. అయితే, 11,804.78 ఎకరాల జప్తునకు సంబంధించి మాత్రం కొంత అస్పష్టత ఉండటంతో దీనిపై విచారణను కొనసాగించి.. శుక్రవారం తీర్పునిచ్చింది. నిబంధనలను పాటించకుండా ఈడీ జప్తు చేసిందని హైకోర్టు ధర్మాసనం స్పష్టంచేసింది. ఈడీ చర్యను సమర్థిస్తూ చట్ట విరుద్ధంగా అడ్జ్యుడికేటింగ్ అథారిటీ ఉత్తర్వులు ఇచ్చిందంటూనే ఆ చట్ట ఉల్లంఘనను కొనసాగించాలంటూ అప్పిలేట్ ట్రిబ్యునల్ చెప్పడం సరికాదని సీజే ధర్మాసనం వ్యాఖ్యానించింది. చట్టవిరుద్ధమని తేలినప్పుడు ఆస్తులను విడుదల చేయాలని చెప్పే తన అధికారాన్ని ట్రిబ్యునల్ వినియోగించుకోకుండా కింది కోర్టుకు వెళ్లమనడం ఎంతమాత్రం సరికాదంది. 11,804.78 ఎకరాల అసైన్డ్ భూములను వెంటనే విడుదల చేయాలని ఈడీ ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది.

క్విడ్ ప్రో కో అన్నదే లేదు..

ఈ జప్తుపై కూడా 'వాన్‌పిక్' కంపెనీలు అప్పిలేట్ ట్రిబ్యునల్ ముందు అప్పీళ్లు దాఖలు చేశాయి. ఈ రెండు జప్తులపై విచారణ జరిపిన ట్రిబ్యునల్ 2019, జూలైలో తీర్పు వెలువరించింది. తాత్కాలిక జప్తు సమయంలో ఇది నేరపూరిత సొమ్ము అని దర్యాప్తు సంస్థ విశ్వాసంలోకి తీసుకోవడానికిగాను సంబంధించిన కారణాలను వివరించాల్సి ఉందని.. కానీ, ఎలాంటి కారణాలు లేకపోయినా అడ్జ్యుడికేటింగ్ అథారిటీ జప్తును సమర్థించడం సరికాదని పేర్కొంది. ఎలాంటి క్విడ్ ప్రో కో లేదని, జప్తువల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, కోర్టులో కేసు విచారణ పూర్తిచేయడానికి ఏళ్లు పడుతుందని, అంతవరకు ప్రజాప్రయోజనాలకు చెందిన ఆస్తుల జప్తు సరికాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలా ఈడీ, అడ్జ్యుడికేటింగ్ అథారిటీ జారీచేసిన జప్తు ఉత్తర్వులను తప్పుబట్టడమే కాకుండా వాటిని రద్దుచేసింది. అయితే, భూముల జప్తును మాత్రం కొనసాగిస్తూ వాటి విడుదల కోసం ప్రత్యేక కోర్టును ఆశ్రయించాలని ట్రిబ్యునల్ సూచించింది.

వక్ఫ్ ఆస్తుల ఆక్రమణదారులపై కొరడా

- రాష్ట్రవ్యాప్తంగా సర్వేతో ఆక్రమణల వెలికితీత
- అన్యాక్రాంతమైన వక్ఫ్ ఆస్తులు స్వాధీనం
- కార్యరూపం దాల్చిన సీఎం వైఎస్ జగన్ హామీ

సాక్షి, అమరావతి: మహోన్నత ఆశయంతో దాతలు ఇచ్చిన వక్ఫ్ భూములు, ఆస్తులను ఆక్రమణల నుంచి కాపాడతామని ఎన్నికలకు ముందు సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చింది. రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులను ఆక్రమించిన వారిపై వక్ఫ్ బోర్డు కొరడా ఝుళిపిస్తోంది. ఆస్తులను ఆక్రమణల చెర నుంచి విడిపించి స్వాధీనం చేసుకునే ప్రక్రియ వేగంగా సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సర్వే ద్వారా ఆక్రమణలో ఉన్న వక్ఫ్ ఆస్తులను గుర్తిస్తున్నారు. తొలి దశలో కొన్ని ఆస్తులు గుర్తించగా, రెండో దశ సర్వే వేగంగా సాగుతోంది. ఈ సర్వే ద్వారా అన్యాక్రాంతమైనట్టు గుర్తించిన ఆస్తులను వక్ఫ్ బోర్డు పరిధిలోని టాస్క్‌ఫోర్స్ విభాగం స్వాధీనం చేసుకుంటోంది. వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారి షేక్ షిరీన్ బేగం పర్యవేక్షణలో అధికారులు, మైనారిటీ సంక్షేమ శాఖ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ రాజ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. గత 15 రోజులుగా రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు తీసుకున్న కొన్ని ప్రధాన చర్యలు..

- ➤ నంద్యాల పట్టణంలోని నూనెపల్లి–రైతు నగరం ప్రాంతాల మధ్య వక్ఫ్ భూముల్లో వ్యాపార సముదాయాలు నిర్మించిన కొందరు అక్రమార్కులకు చెక్ పెట్టారు. 231 సర్వే నంబర్‌లో 3.89 ఎకరాలు, 47వ సర్వే నంబర్‌లో 7.48 ఎకరాలు, 22వ సర్వే నంబర్‌లో 5.92 ఎకరాలకు నోటీసులు జారీ చేసి ఆక్రమణల తొలగింపు ప్రక్రియ చేపట్టారు.
- ➤ అన్నమయ్య జిల్లావ్యాప్తంగా ఉన్న వక్ఫ్ బోర్డు భూములను ప్రత్యేకాధికారి షిరీన్ బేగం బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గువ్వల చెరువు, రహీంషా వలి దర్గా, రాయచోటి జామియ మసీదు ఆస్తులవాస్తవ పరిస్థితులు, రికార్డులను పరిశీలించింది. ఇవి అన్యాక్రాంతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక సిద్ధం చేసింది.
- ➤ రాయచోటి దర్గా భూమిని, దుకాణాల్లో ఆక్రమణలు లేవని గుర్తించి అటాచ్ చేశారు.
- ➤ పల్నాడు జిల్లాలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూముల్లో ఆక్రమణలు తొలగించి సంబంధిత శాఖకు అందించాలని ఆ జిల్లా కలెక్టర్ శివశంకర్ ఇటీవల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీనిపై కార్యాచరణ కోసం వక్ఫ్ భూముల పరిరక్షణ కమిటీ తొలి సమావేశాన్ని నిర్వహించారు.
- ➤ వినుకొండలో అన్యాక్రాంతమైన మసీదు మాన్యం భూమి స్వాధీనానికి చర్యలు చేపట్టారు. తిమ్మాయపాలెంలో ఆక్రమణకు గురైన ఆరు ఎకరాలపై కార్యాచరణ సిద్ధం చేశారు.
- ➤ ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో ఆక్రమణలకు గురైన స్థలాలు, అమ్మకాలు జరిపిన ఆస్తుల రికార్డులు పరిశీలించారు. వక్ఫ్ బోర్డుకు చెందిన మసీదులు, శ్మశాన వాటికలు పరిశీలించారు. ఇచ్ఛాపురం హాస్పిటల్ రోడ్డులో వక్ఫ్ ఆస్తుల ఆక్రమణలను గత నెల 21న తొలగించారు. వక్ఫ్ స్థలంలో వివాదాస్పదంగా మారిన కంట్రైనర్‌ను తొలగించారు. 4.82 ఎకరాల విస్తీర్ణంలో 30 ఏళ్లుగా షాపులు ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న 24 మంది దుకాణదారులను ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు.



వక్ఫ్ ఆస్తుల సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి షిరీన్‌బేగం

సీఎం ఆదేశాలతో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ

సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో వక్ఫ్ భూములు, ఆస్తుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాం. అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నాం. ప్రభుత్వ శాఖల సహకారంతో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చర్యలు చేపట్టాం. వక్ఫ్ బోర్డుకు చెందిన గజం భూమిని కూడా వదలం. ఆక్రమణలు ఖాళీ చేయకపోతే చట్టప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటాం.

–షేక్ షిరీన్‌బేగం, వక్ఫ్‌బోర్డు ప్రత్యేకాధికారి

సింగపూర్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

దొండపర్తి(విశాఖ దక్షిణ): సింగపూర్‌లో ఆగస్టు 6వ తేదీన జరగనున్న సింగపూర్ ఎక్స్‌పో కార్యక్రమానికి హాజరుకావాలని ప్రపంచ తెలుగు ఐటీ మహాసభల ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను ఆహ్వానించారు. ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రిని శనివారం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎక్స్‌పో పోస్టర్‌ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ తెలుగు ఐటీ కౌన్సిల్ చైర్మన్ ఎం.సందీప్‌కుమార్, కౌన్సిల్ సభ్యుడు జి.రాకేష్, తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.పవన్, తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్‌రెడ్డి, ఏపీఐటీఏ జనరల్ మేనేజర్ సి.హేమచంద్రారెడ్డి ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి అమర్‌నాథ్

ప్రభుత్వ స్కూలు విద్యార్థులకు రెండు బస్సులు

- కాకినాడలో సమకూర్చిన ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి
- ప్రారంభించిన కలెక్టర్ కృతికా శుక్లా, ఎంపీ వంగా గీత

కాకినాడ: విద్యార్థుల కష్టాన్ని తెలుసుకున్న కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి స్పందించి తన ఉదారత చాటుకున్నారు. కాకినాడలో వివిధ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు వీలుగా రెండు బస్సులను సొంతంగా సమకూర్చి ఆదర్శంగా నిలిచారు. వైఎస్సార్ జయంతి, ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రూ. 15 లక్షలతో సిద్ధం చేసిన ఈ బస్సులను స్థానిక డైరీఫాం వద్ద శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా, ఎంపీ వంగా గీత, కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాలకు అప్పగించారు. ఈ బస్సుల ఆయిల్, ఇతర నిర్వహణ ఖర్చులను కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ భరించనుంది. ఇటీవల గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లిన సందర్భంలో కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను సకాలంలో పాఠశాలలకు పంపేందుకు సైకిళ్లు, ఇతర వాహనాలు లేక ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా దుమ్ములపేట, సంజయ్‌నగర్, రాజీవ్ గృహకల్ప, పర్లోపేట ప్రాంతాలకు చెందిన పిల్లలు ఎక్కువగా ఆనంద భారతి స్కూల్, సాలిపేట బాలికోన్నత పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఆ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను ఎమ్మెల్యే సమకూర్చారు. నిర్వహణ ఖర్చును భరించేందుకు లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ఎస్ రాజు ముందుకు రావడంపై అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, కొడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్ సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల కోసం ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి సిద్ధం చేసిన బస్సులను ప్రారంభిస్తున్న కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, ఎంపీ గీత, చిత్రంలో ఎమ్మెల్యే ద్వారంపూడి తదితరులు

క్లుప్తంగా...

6 టన్నుల ఐరన్ బ్రిడ్జి అలా మాయమైంది!

ముంబై: ముంబై శివారు మలాడ్(పశ్చిమ)లో 6 వేల కిలోల బరువైన ఇనుప వంతెనను మాయం చేసిన ఘటనలో పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. భారీ విద్యుత్ కేబుళ్లను అటూఇటూ జరిపేందుకు అదానీ ఎలక్ట్రిసిటీ సంస్థ 90 అడుగుల పొడవైన ఇనుప వంతెనను ఏర్పాటు చేసింది. అక్కడే శాశ్వత వంతెనను నిర్మించడంతో ఇనుప బ్రిడ్జిని గత కొన్ని నెలల క్రితం మరో ప్రాంతంలోని మురుగు కాల్వపైకి తరలించారు. ఈ వంతెన కనిపించకుండా పోయిందంటూ అదానీ సంస్థ జూన్ 26న బంగుర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జూన్ 6వ తేదీ నుంచే ఆ బ్రిడ్జి మాయమైనట్లు పోలీసుల విచారణలో తేలింది. ఆ ప్రాంతంలో సీసీటీ కెమెరాలు లేవు. సమీప ప్రాంతాల్లోని నిఘా కెమెరాల ఫుటేజీని పరిశీలించగా జూన్ 11వ తేదీన వంతెన వైపుగా ఒక భారీ లారీ వచ్చిన విషయం రికార్డయింది. ఆ లారీ రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా కూపీ లాగారు. అందులోనే గ్యాస్ కటింగ్ యంత్రాలను తీసుకువచ్చి 6 టన్నుల ఇనుప వంతెనను కట్ చేసి ఎత్తుకుపోయినట్లు గుర్తించారు. ఆ బ్రిడ్జిని నిర్మించిన కాంట్రాక్టు సంస్థ ఉద్యోగే సూత్రధారి అని తేలడంతో అతడిని, సహకరించిన మరో ముగ్గురిని గత వారం అదుపులోకి తీసుకున్నారు. ఎత్తుకుపోయిన ఇనుప సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

అమర్‌నాథ్ యాత్రకు బ్రేక్

జమ్మూ: అమర్‌నాథ్ యాత్ర వరుసగా రెండో రోజు శనివారం కూడా నిలిచిపోయింది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు కొండ చరియలు విరిగిపడుతూ ఉండడంతో అధికారులు యాత్రను నిలిపివేశారు. యాత్రకు వెళ్లే మార్గం మధ్యలో వేలాది మంది భక్తులు చిక్కుకుపోయారు. భక్తులెవరూ ఆందోళనకు గురి కావొద్దని అధికారులు అనుక్షణం పరిస్థితుల్ని పర్యవేక్షిస్తున్నారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. అధికారులు ఇచ్చిన ఆదేశాలను భక్తులందరూ తూచ తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు మూడు రోజులుగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. అమర్‌నాథ్ ఆలయం ఉన్న ప్రాంతంలో విపరీతంగా మంచుకురుస్తోంది. ''అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే రెండు మార్గాలైన పాహల్గామ్, బాల్టాల్ మార్గాల్లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో యాత్రను నిలిపివేస్తున్నాం'అని ఒక అధికారి వెల్లడించారు. బేస్ క్యాంప్ అయిన భగవతి నగర్ నుంచి శనివారం కొత్త బ్యాచ్ ఎవరినీ అనుమతించలేదు. జులై 1న ప్రారంభమైన ఈ యాత్ర ఆగస్టు 31తో ముగుస్తుంది. 80 వేల మందికి పైగా భక్తులు ఈ ఏడాది యాత్రకు డబ్బులు చెల్లించారు.

ఎన్నికల్లో రక్తచరిత్ర..

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వేళ హింస రాజుకోవడం కొత్త కాదు. కాల్పులు, బాంబుల మోత, గృహదహనాలు, రాళ్లు విసురుకోవడాలు, బ్యాలెట్ బాక్స్‌లకు నిప్పు పెట్టడం వంటి ఘటనలు సర్వసాధారణం. రాజకీయ పార్టీల మధ్య యుద్ధ వాతావరణంలో ఎన్నికలు జరగడం ఒక రివాజుగా మారింది. ఏ ఎన్నికలైనా, ఎవరు అధికారంలో ఉన్నా ఒక రక్తచరిత్రను తలపిస్తూ ఉంటాయి.



ఎందుకీ హింస?

కుల, మతపరమైన హింస దేశంలో మిగిలిన ప్రాంతాల్లో కనిపిస్తే రాజకీయ పార్టీల వారీగా ప్రజల్లో ఇక్కడ విభజన ఎక్కువ. ఎన్నికల వేళ ఈ విభేదాలు మరింత ముదిరి హింసకు దారి తీస్తున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం నేతృత్వంలో ఎన్నికలు జరగడం, ఎన్నికల సంఘం అధికార పార్టీ చెప్పు చేతుల్లో ఉండడం ఎన్నికల హింసకు ఒక కారణమేనని రాజకీయ విశ్లేషకుడు స్నిగ్ధేందు భట్టాచార్య వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు చాలా ఎక్కువని, అందుకే ఎన్నికల సమయంలో హింస రాజుకుంటోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల కాలంలో బీజేపీ బెంగాల్‌లో క్రియాశీలంగా వ్యవహరిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 77 సీట్లు గెలుచుకొని బలమైన ప్రతిపక్షంగా నిలిచింది. రాజకీయ కక్షసాధింపులే కేంద్రంగా ఉన్న బెంగాల్‌లో మైనార్టీ బుజ్జగింపు చర్యలు, మతపరమైన రాజకీయాలు తోడు కావడంతో హింస ప్రజ్వరిల్లింది. టీఎంసీ కార్యకర్త హత్యకి ప్రతీకారంగా 2021 మార్చిలో బిర్‌భూమ్ జిల్లాలో ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు.

లోక్‌సభ ఎన్నికలకి లిట్మస్ టెస్ట్

వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ఈ పంచాయతీ ఎన్నికలు అన్ని పార్టీలకు విషమ పరీక్షే. కాంగ్రెస్, లెఫ్టలతో చేతులు కలిపిన టీఎంసీ ఒకవైపు, బీజేపీ మరోవైపు రెండు శిబిరాలుగా మారిపోవడంతో ఘర్షణలు మరింతగా పెరుగుతున్నాయి. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ టీఎంసీ అత్యధిక మెజార్టీతో గెలుపొందింది. అప్పట్నుంచి టీఎంసీ, బీజేపీ మధ్య రాజకీయ పోరు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఎస్ఎస్‌సీ, బొగ్గు స్మగ్లింగ్ కేసుల్లో టీఎంసీ నేతలు అరెస్ట్ అయ్యారు. ముఖ్యమంత్రి మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై సీబీఐ గురి పెట్టింది. ఇలాంటి పరిస్థితుల్లో పంచాయతీ ఎన్నికల్లో అమీతుమీకి ఇరుపక్షాలు సిద్ధపడడం హింసను పెంచుతోంది.

➤ పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు ఉన్నప్పటికీ మళ్లీ రక్తమోడింది. కేంద్ర బలగాలు రంగంలోకి దింపాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో రాష్ట్రంలోని 61,636 పోలింగ్ స్టేషన్లలో భారీగా భద్రతా ఏర్పాట్లు, ముందస్తు అరెస్టులు, ఆయుధాల స్వాధీనం వంటి చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. కాంగ్రెస్, ఆ తర్వాత లెఫ్ట్, ఇప్పుడు టీఎంసీ.. అధికారంలో ఉన్న పార్టీ ఏదైనా బుల్లెట్ పేలకుండా బ్యాలెట్ ప్రక్రియ పూర్తి కావడం లేదు. పంచాయతీల్లో రాజకీయ నాయకులు తమ ధనబలం, కండబలంతో ఎన్నికలు గెలుస్తూ వస్తున్నారే తప్ప ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. సుదీర్ఘంగా మూడు దశాబ్దాల పాటు సీపీఐ(ఎం) రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడే ఎన్నికల హింస తారాస్థాయికి చేరుకుంది.

భద్రత ఇలా..

కేంద్ర బలగాలు 822 కంపెనీలు	రాష్ట్ర పోలీసులు 70,000
ముందస్తు అరెస్టులు 11,051 మంది..	నాన్‌బెయిలబుల్ వారెంట్లు 8,449 మందిపై
ఆయుధాలు స్వాధీనం 20,770	పేలుడు పదార్థాలు 700

ధనబలం..

➤ ఇటీవల పంచాయతీలకు నిధుల కేటాయింపు గణనీయంగా పెరగడం హింసకు ఒక కారణంగా మారింది. ఒక జిల్లా కౌన్సిల్ ఐదేళ్లలో రూ.500 కోట్లు ఖర్చు పెట్టొచ్చు. ఒక గ్రామ పంచాయతీ రూ.5–15 కోట్లు ఖర్చు పెట్టుకునే వీలుంది. ప్రతీ ఏడాది గ్రామీణాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.4 వేల కోట్లు కేటాయిస్తుంది. అందుకే పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం ఎంతటి మూల్యాన్ని చెల్లించడానికైనా అన్ని రాజకీయ పార్టీలు సిద్ధంగా ఉన్నాయి.

➤ గత నెల జూన్ 8 – 27 మధ్య బెంగాల్‌లో జరిగిన ఘర్షణల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. 337 మందికి గాయాలయ్యాయి.

➤ 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ, టీఎంసీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణల్లో 47 మంది ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ బెంగాల్‌లోనే 38 వరకు మరణించారు.

➤ 2018లో పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ హత్యలు 13 వరకు జరిగాయి. అదే ఏడాది జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా చెలరేగిన హింసాకాండలో 30 మంది మరణిస్తే, 12 మంది పోలింగ్ రోజునే ప్రాణాలు కోల్పోయారు.

63,229 గ్రామ పంచాయతీల సంఖ్య
పంచాయతీ సమితి 9,730
928 జిల్లా పరిషత్‌లు

➤ 2011లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు మిద్నాపూర్‌లో జరిగిన ఘర్షణల్లో 14 మంది మరణించారు.

➤ లెఫ్ట్ అధికారంలో ఉన్న సమయంలో 2003లో 70 మంది 2008లో 36 మంది మరణించారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

బెంగాల్ పంచాయతీ హింసాత్మకం

- ఘర్షణల్లో 16 మంది మృతి
- వారిలో 8 మంది టీఎంసీ కార్యకర్తలే
- కేంద్ర బలగాలు ఏం చేస్తున్నాయని నిలదీసిన తృణమూల్ కాంగ్రెస్
- రాష్ట్రపతి పాలనకు బీజేపీ డిమాండ్



బ్యాలెట్‌బాక్స్‌కు నిప్పు పెట్టిన దృశ్యం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికలు రక్తసిక్తమయ్యాయి. తుపాకీ పేలుళ్లు, బాంబుల మోతలు, పేలుడు పదార్థాల విస్ఫోటనాలతో శనివారం రాష్ట్రం దద్దరిల్లింది. ఈ హింసాత్మక ఘటనల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఎనిమిది మంది టీఎంసీ కార్యకర్తలు. బీజేపీ, సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఐఎస్ఎఫ్ పార్టీలకు చెందిన వారు మరణించారు. కొన్ని చోట్ల బ్యాలెట్ బాక్స్‌లు ఎత్తుకొని పోవడం, వాటికి నిప్పు పెట్టడం వంటి ఘటనలు కూడా జరిగాయి. ముర్షిదాబాద్, నాడియా, కూచ్ బెహార్, జిల్లాలతో పాటు దక్షిణ 24 పరగణాలోని భాంగార్, నందిగ్రామ్‌లు ఘర్షణలు చోటు చేసుకున్నాయి. గవర్నర్ ఆనంద బోస్ ఉత్తర 24 పరగణా జిల్లాలో స్వయంగా కొన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అక్కడ పరిస్థితుల్ని పర్యవేక్షించారు. మృతి చెందిన వారిలో బీజేపీకి పోలింగ్ ఏజెంట్ మధాబ్ బిశ్వాస్ కూచ్‌బెహార్ జిల్లాలో జరిగిన ఘర్షణలో మరణించారు. ఉత్తర దింజాపూర్‌లోని గోల్‌పోఖార్‌లో టీఎంసీ, కాంగ్రెస్ మధ్య ఘర్షణల్లో టీఎంసీ పంచాయతీ అధ్యక్షురాలి భర్తను హత్య చేశారు. ముర్షిదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి చెలరేగిన హింసలో టీఎంసీ కార్యకర్త బాబర్ అలీ, ఖర్గామ్ ప్రాంతంలో టీఎంసీ కార్యకర్త సబీరుద్దీన్, కూచ్ బెహార్ జిల్లా తుఫాన్‌గంజ్‌లో బూతు కమిటీ సభ్యుడు గణేశ్ సర్కార్ మరణించినట్టుగా అధికారులు వెల్లడించారు. వీరందరిపైనే బీజేపీ కార్యకర్తలే దాడులు చేసి చంపేశారని టీఎంసీ ఆరోపించింది. మూడంచెలున్న పంచాయతీల్లో 73,887 సీట్లకు ఎన్నికలు జరిగాయి. 2 లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.

పార్టీల పరస్పర ఆరోపణలు

ఎన్నికల్లో హింసకు మీరు కారణమంటే మీరేనని బీజేపీ, టీఎంసీలు ఒకరినొకరు నిందించుకున్నాయి. ఈ స్థాయిలో హింస చెలరేగితే కేంద్ర బలగాలు ఏం చేస్తున్నాయని టీఎంసీ మంత్రి శశిపంజా ప్రశ్నించారు. కేంద్ర బలగాలు ఎందుకు మోహరించాయని, టీఎంసీ కార్యకర్తల్ని హత్య చేస్తూ ఉంటే ఆ బలగాలు ఏం చేస్తున్నాయని నిలదీశారు. మరోవైపు రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి పాలనలో ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతాయని అన్నారు. ఈ ఘర్షణలకు టీఎంసీ కారణమంటూ బీజేపీ చేసిన ఆరోపణల్ని తోసిపుచ్చారు. హింసకు తామే కారణమైతే అంత మంది టీఎంసీ కార్యకర్తలు ఎందుకు చనిపోతారని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో బాంబుల సంస్కృతి భారత ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా మారిందని, అంతర్జాతీయంగా దేశం పరువు పోతోందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆందోళన వ్యక్తం చేశారు. హత్యలు చేయడం ద్వారా అధికారంలోకి రావచ్చని మమత భావిస్తున్నారని ఆరోపించారు. హత్యల కారణంగా ఎన్నికల్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తూ హైకోర్టులో కాంగ్రెస్ నాయకుడు కౌస్తవ్ బగ్చి ఒక పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలంటూ కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు.

స్నేక్ ఐల్యాండ్ విముక్తి కీలక పరిణామం

కీవ్: రష్యా–ఉక్రెయిన్ యుద్ధం 500వ రోజుకు చేరుకున్న వేళ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ శనివారం స్నేక్ ఐల్యాండ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్నేక్ ఐల్యాండ్ విముక్తికి పోరాడిన ఉక్రెయిన్ సైనికులను సన్మానించారు. రష్యాతో జరుగుతున్న యుద్ధంలో స్నేక్ ఐల్యాండ్ విముక్తి కీలక పరిణామమన్నారు. ఆక్రమణకు గురైన ప్రతి అంగుళాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటామనేందుకు ఈ ఘటనే ప్రబల తార్కాణమని వీడియో విడుదల చేశారు. ఈ వీడియో ఏరోజు రికార్డయిందో తెలియలేదు. జెలెన్‌స్కీ శనివారం తుర్కియేలో ఉన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన రష్యా బలగాలు ఈ ఐల్యాండ్‌ను ఆక్రమించుకోగా ఉక్రెయిన్ జూన్ 30న తిరిగి స్వాధీనం చేసుకుంది. కాగా, లీమాన్ పట్టణంలో శనివారం రష్యా రాకెట్ దాడిలో ఎనిమిది మంది మరణించారని ఉక్రెయిన్ తెలిపింది.



హరియాణాలోని మదినా గ్రామ పంట పొలంలో నాట్లు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ. శనివారం ఉదయం దాదాపు రెండున్నర గంటలపాటు రైతులతోనే గడిపారు. వ్యవసాయ కూలీలతో కలిసి భోజనం చేశారు. వారి సమస్యలు అడిగి తెల్సుకున్నారు.

మిలీనియల్స్ అబద్ధాల్లో మొనగాళ్లు

ప్లే స్టార్ సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడి

న్యూయార్క్: అబద్ధాలు ఎవరు చెబుతారు? ఎందుకు చెబుతారు? అనే విషయాలపై జరిగిన ఓ సర్వేలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. మిగతా వారితో పోలిస్తే మిలీనియల్స్ ఎక్కువ అబద్ధాలు చెబుతారట..! అదేవిధంగా, మహిళల కంటే పురుషులే ఎక్కువగా అబద్ధాలు చెబుతారట! ఆఫీసులో అవమానాల నుంచి తప్పించుకునేందుకు బాస్‌కు అబద్ధాలు చెబుతామంటూ ఎక్కువ మంది సమాధానమివ్వడం విశేషం. ఆన్‌లైన్ కేసినో 'ప్లే స్టార్'జరిపిన ఓ సర్వేలో ఇవి వెల్లడయ్యాయి. అమెరికాలోని కొలరాడో, ఇలినాయిస్, న్యూజెర్సీ, న్యూయార్క్, పెన్సిల్వేనియా, టెన్నెస్సీ, విస్కాన్సిన్ రాష్ట్రాలకు చెందిన కొందరిపై ప్లేస్టార్ సర్వే చేపట్టింది. వీరిలో సగం మహిళలు కాగా, మిగతా సగం పురుషులు. పలు వయస్సుల వారు వివిధ సందర్భాల్లో ఎలా అబద్ధాలు చెబుతారో నమోదు చేసింది. ఈ విషయంలో 1981–1996 సంవత్సరాల మధ్య పుట్టిన మిలీనియల్స్ మొదటి స్థానంలో నిలిచారు. ఈ వయస్సు వారిలో 13 శాతం మంది రోజులో ఒక్కసారైనా అబద్ధం చెబుతామంటూ ఒప్పుకున్నారు. అదే బేబీ బూమర్స్..1946–1964 సంవత్సరాల మధ్య పుట్టిన వారిలో ఇది రెండు శాతమే ఉంది. ఈ విషయంలో 1997–2021ల మధ్య జన్మించిన జనరేషన్ జెడ్, 1965–1980 మధ్య పుట్టిన జనరేషన్ ఎక్స్ వారి ప్రవర్తన ఒకే విధంగా ఉండటం గమనార్హం. ఈ రెండు గ్రూపుల వారిలో కేవలం 5 శాతం మంది రోజూ కనీసం ఒక్కసారి అబద్ధమాడుతామని చెప్పారు.

ఎందుకు అబద్ధం?

సర్వేలో పాల్గొన్న మిలీనియల్స్‌లో మూడో వంతు మంది ఈ ఏడాదిలో రెజ్యూమెలో వివరాలను తారుమారు చేసినట్టుగా అంగీకరించారు. పని చేసే ప్రాంతంలో అవమానకర పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకు బాస్‌కు అబద్ధాలు చెబుతామంటూ మిలీనియల్స్‌లో ప్రతి అయిదుగురిలో ఇద్దరు అంగీకరించారు. ఇంకా సోషల్ మీడియాలో కూడా. ఎదుటి వారి దృష్టిలో పడేందుకు అబద్ధాలు చెబుతామంటూ మిలీనియల్స్‌లో 23 శాతం మంది, జెడ్ జనరేషన్‌లో 21 శాతం మంది అంగీకరించారని ప్లే స్టార్ సర్వేలో తేలింది. మిలీనియల్స్‌లో మెజారిటీ మంది దృష్టంతా డబ్బు, కీర్తి ప్రతిష్టల సంపాదనపైనే ఉంటుందని 2012లో పర్సనాలిటీ అండ్ సోషల్ సైకాలజీ జర్నల్‌లో ప్రచురించిన అధ్యయనం కూడా చెప్పిందని ప్లే స్టార్ గుర్తు చేసింది. అయితే ఇందుకు విరుద్ధంగా, సర్వేలో పాల్గొన్న 79 శాతం మంది ఆన్‌లైన్‌లో ఎన్నడూ మోసం చేయలేదని చెప్పుకున్నారని సర్వే తెలిపింది. మిగతా జనరేషన్స్ వాళ్లు మాత్రం నిజాయతీయే ఉత్తమమని భావిస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ఏడాది పూర్తి స్థాయిలో నిజాయతీగా ఉంటామంటూ జనరేషన్ ఎక్స్‌కు చెందిన ప్రతి 10 మందిలో 9 మంది, బేబీ బూమర్స్ జనరేషన్‌కు చెందిన ప్రతి అయిదుగురిలో నలుగురు సమాధానమిచ్చారు.

పురుషులు అబద్ధాల్లో ముందు




మహిళలతో పోలిస్తే సోషల్ మీడియాలో పురుషులు 10% ఎక్కువగా అబద్ధాలు చెబుతుంటారని సర్వే గుర్తించింది. రోజులో ఒక్క సారైనా అబద్ధం చెబుతామని మహిళల్లో 23 శాతం మంది ఒప్పుకోగా, అదే పురుషుల్లో ఇది 26 శాతంగా ఉండటం విశేషం. ఎదుటి వాళ్లు చెప్పేది అబద్ధమా కాదా అనే విషయాన్ని 97% మంది వరకు గుర్తించలేక పోతున్నారని కూడా సర్వే గుర్తించింది. అదేవిధంగా, చెప్పిన ప్రతి అబద్ధమూ హానికరం కాదన్న విషయం సర్వేలో వెల్లడైంది. అవమానకర పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకంటూ 58 శాతం మంది, గోప్యతను కాపాడుకునేందుకు 42% మంది, ఇతరులకు ఇబ్బంది రాకూడదని 42% మంది అబద్ధమాడుతామని చెప్పడం విశేషం.

మణిపూర్‌లో మళ్లీ హింస

ఇంఫాల్: మణిపూర్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. 150–200 మంది ఉన్న అల్లరి మూక కంగ్లా ఫోర్ట్ సమీపంలో మహాబలి రోడ్డుపై పార్క్ చేసి ఉన్న వాహనాలకు శనివారం నిప్పు పెట్టారు. పోలీసుల ఆయుధాలను తీసుకువెళ్లాలని ప్రయత్నించారు. అల్లరిమూకను అదుపు చేయడానికి పోలీసులు జరిపిన కాల్పుల్లో పలువురు గాయపడ్డారు. ఆ తర్వాత ఆర్మీ రంగంలోకి దిగి అల్లరి మూకల్ని చెదరగొట్టింది. పలు జిల్లాల్లో అల్లరిమూకలకి, భద్రతా బలగాలకి మధ్య ఎదురు కాల్పులు జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. గత రెండు రోజుల్లో బిష్ణాపూర్ జిల్లాలో జరిగిన జాతుల మధ్య ఘర్షణల్లో ఒక టీనేజర్, ఒక పోలీసు కమెండో సహా నలుగురు మృతి చెందారు. మెయిటీ వర్గం తమకు ఎస్టీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించిన దగ్గర్నుంచి మణిపూర్‌లో హింస భగ్గుమంటోంది.

ప్రజాసేవకు వయస్సుతో సంబంధమేంటి?

రిటైరవ్వాలన్న అజిత్ సలహాపై శరద్ పవార్ వ్యాఖ్య



ముంబై: క్రియాశీలక రాజకీయాల నుంచి రిటైరవ్వాలంటూ అన్న కొడుకు అజిత్ పవార్ ఇచ్చిన సలహాను ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ కొట్టి పారేశారు. పార్టీ శ్రేణులు తన నాయకత్వం కోరుతున్నంత కాలం రాజకీయాల్లో కొనసాగుతానన్నారు. 83ఏళ్ల శరద్ ఇక రిటైరయ్యే సమయం వచ్చిందంటూ అజిత్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా..'ప్రధాని అయినప్పుడు మొరార్జీ దేశాయ్ వయసెంతో తెలుసా? నేను ప్రధాని కావాలని గానీ, మంత్రినవ్వాలని గానీ లేదు. ప్రజలకు సేవ చేయాలనే కోరుకుంటున్నా. నన్ను రిటైర్ అవ్వమని చెప్పడానికి వాళ్లెవరు? నేను ఇంకా పని చేయగలను' అని అన్నాను. 'నేను అలసి పోలేదు, రిటైర్ కాలేదు'అన్న మాజీ ప్రధాని వాజ్‌పేయి మాటలను ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు ఇండియా టుడే మరాఠీ డిజిటల్ న్యూస్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. సొంత కొడుకు కాదు కాబట్టే శరద్ పవార్ తనను పట్టించుకోలేదన్న అజిత్ వ్యాఖ్యలకు ఆయన స్పందిస్తూ.. 'కుటుంబ వ్యవహారాలు మాట్లాడదలుచుకోలేదు. ఎన్సీపీకి మంత్రివర్గంలో ఎప్పుడు అవకాశం లభించినా అజిత్‌కే అవకాశం ఇచ్చానన్నారు. అజిత్‌ను మంత్రిగా, డిప్యూటీ సీఎంగా చేశానన్నారు.

ఏసీ రైళ్లలో తగ్గనున్న చార్జీలు

న్యూఢిల్లీ: వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సహా 50 శాతం కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉండే అన్ని రైళ్లలో ఏసీ చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌ల చార్జీలను 25 శాతం మేర తగ్గించనున్నట్లు రైల్వే బోర్డు శనివారం తెలిపింది. అనుభూతి, విస్టాడోమ్ కోచ్‌లు సహా ఏసీ సౌకర్యం ఉండే అన్ని రైళ్లకు ఇది వర్తిస్తుందని వివరించింది. ఇతర వాహన ప్రయాణ చార్జీలను బట్టి కూడా రాయితీని నిర్ణయిస్తామని పేర్కొంది. వనరులను గరిష్ట స్థాయిలో వినియోగించుకునేందుకు వీలుగా ఏసీ కోచ్‌ల్లో ప్రయాణాలపై డిస్కౌంట్ పథకాలను ప్రకటించే అధికారాన్ని జోనల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్లకు అప్పగించాలని రైల్వేశాఖ నిర్ణయించిందని కూడా వివరించింది. 'ప్రాథమిక ఛార్జీపై గరిష్టంగా 25 శాతం వరకు రాయితీ ఉంటుంది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్ ఫాస్ట్ సర్‌చార్జ్, జీఎస్‌టీ మొదలైన తదితర ఛార్జీలు అదనం. ఆక్యుపెన్సీ ఆధారంగా ఏదైనా లేదా అన్ని తరగతులలో డిస్కౌంట్ అందించవచ్చు'అని రైల్వే బోర్డు పేర్కొంది. 'గత 30 రోజుల్లో 50 శాతం కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉన్న కొన్ని సెక్షన్లలోని రైళ్లలో విభాగాల వారీగా రాయితీ ఉంటుంది. డిస్కౌంట్ పథకం తక్షణం అమల్లోకి వస్తుంది. ఇప్పటికే బుక్ చేసుకున్న ప్రయాణికులకు చార్జీల వాపస్ ఉండదు'అని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. ఆక్యుపెన్సీ తక్కువగా ఉండే, కొన్ని తరగతులకు ఫ్లెక్సీ ఫేర్ అమల్లో ఉన్న కొన్ని రైళ్లకు ఈ రాయితీ పథకం వర్తించదు. పండగలు, సెలవు రోజుల్లో ప్రత్యేకంగా నడిపే రైళ్లల్లో రాయితీ ఉండదు. రాయితీ స్కీమ్ వందేభారత్ రైళ్లకు కూడా వర్తిస్తుందని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.

టేకాఫ్ కష్టమని దింపారు

మాడ్రిడ్: టేకాఫ్ తీసుకోవడానికి వీల్లేనంత ఎక్కువ బరువుందని 19 మంది ప్రయాణికులను విమానం నుంచి దించేశారు..! ఈ ఘటన స్పెయిన్‌లో చోటుచేసుకుంది. స్పెయిన్‌లోని లాంజారోట్ నుంచి యూకేలోని లివర్‌పూల్‌కు ఈజీ జెట్‌కు చెందిన విమానం బుధవారం రాత్రి 9.45కు బయలుదేరాల్సి ఉంది. విమానంలో బరువు ఎక్కువగా ఉండటానికి తోడుగా రన్‌వే పొడవు తక్కువగా ఉండటం, అననుకూల వాతావరణ పరిస్థితులతో టేకాఫ్ కష్టంగా ఉందంటూ పైలట్ ప్రకటించారు. టేకాఫ్ తీసుకోవడం ప్రమాదకరమంటూ వారికి తెలిపారు. దీనికి ఏకైక పరిష్కారం బరువు కొద్దిగా తగ్గడమేనని వివరించారు. సుమారు 20 మంది ప్రయాణికులు స్వచ్ఛందంగా దిగిపోతే వారికి బహుమానంగా 500 పౌండ్లు ఇస్తామని ప్రకటించారు. తర్వాత విమానంలో పంపిస్తామని సర్దిచెప్పి 19 మంది ప్రయాణికులను విమాన సిబ్బంది కిందికి దించారు. దీంతో, రెండు గంటల ఆలస్యంగా విమానం బయలుదేరింది.

మధ్యప్రదేశ్‌లో మరో వికృత చేష్ట

ఓ వ్యక్తితో బలవంతంగా కాళ్లు నాకిస్తున్న వీడియో వైరల్



గ్వాలియర్: మధ్యప్రదేశ్‌లో మరో వికృత చేష్ట వెలుగుచూసింది. సిద్ధి జిల్లాలో ఓ వ్యక్తిపై మరో వ్యక్తి మూత్ర విసర్జన చేసిన ఘటనను మరవకమునుపే ఈ ఘటన బయటకు వచ్చింది. కదులుతున్న వాహనంలో ఒక వ్యక్తితో ఇద్దరు వ్యక్తులు బలవంతంగా అరికాళ్లు నాకించారు. వ్యక్తిగత వైరం నేపథ్యంలో జరిగిన తాజా ఘటనపై పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో శుక్రవారం నుంచి సోషల్ మీడియాలో వైరలవుతోంది. కదులుతున్న వాహనంలో గోలూ గుర్జర్ అనే వ్యక్తి మరో వ్యక్తిని పదేపదే కొట్టడం, దూషిస్తూ అతడితో బలవంతంగా అరికాళ్లు నాకించడం ఉన్నాయి. అతడు చెప్పినట్లుగానే గోలూ గుర్జర్‌ను బాధితుడు పొగిడాడు. మరో వీడియో క్లిప్‌లో గోలూ గుర్జర్ చెప్పుతో బాధితుడి మొహంపై కొడుతున్నట్లుగా ఉంది. ఈ ఘటనకు సంబంధించి బాధితుడి కుటుంబం ఫిర్యాదు మేరకు గోలూ గుర్జర్, సుదీప్ గుర్జర్ అనే వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు, బాధితుడు దబ్రా పట్టణానికి చెందిన వారేనని పోలీసులు తెలిపారు. బాధితుడు మొహ్సిన్ ఖాన్ మే 21వ తేదీన గోలూ గుర్జర్‌ను కొట్టాడని గ్వాలియర్ పోలీసుఅధికారి రాజేశ్ చందేల్ చెప్పారు. దాడిపై గోలూ దబ్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. కక్షగట్టిన గోలూ గుర్జర్ తన వారితో కలిసి జూన్ 30న ఖాన్‌ను నిర్బంధించి, దాడికి దిగినట్లు చెప్పారు.


ఇరు'సేన'లకూ నోటీసులు

- వారంలోగా బదులివ్వాలి: స్పీకర్
- నోటీసులందుకున్న 40 మంది షిండే వర్గం, 14 మంది ఉద్ధవ్ వర్గం ఎమ్మెల్యేలు

ముంబై: అనర్హత పిటిషన్ల వ్యవహారంలో శివసేన షిండే వర్గానికి చెందిన 40 మంది, యూబీటీ వర్గానికి చెందిన 14 మంది ఎమ్మెల్యేలకు నోటీసులిచ్చినట్టు మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ శనివారం వెల్లడించారు. వారిపై దాఖలైన అనర్హత పిటిషన్లకు ఏడు రోజుల్లోగా బదులివ్వాల్సిందిగా కోరినట్టు వివరించారు. వీరిలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, యూబీటీ వర్గం నాయకుడు ఉద్ధవ్ ఠాక్రే తదితరులున్నారు. గతేడాది శివసేనలో చీలిక అనంతరం ఎమ్మెల్యేగా ఎన్నికైన ఎంబీటీ వర్గానికి చెందిన రుతుజా లాట్కేకు నోటీసులు ఇవ్వలేదు. శివసేన నియమావళి తాలూకు ప్రతిని కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అందుకున్నట్టు, షిండేతో పాటు 16 మంది ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ త్వరలో మొదలవుతుందని స్పీకర్ శుక్రవారం వెల్లడించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. అయితే తమకింకా ఎలాంటి నోటీసులూ రాలేదని సేన ఎమ్మెల్యే, అధికార ప్రతినిధి సంజయ్ షిర్సత్ తెలిపారు. షిండే వర్గంపై తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై వేగవంతంగా విచారణ జరిపేలా స్పీకర్‌ను నిర్దేశాలు జారీ చేయాలంటూ కొద్ది రోజుల క్రితం సేన (యూబీటీ) వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. 'గత రెండు నెలలుగా ఈ విషయంలో స్పీకర్ ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. అందుకే సుప్రీంకోర్టు తలుపు తట్టాల్సి వచ్చింది' అని యూబీటీ నేత అర్వింద్ సావంత్ చెప్పారు.

అబద్ధాల బజార్‌లో దోపిడీ దుకాణం

కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు



బికనేర్: అవినీతి, అక్రమాలకు మరో రూపమే కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ఆ పార్టీపై నిప్పులు చెరిగారు. అబద్ధాల బజార్‌లో దోపిడీ దుకాణమే కాంగ్రెస్ అన్నారు. ప్రజాగ్రహంతో రాజస్తాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెదిగిపోవడం ఖాయమని చెప్పారు. విద్వేష బజార్‌లో ప్రేమ దుకాణం అంటూ కాంగ్రెస్ నేత రాహుల్ చేసే వ్యాఖ్యలపై ఆయన ఈ సెటైర్ వేశారు. శనివారం ప్రధాని బికనేర్ జిల్లా నౌరంగ్‌దేశార్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడారు. అవినీతి, నేరాలు, బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మారుపేరుగా మారిందని ఆరోపించారు. 'మహిళలపై నేరాల్లో, అత్యాచార ఘటనల్లో రాజస్తాన్ అగ్రస్థానంలో నిలిచింది. ఇక్కడ రక్షకులే వేటగాళ్లుగా మారారు. హత్యలు, అత్యాచార నిందితులను రక్షించుకోవడంలో మొత్తం ప్రభుత్వం నిమగ్నమై ఉంది'అని ప్రధాని విమర్శించారు. 'కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే, దేశాన్ని గుల్ల చేస్తుంది. అధికారం నుంచి దిగిపోతే విమర్శలతో దేశం ప్రతిష్టను మంటగలుపుతుంది. బీజేపీ కార్యకర్తలు దేశం కోసం సర్వస్వం త్యాగం చేస్తే కాంగ్రెస్ నేతలు విదేశాలకు వెళ్లి దేశం పరువు తీస్తారు' అని ఆరోపించారు. 'రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అంతా సిద్ధమైంది. ఇప్పటికే కొందరు మంత్రులు, శాసనసభ్యులు ప్రభుత్వ బంగళాలను ఖాళీ చేసి సొంతిళ్లకు మకాం మార్చినట్లు నాకు సమాచారమొచ్చింది. రాబోయే ఎన్నికల్లో ఓటమిపై కాంగ్రెస్ నేతలకు మాత్రమే నమ్మకం కుదిరింది' అని ఎద్దేవా చేశారు.

సాక్షి 24|7 తమిళనాడు
TAMILNADU
ఆదివారం • 9 • జూలై • 2023

పర్యావరణ సేవలు మరింత విస్తృతం



సాక్షి, చెన్నై : పర్యావరణ సేవలను విస్తృతం చేసే విధంగా ఎక్స్ నోరా ఇంటర్నేషనల్ నేతృత్వంలో గ్రీన్ క్లబ్ కార్యక్రమాలకు శనివారం శ్రీకారం చుట్టారు. సీమాట్స్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పర్యావరణ సంబంధిత అంశాలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, వాతావరణం–భవిష్యత్ అంశాలు అనే అంశాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. ఎక్స్ నోరా మార్గదర్శకత్వం నిరంతర ప్రేరణ అని ఆ విద్యా సంస్థ డైరెక్టర్ రమ్య దీపక్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

న్యూస్‌రీల్

స్టీమ్ ఇంజిన్‌తో పర్యాటక ప్రత్యేక రైలు



సాక్షి, చెన్నై : కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం సాయంత్రం ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. పురాతన కాలం నాటి స్టీమ్ ఇంజిన్ రైలు తరహాలో రూపొందించిన స్టీమ్ హెరిటేజ్ పర్యాటక రైలును పరిశీలించారు. రైల్వే అధికారులు ఆర్.ఎస్.సింగ్, గణేశ్ తదితరులు ఈ రైలు గురించి వివరించారు. ఈ పర్యాటక రైలును ప్రయోగాత్మకంగా నడిపారు. దీనికి టీ రైలుగా నామకరణం చేశారు.

మణిపూర్‌లో శాంతి నెలకొనాలని ప్రార్థనలు



సేవ్ మణిపూర్ ఆకారంలో నిల్చున్న విద్యార్థులు

అన్నానగర్: మణిపూర్‌లో శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం వడిపట్టిలో పాఠశాల విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వివరాలు.. మధురై జిల్లా వడిపట్టిలో పాఠశాల విద్యార్థులు శుక్రవారం మణిపూర్ రాష్ట్ర ప్రజలు కొన్ని రోజులుగా మతకల్లోలాల కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీటిని తొలగించి రాష్ట్రంలో శాంతి నెలకొనాలని ప్రార్థనలు చేశారు. దాంతో పాటు విద్యార్థులు వరుసలో నిలబడి సేవ్ మణిపూర్ అనే ఆంగ్ల అక్షరాల తరహాలో నిలబడి నినదాలు చేశారు.

సెల్‌ఫోన్ కోసం రైలు నుంచి తోసేశారు..!

• చికిత్స పొందుతూ యువతి మృతి



ప్రీతి (ఫైల్)

కొరుక్కుపేట: చెన్నై కందన్ చావడి, తిరువిక వీధికి చెందిన శశి కుమార్ కుమార్తె ప్రీతి(22). ఈమె కొట్టూరు పురంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తోంది. ఆమె ఈనెల 2వ తేదీ సాయంత్రం, పని ముగించుకుని, సబర్బన్ రైలులో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రీతి వద్ద సెల్‌ఫోన్ లాక్కోవడానికి యత్నించారు. ఈ సమయంలో వారితో గొడవపడింది. రైలు ఇందిరా నగర్ స్టేషన్ సమీపంలోకి రాగానే కోపోద్రిక్తులైన ఇద్దరు వ్యక్తులు ప్రీతిని కిందకు నెట్టారు. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. తోటి ప్రయాణికులు, రైల్వే పోలీసులు ఆమెను రాయపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె శనివారం ఉదయం మృతి చెందింది. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. దీంతో తిరువాన్మియూర్ రైల్వే పోలీసులు ఇందిరా నగర్ రైల్వేస్టేషన్ సహా ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాల రికార్డులను పరిశీలించారు. ఈ నేపథ్యంలో పట్టి నపాక్కంకు చెందిన విఘ్నేష్ (27), అడియార్‌కు చెందిన మణిమారన్ (26) నిందితులుగా గుర్తించి అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.50 కోట్లతో పాఠశాలల పునరుద్ధరణ



బస్సులో విద్యార్థులతో మేయర్ ప్రియ

సాక్షి, చెన్నై: చెన్నైలో శిథిలావస్థకు చేరిన 40 పాఠశాల భవనాలను గుర్తించామని, వాటిని రూ. 50 కోట్లతో పునరుద్ధరించనున్నట్లు మేయర్ ప్రియ తెలిపారు. చెన్నై కార్పొరేషన్ బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ టూర్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. చెన్నై కార్పొరేషన్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల మేధా సంపతి పెంపొందించేందుకు ఉపయోగ పడే విధంగా ఎడ్యుకేషన్ టూర్ కార్యక్రమానికి గత వారం నిర్ణయించారు. దీనిని ఆచరణలో పెడుతూ ప్లస్–1 చదువుతున్న విద్యార్థులను కార్పొరేషన్ నేతృత్వంలో చెన్నై, శివారులలోని విద్యా సంబంధిత అంశాలతో కూడిన బిర్లా ప్లానిటోరియం, సైన్స్ సెంటర్, వృత్తి శిక్షణ కేంద్రాలు, పారిశ్రామిక, సాంకేతిక రంగాలకు సంబంధించిన అంశాలను వీక్షించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ టూర్ కోసం రూ. 11 లక్షలు కేటాయించారు. 2023–24 విద్యా సంవత్సరం చెన్నై కార్పొరేషన్ బడుల్లో చదువుకుంటున్న 5,200 మంది ప్లస్–1 విద్యార్థులను ఎంపిక చేశారు. తొలి విడతగా శనివారం 270 మంది విద్యార్థులను ఎడ్యుకేషన్ టూర్‌కు తీసుకెళ్లారు. 14 విడతలుగా ఈ కార్యక్రమం జరగనుంది. కార్పొరేషన్ భవనం ఆవరణలో ఎడ్యుకేషన్ టూర్ బస్సుకు మేయర్ ప్రియ జెండా ఊపారు. విద్యార్థులతో ముచ్చటించారు. మేయర్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

రాజన్నా.. మరువలేమన్నా!



హరితాంధ్ర ప్రదేశ్ నిర్మాత, జన హృదయ నేత, అపర భగీరథుడు ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, వైఎస్ రాజశేఖరరెడ్డికి చెన్నైతో ఉన్న అనుబంధం ప్రత్యేకం. ఇక ఆ మహానేత వారసత్వం పుణికిపుచ్చుకున్న ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మద్దతుగా మేముసైతం అంటూ తమిళులు అనేక సందర్భాల్లో ప్రత్యేక అభిమానం చాటుతూనే ఉన్నారు. ముఖ్యంగా వైఎస్సార్ సీపీ, వైఎస్ఆర్ సేవాదళ్, వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా వేదికగా చెన్నై, శివారు జిల్లాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మహానేత జయంతి సందర్భంగా తొలుత ఉత్తర చెన్నై పరిధిలోని పెరంబూరులోని పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్ర పటానికి నాయకులు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. రాజన్నా.. నిన్ను మరువలేమన్నా అంటూ నినదించారు.

విద్యార్థులతో కలసి కేక్ కట్ చేస్తున్న నాయకులు



• ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు
• మహానేత చిత్ర పటానికి పుష్పాంజలి
• పెద్దఎత్తున కేక్ కటింగ్‌లు, సేవా కార్యక్రమాలు

సాక్షి, చెన్నై : దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతిని శనివారం చెన్నై, శివారులలో ఘనంగా జరుపుకున్నారు. తమిళనాడు వైఎస్ఆర్ సేవాదళ్ నేతృత్వంలో కాంచీపురం జిల్లా శ్రీపెరంబదూరులో వేడుకలు జరిగాయి. వివిధ కళాశాలల విద్యార్థులతో కలసి కేక్ కట్ చేశారు. మహానేత చిత్ర పటానికి నివాళులర్పించారు. అక్కడి విద్యా సంస్థలలో చదువుకుంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు, అభిమానులు పెద్ద సంఖ్యలో వేడుకకు తరలి వచ్చారు. తమిళనాడు వైఎస్ఆర్ సేవాదళ్ ఉపాధ్యక్షుడు జకీర్ హుస్సేన్ అధ్యక్షతన ఈ వేడుకలు జరిగాయి. మహా నేత చిత్ర పటానికి నాయకులు, విద్యార్థులు పూలమాల వేశారు. పుష్పాంజలితో నివాళులు అర్పించారు. కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చెన్నై, శివారులోని తెలుగు విద్యార్థులను ఏకం చేసే విధంగా తమ కార్యక్రమాలు విస్తృతం కానున్నాయని జకీర్ హుస్సేన్ తెలిపారు. విద్యార్థి సమూహం చెన్నై నుంచి వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా వేదికగా పనిచేయడానికి ఉత్సాహం చూపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి సవిత, సత్యభామ, భారత్ తదితర విద్యా సంస్థల నుంచి విద్యార్థులు అధికంగా తరలి వచ్చారు. 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తామంతా ఆంధ్రప్రదేశ్‌కు వెళుతామని, జగనన్నకు మద్దతుగా ఓట్లు వేయడమే కాకుండా, తమవాళ్లకి జగనన్న అందిస్తున్న సంక్షేమ ఫలాలను తెలియజేసి.. అందరితో ఓట్లు వేయిస్తామని విద్యార్థులు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నేత శరవణన్, మహిళ నేత కృతిక, విద్యార్థి నేతలు సూర్యారెడ్డి, రిషిరెడ్డి, సాయిరెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



రాజన్న చిత్ర పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న జకీర్ హుస్సేన్, శరవణన్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విద్యార్థి నాయకులు



నివాళులు అర్పిస్తున్న మహిళా నేత

అన్ని రంగాల్లో దేశం ముందంజ

• కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
• ఘనంగా ఎస్ఆర్ఎం 19వ స్నాతకోత్సవం

సాక్షి, చెన్నై: పదేళ్ల క్రితం పోల్చితే ప్రస్తుతం దేశం అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి పథంలో దూసుకెళ్తోందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టాలని, ఆ నైపుణ్యాలతో కొత్త అంశాలపై దృష్టి పెట్టాని పిలుపు నిచ్చారు. కాటాన్ కొళత్తూరులోని ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో 19వ స్నాతకోత్సవం టీపీ గణేషన్ ఆడిటోరియంలో ఉదయం జరిగింది. ఇందులో 7,683 మంది విద్యార్థులకు, మరో 143 మంది పీహెచ్‌డీ అభ్యర్థులకు కేంద్ర రైల్వే, టెలికమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ చేతుల మీదుగా పట్టాలను ప్రదానం చేశారు. ఆ విద్యా సంస్థ చాన్స్‌లర్ టీఆర్ పారివేందర్, ప్రొ చాన్స్‌లర్లు రవి పచ్చముత్తు, పి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో వీసీ ముత్త మిల్‌సెల్వన్‌లు వార్షిక నివేదికను సమర్పించారు. టీఆర్ పారివేందర్ మాట్లాడుతూ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, కేంద్రమంత్రులు ఎందరో ఈ వర్సిటీని సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారని గురుత చేశారు. ప్రపంచంలోనే భారత్ దేశం ఆర్థిక వ్యవస్థలో 5వ స్థానంలో నిలవడం కేంద్ర ప్రభుత్వంలోని ప్రధానితో పాటుగా మంత్రుల ఘనత అని కొనియాడారు. ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కల్పించడంలో తాము ముందున్నామన్నారు. ఈసందర్భంగా తాను ప్రాతినిథ్యం వహిస్తున్న పెరంబలూరులోక్ సభ నియోజకవర్గంలో రైల్వే ప్రాజెక్టుకు తీసుకు రావాలని కేంద్ర మంత్రిని పారివేందర్ విజ్ఞప్తి చేశారు. అలాగే, చదవులు పూర్తి అయ్యాక తల్లిదండ్రులను ప్రతి విద్యార్థి జాగ్రత్తగా చూసుకోవాలని పిలుపు నిచ్చారు.



పట్టాలను ప్రదానం చేస్తున్న కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

పదునైన ఆలోచనలతో..

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, స్నాతకోత్సవంలో పాల్గొనే అవకాశం ఇక్కడి విద్యార్థులకు దక్కిందని, ఇక్కడున్న ప్రతి విద్యార్థి పదునైన ఆలోచన, స్పష్టమైన దృష్టి, పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు. అప్పుడే విజయాలు సొంతం అవుతాయని పేర్కొన్నారు. 10 సంవత్సరాల క్రితంతో పోలిస్తే దేశం అన్ని రంగాలలో అద్భుతమైన వృద్ధిని సాధించిందన్నారు. కార్యక్రమంలో ఆ విద్యా సంస్థ రిజిస్ట్రార్ డాక్టర్ పొన్నుస్వామి, మెడికల్ అండ్ హెల్త్ అసోసియేట్ వైస్ ఛాన్సలర్ , లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ ఎ. రవికుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ కె. గుణశేఖరన్, డీన్‌లు డాక్టర్ ఎ. సుందరం, డాక్టర్ డి.వి. గోపాల్ పాల్గొన్నారు.

అమిత్ షాతో గవర్నర్ భేటీ

• కీలక అంశాలపై చర్చ
• మరి కొద్ది రోజులు ఢిల్లీలోనే ఆర్ఎన్ రవి



సాక్షి, చెన్నై: రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, సెంథిల్ బాలాజీ వ్యవహారం, అన్నాడీఎంకే మాజీ మంత్రులపై కేసు నమోదుకు డీఎంకే పాలకులు చూపుతున్న ఉత్సాహం తదితర అంశాల గురించి ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. కాగా మరో ఐదు రోజులు ఢిల్లీలోనే గవర్నర్ ఉంటారని తెలుస్తోంది. వివరాలు.. రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి, సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న వార్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మంత్రి సెంథిల్ బాలాజీ అరెస్టు వ్యవహారం, పదవి నుంచి తప్పించే ప్రయత్నం తదితర అంశాలలో గవర్నర్ చూపించిన దూకుడును డీఎంకే పాలకులు తీవ్రంగా పరిగణించారు. ఆయనకు వ్యతిరేకంగా న్యాయ పోరాటానికి సమాయత్తం అవుతున్నారు. ఇందులో భాగంగా గవర్నర్‌కు రెండు రోజుల క్రితం న్యాయ శాఖమంత్రి రఘుపతి లేఖ రాశారు. పెండింగ్‌లో ఉన్న 13 ముసాయిదాలకు ఆమోదం, అన్నాడీఎంకే మాజీ మంత్రులు విజయ భాస్కర్, రమణపై ఉన్న గుట్కా కేసు, కేసీ వీరమణి, ఎంఆర్ విజయ భాస్కర్‌లపై ఉన్న అవినీతి కేసుల విచారణను మరింత ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా అనుమతి కోరారు. అయితే రాజ్ భవన్ నుంచి వచ్చిన సమాధానం డీఎంకే పాలకులకు మరింత ఆగ్రహాన్ని రేపింది. మాజీ మంత్రులను వెనకేసుకు వచ్చే విధంగా గవర్నర్ పరోక్ష చర్యలకు పాల్పడుతున్నారనే విమర్శలను డీఎంకే వర్గాలు గుప్పించే పనిలో పడ్డాయి. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ నుంచి వచ్చిన పిలుపుతో హుటాహుటిన శుక్రవారం రాత్రి చెన్నై నుంచి గవర్నర్ బయలుదేరి వెళ్లారు.

లేఖల వ్యవహారంపై..

శనివారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాతో గవర్నర్ రవి భేటీ అయ్యారు. సెంథిల్ బాలాజీ వ్యవహారం, ఆయన్ని పదవి నుంచి తప్పించే విధంగా తాను తీసుకున్న నిర్ణయం తదితర అంశాలను ఈచర్చలో అమిత్‌కు గవర్నర్ వివరించినట్లు సమాచారం. అలాగే, అన్నాడీఎంకే మాజీ మంత్రులను టార్గెట్ చేసి డీఎంకే పాలకులు తనకు పంపిన లేఖలకు అనుమతి వ్యవహారంపై సుదీర్ఘ చర్చ జరిగినట్లు తెలిసింది. చట్టపరమైన వ్యవహారాలను ఎదుర్కొనే రీతిలో ముందుగానే న్యాయ నిపుణుల సలహాలను తీసుకోవాలని గవర్నర్‌కు అమిత్ షా సూచించినట్లు సమాచారం. అలాగే, మున్ముందు డీఎంకే వర్గాలను మరింత ఇరకాటంలో పెట్టే విధంగా గవర్నర్ దుకూడు పెంచబోతున్నట్లు తెలిసింది. ఈనెల 13వతేదీ వరకు ఢిల్లీలో ఉండే గవర్నర్, మరి కొందరు మంత్రులు, న్యాయ నిపుణులను కలవనున్నట్లు తెలిసింది.

కేఎస్ అళగిరి సహా 238 మందిపై కేసు నమోదు

కొరుక్కుపేట: రాహుల్‌గాంధీ తన విజ్ఞప్తిని తిరస్కరించడాన్ని నిరసిస్తూ తమిళనాడులో రైలురోకో చేపట్టిన తమిళనాడు కాంగ్రెస్ నేత కె.ఎస్.అళగిరి సహా ఆ పార్టీకి 238 మంది నాయకులపై కేసులు నమోదయ్యాయి. వివరాలు.. పరువు నష్టం కేసులో తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షను సవాలు చేస్తూ రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టులో కేసు వేశారు. ఈ కేసులో తీర్పు వెలువడగానే రాహుల్ గాంధీకి విధించిన రెండేళ్ల జైలు శిక్షపై స్టే విధించేందుకు గుజరాత్ హైకోర్టు నిరాకరించి పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ క్రమంలో ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌లో కాంగ్రెస్ సభ్యులు సమావేశమయ్యారు. రైలు పట్టాలు తప్పేందుకు ప్రయత్నించారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి వాహనాల్లో తరలించారు. ఎగ్మోర్ రైల్వేస్టేషన్ ముందు ట్రాఫిక్ స్తంభించింది. కేఎస్ అళగిరి, ఎమ్మెల్యేలు అసన్ మౌలానా, దురై చంద్రశేఖర్‌తో పాటు 238 మందిపై కేసులు నమోదయ్యాయి.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధం



మీడియాతో మాట్లాడుతున్న పళణి స్వామి

సాక్షి,చెన్నై: పార్లమెంట్‌కు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళణి స్వామి ధీమా వ్యక్తం చేశారు. తూత్తుకుడి జిల్లా తిరుచెందూరులోని ప్రసిద్ధి చెందిన సుబ్రమణ్య స్వామి వారి ఆలయాన్ని శనివారం పళణి స్వామి సందర్శించారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి తూత్తుకుడి విమానాశ్రయానికి బయలు దేరుతూ మీడియాతో మాట్లాడారు. డీఐజీకి విజయకుమార్‌కు కుటుంబ పరంగా గానీ, విధుల పరంగా గానీ సమస్య లేనప్పుడుఆయన ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పోలీసులు, అధికారులలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు తన హయాంలో ప్రత్యేక పథకం తీసుకొచ్చానని గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆ పథకం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మానసిక ఒత్తిడికి లోనయ్యేవారికి ఆరు నెలలు సెలవు ఇచ్చి పరిస్థితి, చక్కబడే వరకు కౌన్సెలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, డీఐజీ విషయంలో ఇవన్నీ జరగలేదని పేర్కొన్నారు. అందుకే ఆయన మరణం కేసును సీబీఐ విచారించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గవర్నర్ ఢిల్లీ పర్యటన గురించి తనకు తెలియదని, తెలియాల్సిన అవసరం కూడా లేదన్నారు. అయితే, అవినీతి మంత్రిని సీఎం వెనకేసుకు రావడం శోచనీయమని విమర్శించారు. పార్లమెంట్‌కు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు అన్నాడీఎంకే సిద్ధంగా ఉన్నారు. అన్నాడీఎంకే బలం ఏమిటో తమ సభ్యత్వ నమోదు చాటిందని, ఇదే ఊపుతో రానున్న లోక్ సభ ఎన్నికలలో విజయ ఢంకా మోగించి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

వ్యవసాయాభివృద్ధికే తొలి ప్రాధాన్యం

"రాష్ట్రంలో ప్రస్తుతం రైతు పక్షపాత ప్రభుత్వం ఉంది.. అది అన్నదాత శ్రేయస్సే లక్ష్యంగా పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది" అని సీఎం ఎంకే స్టాలిన్ వ్యాఖ్యానించారు. అన్నదాతలపై భారం మోపి వారిని అష్టకష్టాలకు గురిచేస్తూ కేంద్రంలోని పాలకులు మాత్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చెన్నై నందంబాక్కం ట్రేడ్ సెంటర్ వేదికగా అగ్రి వర్తక ఉత్సవ్ –2023ని శనివారం ముఖ్యమంత్రి ప్రారంభించారు.

• డీఎంకే నేతృత్వంలో రైతు పక్షపాత ప్రభుత్వం
• బీజేపీ పాలకులు రైతు వ్యతిరేకులు
• సీఎం స్టాలిన్ వ్యాఖ్య
• నందంబాక్కంలో 'అగ్రి' ఉత్సవ్ ప్రారంభం
• రైతులు, ఉత్పత్తి దారులకు అవార్డులు ప్రదానం



అగ్రి ఉత్సవ్‌ను ప్రారంభిస్తున్న సీఎం స్టాలిన్

సాక్షి, చెన్నై: తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యం.. వ్యవసాయాభివృద్ధికే అని సీఎం స్టాలిన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ ఉత్పత్తిదారుల కార్పొరేషన్, వర్తక , వాణిజ్య సంస్థలు, ఎగుమతి రంగంలోని సంస్థలు, రైతు సంక్షేమార్థం సేవా రంగంలో ఉన్న వారిని ఏకం చేస్తూ నందంబాక్కం ట్రేడ్‌సెంటర్‌లో అగ్రి వర్తక ఉత్సవ్‌ను ఏర్పాటు చేశారు. రైతుల సంక్షేమం, వారి జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను ఇందులో ప్రత్యేకంగా వివరిస్తున్నారు. అలాగే, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తి సంస్థలకు అవకాశం కల్పించారు. ఈ వాణిజ్య ప్రదర్శనలో 176 స్టాల్స్‌ను కొలువు దీర్చారు. ఇందులో 86 స్టాల్స్‌లో 188 మంది రైతుల ఉత్పత్తులను, మరో 90 స్టాల్స్‌లలో వివిధ కంపెనీల ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచారు. ప్రధానంగా వీటిలో చిరు ధాన్యాలు, సంప్రదాయ వరి రకాలు, నూనె గింజలు, తాటి ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, కూరగాయలు, పండ్లు, పువ్వులు, ధాన్యాలలో విలువ ఆధారిత చిరు తిండ్లు, పలు రకాల ఆహార పదార్థాలను అందరూ వీక్షించే విధంగా ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను సీఎం ఎంకే స్టాలిన్ ప్రారంభించారు. అలాగే ఉత్తమ రైతులకు, రైతు సంక్షేమార్థం ఉత్తమ ఉత్పత్తులను అందిస్తున్న సంస్థలకు సీఎం స్టాలిన్ అవార్డులను ప్రదానం చేశారు. కడలూరు జిల్లా బన్రూటికి చెందిన రైతు రామకృష్ణన్‌కు రూ. 2 లక్షలు నగదు బహుమతితో ఉత్తమ అవార్డును ప్రదానం చేశారు. ఈ ఉత్సవ్‌లో వ్యవసాయం, వ్యవసాయ వ్యాపారంపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే సాయంత్రం రైతులతో కలిసి వివిధ సంస్థల సౌజన్యంతో సదస్సు జరిగింది. ఆదివారం దిగుబడి, ఎగుమతులు, మార్కెట్ అవకాశాలు, రైతు ఉత్పత్తుల కొనుగోలుదారులు, విక్రయ దారుల సమావేశాలు జరగనున్నాయి. 5 వేల మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈ ప్రారంభోత్సవ అనంతరం సీఎం స్టాలిన్ , మంత్రులు అన్బరసన్, పన్నీరు సెల్వం, రఘుపతిలతో కలిసి అన్ని స్టాల్స్‌ను సీఎం వీక్షించారు.

అద్భుత విజయాలు..

వివిధ కార్యాచరణ ప్రణాళికలు రైతు కోసం మరెన్నో ఉన్నాయని వివరిస్తూ, ఆహార ధాన్యల ఉత్పత్తిలో అద్భుతమైన విజయం సాధించామని ధీమా వ్యక్తం చేశారు. 120 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ఉత్పత్తి ప్రస్తుతం జరిగినట్టు పేర్కొన్నారు. ఇందులో సుమారు 79 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉత్పత్తి, 36 లక్షల మెట్రిక్ టన్నుల చిరు ధాన్యల ఉత్పత్తి , 5 లక్షల మెట్రిక్ టన్నుల పప్పుధాన్యాలు కూడా ఉత్పత్తి చేశామని వివరించారు. ఈ ఏడాది నిర్ణీత సమయంలో కావేరి డెల్టా రైతుల కోసం మేట్టూరు జలాశయం నుంచి నీటిని విడుదల చేయడమేకాకుండా, రూ. 61 కోట్లను కరువై ప్యాకేజీ సహాయాన్ని ప్రకటించామన్నారు. కావేరి డెల్టా రైతు సంక్షేమ, అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడు సహకారంగా ఉంటుందన్నారు. తమిళనాట వ్యవసాయ విప్లవాన్ని సృష్టిస్తున్న ఈ సమయంలో ఈ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసి మరింత పురోగతికి దోహదకరంగా చర్యలు తీసుకున్న వారిని ఈసందర్భంగా అభినందిస్తున్నట్టు సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం ఒక జీవన విధానం, సంస్కృతి అని, అయితే ఇంకా పూర్తిస్థాయిలో లాభదాయకమైన వ్యాపారంగా ఈ రంగం మారలేదని, ఆ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలపై మున్ముందు దృష్టి పెట్టనున్నట్టు వివరించారు. రైతు బజార్లతో పాటుగా దళారులతో సంబంధం లేకుండా రైతు ఉత్పత్తులు మార్కెట్లోకి చేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. రైతుల జీవితాల్లో వెలుగు నింపే విధంగా తమ ప్రభుత్వం ముందుకెళ్తుంటే, వాటికి అడ్డు పడే విధంగా కేంద్రంలోని బీజేపీ పాలకుల తీరు ఉన్నట్టు ధ్వజమెత్తారు. రైతులకు వ్యతిరేకంగా చట్టాలను తీసుకొస్తున్నారని మండి పడ్డారు. కచ్చితమైన వ్యవసాయ పద్ధతులు ప్రతి ఒక్కరూ పాటించాలని గుర్తు చేస్తూ, స్మార్ట్ ఫోన్ ఉపయోగించి పంట నీటిపారుదల వ్యవస్థను పర్యవేక్షించడం, డ్రోన్ల వాడకం గురించి గుర్తు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందింపుచ్చుకోవాలని పిలుపు నిచ్చారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 1.50 లక్షల మందిరైతులకు ఉచిత విద్యుత్ కనెక్షనుల ఇచ్చామని వివరించారు. ఇది రైతు ప్రభుత్వమని, రైతులకు అండగా ఎల్లప్పుడూ ఉంటామని స్పష్టం చేశారు.

రైతు శ్రేయస్సే ముఖ్యం

అవార్డుల ప్రదాన వేడుకలో సీఎం స్టాలిన్ ప్రసంగిస్తూ, రైతుల కోసం ఏర్పాటు చేసిన ఈ మేళా ఓ పండుగను తలపిస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల జీవనోపాధితో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతు శ్రేయస్సు తమకు ముఖ్యం అని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చినానంతరం గత రెండేళ్లుగా రైతు కంట ఆనందాన్ని చూస్తున్నామన్నారు. ఈ మేరకు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ, ప్రత్యేక బడ్జెట్ ద్వారా పారదర్శక పాలనను అందిస్తున్నామని వివరించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్య లక్ష్యంగా గ్రామ సమగ్ర వ్యవసాయ అభివృద్ధి పథకం, సీఎం వర్ష ఆధారిత పంట పొలాల అభివృద్ధి, నీటి ప్రాజెక్టుల ఆధునీకరణ, పచ్చదనం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు, అగ్రి టెక్నాలజీ, యువతను వ్యవసాయ పారిశ్రామిక రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడం వంటి కార్యక్రమాలు మరింత విస్తృతం చేయనున్నామని ప్రకటించారు.

క్లుప్తంగా

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

అన్నానగర్ : మనపారైలోని ఓ స్టూడియోలో రూ.8 లక్షల విలువైన కెమెరాలను దొంగిలించిన వ్యక్తిని పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేశారు. వివరాలు.. మనపారై తిరుచ్చి రోడ్డు రైల్వే బ్రిడ్జి కింది ప్రాంతంలో ఉన్న థియేటర్ సమీపంలో ఓ వ్యక్తి స్టూడియో నడుపుతున్నాడు. గత నెల 15న ఇతని స్టూడియోలో రూ.8 లక్షల విలువైన కెమెరాలు, లెన్సులు సహా పలు వస్తువులు చోరీకి గురయ్యాయి. ఫిర్యాదు మేరకు మనపారై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో శనివారం వేకువజామున పోలీసులు నోచిమేడు ప్రాంతంలో గస్తీ పనిలో నిమగ్నమయ్యారు. ఆ సమయంలో అటుగా వచ్చిన మధురై జిల్లా తిరుపరంగున్రం చంద్ర పాళయం ప్రాంతానికి చెందిన కాళిదాస్ (56)ని పట్టుకుని విచారించగా స్టూడియోలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్ట్ చేసి కెమెరాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా కాళిదాస్ పై ఇప్పటి వరకు 70 కేసులు నమోదైనట్లు సమాచారం.

రూ.79 లక్షల విలువైన బంగారం స్వాధీనం


విమానాశ్రయంలో అధికారులు సీజ్ చేసిన బంగారం

అన్నానగర్: తిరుచ్చి విమానాశ్రయంలో శుక్రవారం రాత్రి రూ.79 లక్షల విలువైన బంగారాని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు.. తిరుచ్చి విమానాశ్రయంలో సెంట్రల్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు శుక్రవారం రాత్రి మలేషియా రాజధాని కౌలాలంపూర్, సింగపూర్, దుబాయ్ నుంచి తిరుచ్చి ఎయిర్ పోర్టుకు వచ్చిన ప్రయాణికులను తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఎనిమిది మంది నుంచి రూ.79.12 లక్షల విలువైన 1,338 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ బంగారాన్ని తీసుకొచ్చిన వ్యక్తులు పెర్ఫ్యూమ్ బాటిళ్లలో, మహిళల హ్యాండ్ బ్యాగుల్లో దాచి ప్లేట్లు, కర్రల రూపంలో తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు కస్టమ్స్ అధికారులు విచారణ ప్రారంభించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా ఆడిపుర బ్రహ్మోత్సవాలు ప్రారంభం


ధ్వజారోహణం నిర్వహిస్తున్న శివాచార్యులు


పుష్పాలంకరణలో స్వామివారు, అమ్మవారు

వేలూరు: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయ ఆడి పుర బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం ధ్వజా రోహణంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం ఆడిపుర బ్రహ్మోత్సవాలవప పది రోజుల పాటు నిర్వహించి ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామివారిని వివిధ అంకరణ మధ్య మాడ వీధుల్లో ఊరేగిస్తారు. అందులో భాగంగా ఉదయం 5.30 గంటలకు ఆలయాన్ని తెరిచి అరుణాచలేశ్వర స్వామి, ఉన్నామలై అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆరాధనలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అమ్మన్ సన్నిధిలో ఉన్న వెండి ధ్వజ స్తంభానికి ప్రత్యేక పూజలు చేపట్టి శివాచార్యుల ప్రత్యేక పూజల నడుమ ధ్వజారోహణం చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు భక్తులు కలుసుకొని అరుణాచలేశ్వరునికి హరోంహరా అంటూ నామస్మరణం చేసుకొని దర్శనం చేసుకున్నారు. అనంతరం పరాశక్తి అమ్మవారికి, వినాయకునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి అలంకరణలు చేసి మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ బ్రహ్మోత్సవాలు పది రోజుల పాటు ఈనెల 17వ తేదీ వరకు జరగనున్నాయి. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామి వారు వివిధ వాహనాల్లో భక్తులకు దర్శమివ్వనున్నారు. 17వ తేదీన సాయంత్రం ఆలయ వనగాప్పు మండపంలో పరాశక్తి అమ్మవారికి అభిషేకం, గాజులు వేసే ఉత్సవం నిర్వహించి అమ్మవారిని మాడ వీధుల్లో ఊరేగించనున్నారు. అదే రోజు రాత్రి 12 గంటలకు వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

విద్యాభివృద్ధికి ప్రాధాన్యం


కొనవట్టంలో ఉర్దూ పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కార్తికేయన్, మేయర్ సుజాత

వేలూరు: డీఎంకే ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కార్తికేయన్ అన్నారు. వేలూరు కార్పొరేషన్ పరిధిలోని కొనవట్టం 32వ వార్డులో రూ. 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఉర్దూ పాఠశాల భవనాన్ని కార్పొరేటర్ సజిత అధ్యక్షతన ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలూరు కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా వార్డు కార్పొరేటర్‌లు, ప్రజాప్రతినిధులు సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ ప్రాంతంలో తాగునీటి సమస్య అధికంగా ఉండటంతో ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 11.70 లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేసి ప్రజలకు పరిశుభ్రమైన నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మేయర్ సుజాత, కార్పొరేషన్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

4 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

అన్నానగర్: కృష్ణగిరి సమీపంలో శనివారం మినీ లారీలో అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించిన 4 టన్నుల రేషన్ బియ్యాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణగిరి ఫుడ్ స్మగ్లింగ్ విభాగం ఫ్లయింగ్ స్క్వాడ్ తహసీల్దార్ ఇళంగో నేతత్వంలోని దేవదాయ శాఖ అధికారులు కృష్ణగిరి-మహారాజాకడై రహదారిపై శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. అటుగా వస్తున్న మినీ లారీని నిలపగా డ్రైవర్ వాహనాన్ని ఆపి పారిపోయాడు. మినీ లారీలో చూడగా 50 కిలోల 80 బస్తాల్లో 4000 కిలోల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు తేలింది. బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆహార అక్రమ రవాణా నిరోధక విభాగం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతుల అర్ధనగ్న నిరసన


నిరసన తెలుపుతున్న రైతులు

అన్నానగర్: కల్లిమందయం సమీపంలో శనివారం రైతులు అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. దిండుగల్ కల్లిమందయం సమీపంలోని తుంబిచ్చిపాళయంలో తమిళనాడు రైతు రక్షణ సంఘం తరఫున రైతులు శనివారం అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. దీనికి జిల్లా కోఆర్డినేటర్ వడివేలు అధ్యక్షత వహించి మాట్లాడారు. యూనియన్ బాధ్యులు గోపాలసామి, కుమార్, సెల్వరాజ్ నాయకత్వం వహించారు. వారు మాట్లాడుతూ కన్వాలి దుంప విత్తనాలు కిలోకు కనీస ధర రూ.3 వేలు నిర్ణయించాలని, కొబ్బరి, తాటి పొట్టు విక్రయానికి అనుమతి ఇవాలని డిమాండ్ చేశారు. కొబ్బరి, వేరుశనగ, నెయ్యి వంటి నూనె రకాలను ప్రభుత్వమే రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసి రేషన్ దుకాణాల్లో సబ్సిడీ ధరలకు విక్రయించాలని కోరారు. ఉపాధి హామీలో 100 రోజుల పనిదినాలను వ్యవసాయ పనులకు వినియోగించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర న్యాయ అవగాహన కార్యదర్శి సతీష్ కుమార్, తిరుపూర్ జిల్లా సంస్థాగత కార్యదర్శి బాలు, తిరుపూర్ అసెంబ్లీ స్పీకర్ లింగుసామి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికి ఫార్మా హబ్‌గా భారత్



స్కూల్ ఆఫ్ ఫార్మసీ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ రవిచంద్రన్ తదితరులు

కొరుక్కుపేట: ప్రపంచానికి ఫార్మా హబ్‌గా భారత్ అవతరించిందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నిపెర్) డైరెక్టర్ డాక్టర్ బి. రవిచంద్రన్ తెలిపారు. చెన్నై పడూర్ లోని హిందూస్తాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హిట్స్)లో స్కూల్ ఆఫ్ ఫార్మసీని ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.వి. రవిచంద్రన్, గౌరవ అతిథిగా పాల్గొన్న జోగో హెల్త్ జనరల్ మేనేజర్ చార్లెస్ జేసుదాసన్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హిట్స్ చాన్స్‌లర్ డా.ఆనంద్ జాకబ్ వర్గీస్ అధ్యక్షత వహించిన మాట్లాడుతూ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ)చే ఆమోదించబడిన బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ అయిన స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ అనేది 4 సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ అని ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన డా. వి. రవిచంద్రన్ ప్రేక్షకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచానికి ఫార్మా హబ్‌గా ఉన్నందున ఇది ఎంత సముచితమైన కోర్సు అని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో భారతదేశం అన్ని దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, హెల్త్‌కేర్‌లో టెక్నాలజీ మరిన్ని పరిశోధనల ఆవశ్యకతను వివరించారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ


అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న సిబ్బంది

వేలూరు: మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి శతజయంతి వేడుకలు సందర్భంగా అన్ని శాఖల అధికారులు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని కలెక్టర్ కుమరవేల్ పాండియన్ అధికారులను ఆదేశించారు. దీంతో వేలూరు రీజినల్ పరిధిలోని అటవీ ప్రాంతాల్లో సుమారు 5 లక్షల మొక్కలు నాటేందుకు అటవీశాఖ నిర్ణయించింది. దీంతో శనివారం ఉదయం అటవీశాఖ ఆధ్వర్యంలో గుడియాత్తం, ఒడుగత్తూరు వంటి ప్రాంతాల్లో అటవీ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఫారెస్ట్ అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మణివన్నన్ అధ్యక్షతన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. జిల్లాలోని అన్ని స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులతో కలిసి అటవీ ప్రాంతాల్లోనూ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున మొక్కలను అధికంగా నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. వీటిలో ఫారెస్ట్ అధికారులు కుమార్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరివేసుకుని అన్నదాత ఆత్మహత్య

అన్నానగర్: సూలగిరి సమీపంలో శనివారం కడుపు నొప్పి తట్టుకోలేక ఓ రైతు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు.. సూలగిరి తాలూకాలోని కరుపాలకు చెందిన అంజి (37) కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. దీని కోసం వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో జీవితం పై విరక్తి చెంది అంజి శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సూళగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోలీవుడ్ టాక్స్

అందులో ఏమాత్రం నిజం లేదు


నటి కృతిశెట్టి

తమిళసినిమా: టాలీవుడ్‌లో క్రేజీ నటిగా ఎదిగిన నటి కృతిశెట్టి. చాలా తక్కువ కాలంలోనే ఎక్కువ పేరు తెచ్చుకుంది. అలా వచ్చిన అవకాశాలన్నీ ఒప్పేసుకుంటూ నటిస్తూ దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి అన్న పాలసీని అనుసరిస్తోంది. ఇది ఈ తరం నటీమణులు అనుసరిస్తున్న విధానమే అయినా కొన్ని అనూహ్య అపజయాల కారణంగా అవకాశాలు వెనకడుగు వేస్తున్నాయి. ఇంకా చెప్పాలంటే ఇంతకుముందు చేతి నిండా చిత్రాలతో బిజీగా వున్న కృతి శెట్టి ఇప్పుడు ఒక్కో భాషలో ఒక్కో చిత్రం మాత్రమే చేతిలో ఉంది. అయితే గుడ్డిలో మెల్ల అన్నట్టు ఈ అమ్మడు మాలీవుడ్‌లోనూ ఎంట్రీ ఇచ్చింది. అక్కడ అజయంటే రన్డమ్ మోశనం అనే చారిత్రాత్మక కథా చిత్రంలో నటిస్తోంది. ఇక తమిళంలో ఇంతకు ముందు నటించిన ది వారియర్, కస్టడీ చిత్రాలు నిరాశపరిచాయి. ప్రస్తుతం జయం రవి సరసన నటిస్తున్న జీనీ చిత్రం ఇటీవలే ప్రారంభమైంది. ఇలా అవకాశాలు తగ్గినా కృతిశెట్టిపై వార్తలు మాత్రం వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఒక ప్రముఖ నటుడి వారసుడు ఈమెను తన ఆధీనంలో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నాడనివార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దీనిపై నటి కృతి శెట్టి సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ అలాంటి ప్రచారం తన చెవికి చేరిందని, అయితే అదే సమసిపోతుందిలే అని మొదట తాను భావించానని పేర్కొంది. కానీ అది ఇంతగా విశ్వరూపం దాల్చడంతో ఇకనైనా ఫుల్ స్టాప్ పెట్టాలని ఈ ట్వీట్‌ను పొందుపరుస్తున్నానని చెప్పింది. తనపై జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, ఎవరో కావాలని కల్పించిన కట్టుకథ అని స్పష్టం చేశారు.

అన్నై ఒరు ఆలయం తరహాలో..!


పోయ్ వా యానై కుట్టి యే పోయ్ వా చిత్రంలోని సన్నివేశం

తమిళసినిమా: గతంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన చిత్రం అన్నై ఒరు ఆలయం తరహాలో తాజాగా రూపొందుతున్న చిత్రం పోయ్ వా యానై కుట్టియే పోయ్ వా.. ఏ2పీ2 ప్రొడక్షన్స్ తమిళం, తెలుగు భాషల్లో నిర్మిస్తున్న చిత్రం ఇది. దివంగత నటుడు మనోబాల బాహుబలి ప్రభాకర్, కోదండం, ఆజాద్, ధనరాజ్, రఘుబాబు తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో రెండు ఏనుగులు ముఖ్య పాత్రలో నటిస్తున్నాయి. ఈ చిత్రానికి కేఎస్ నాయక్ దర్శకత్వం వహిస్తున్నారు. చిత్ర కథను ఆయన తెలుపుతూ కొందరికి గుప్త నిధులకు సంబంధించిన మ్యాప్ దొరుకుతుందన్నారు. దాని గురించి ఒక పురాతన పరిశోధకుడిని అడగ్గా ఒక ఏనుగును బలిస్తేనే మీకు గుప్త నిధులు లభిస్తాని ఆయన చెబుతాడన్నారు. ఈ క్రమంలో వారు వారు ఆ గుప్త నిధులను పొందగలిగారా? లేదా అన్నదే చిత్ర కథ అని చెప్పారు. ఇది కుటుంబ సమేతంగా చూసి ఆనందించే వినోజభరిత కథా చిత్రంగా ఉంటుందని చెప్పారు. ఇందులో ఎలాంటి గ్రాఫిక్స్ ఉపయోగించకుండా షిమోగా అడవుల్లో అటవీ అధికారుల అనుమతి పొంది రెండు ఏనుగులను నటింపజేసినట్లు చెప్పారు. ఇందులో అటవీ అధికారిగా నటుడు మనోబాల చాలా చక్కగా నటించారని, చిత్ర ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం వివరాల గురించి త్వరలోనే వెల్లడించనున్నట్లు తెలిపారు.


ఆదితి శంకర్

ఈ పుట్టిన రోజు

ఎంతో స్పెషల్

తమిళసినిమా: ప్రముఖ దర్శకుడు శంకర్ వారసురాలు ఆదితి శంకర్. ఈమె చదివింది వైద్య విద్య. రాణిస్తోంది సినీ రంగం. మధ్యలో సంగీతంలో కూడా శిక్షణ తీసుకున్నారు. ఈమెలోని గాయని చలాకీ తనానికే బ్రాండ్ అంబాసిడర్ అని చెప్పొచ్చు. నటనపై ఆసక్తితో హీరోయిన్‌గా మారి తొలి చిత్రం విరుమాన్‌లో గ్రామీణ యువతిగా జీవించారు. మలి చిత్రం మావీరన్. ఇందులో పాత్రికేయురాలిగా నటించారు. శివకార్తికేయన్ కథానాయకుడు. జాతీయ ఉత్తమ అవార్డు దర్శకుడు అశ్విన్ మడోనా దర్శకుడు. చిత్రం ఈ నెల 14వ తేదీన తెరపైకి రానుంది. ఇది మహావీరుడు పేరుతో తెలుగులోనూ విడుదల కానుంది. అలా రెండవ చిత్రంతోనే ఆదితి శంకర్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతున్నారు. కాగా ఈ బ్యూటీ ఈ నెల 6వ తేదీన తన 26వ పుట్టిన రోజును ప్రత్యేకంగా జరుపుకున్నారు. ఆ ఫొటోలను తాజాగా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. అందులో ఇది తనకు ప్రత్యేక పుట్టిన రోజు అని పేర్కొన్నారు. ఆ ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అదేవిధంగా మావీరన్ చిత్రంలో ఆదితి శంకర్ పాడిన వణ్ణయారుపేట అనే పాట నెట్టింట్లో ట్రెండింగ్‌గా మారింది.

నీతి కోసం పోరాడే కథాంశంతో అనీత


అనీత చిత్ర యూనిట్

తమిళసినిమా: దర్శకుడు వసంతబాలన్‌కు చిత్ర పరిశ్రమలో ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈయన గతంలో జాతీయ ఉత్తమ దర్శకుడి అవార్డు గ్రహీత అన్నది గమనార్హం. దర్శకుడు శంకర్ శిష్యుడైన ఈయన జెంటిల్మెన్ సహా పలు చిత్రాలకు పని చేశారు. వెయిల్ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఆ తరువాత అంగాడి తెరు వంటి పలు వైవిధ్యభరిత కథా చిత్రాలను తెరకెక్కించారు. తాజాగా నిర్మాతగా మారి స్వీయ దర్శకత్వంలో అర్బన్ బాయ్స్ స్టూడియోస్ పతాకంపై కృష్ణకుమార్, మురుగన్ జ్ఞానవేల్, వరదరాజన్ మాణిక్యంతో కలిసి నిర్మించిన చిత్రం అనీత. దర్శకుడు శంకర్ యస్ పిక్చర్స్ సంస్థ సమర్పణలో రూపొందిన ఈ చిత్రంలోఅర్జున్‌దాస్, దుషారా విజయన్ హీరో హీరోయిన్లుగా, వనిత విజయకుమార్ కీలక పాత్ర పోషించారు. జీవీ ప్రకాష్‌కుమార్‌సంగీతాన్ని అందించిన ఈ చిత్రం నిర్మాణ కార్యక్రమాలను పూర్తి చేసకుని ఈ నెల 21వ తేదీన తెరపైకి రావడానికి ముస్తాబవుతోంది. కాగా దీని తమిళనాడు విడుదల హక్కులను ఎలిమ పిక్చర్స్ సంస్థ అధినేత ఎం.ఎతిల్ రాజ్ పొందారు. ఈ సందర్భంగా నటుడు అర్జున్ దాస్ మాట్లాడుతూ తాను నటించాలని కలలు కనే దర్శకులలో వసంతబాలన్ ఒకరన్నారు. ఈ చిత్రంలో నటించడానికి ఆయన ఫోన్ చేసినప్పుడు ఏదో ఒక విలన్ పాత్రకు అయి వుంటుందిలే అని భావించానన్నారు. అయితే ఆయన కథానాయకుడు పాత్ర అని చెప్పగానే సంతోషం కలిగిందన్నారు. అనీత చిత్రం తన సినీ కెరీర్‌లో చాలా ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. దర్శకుడు వసంతబాలన్ మాట్లాడుతూ ఇది సమాజంలో నీతి కోసం పోరాడే కథా చిత్రం అని పేర్కొన్నారు. చిన్న చిత్రంగా 30 రోజుల్లో షూటింగ్ పూర్తి చేయాలనిఅయితే 89 రోజుల్లో షూటింగ్‌తో భారీ చిత్రంగా రూపొందిందని చెప్పారు. అనుకున్న దానికంటే బడ్జెట్ పెరిగిన నిర్మాతలైన తన మిత్రులు ఎక్కడా రాజీ పడవద్దని చెప్పారని వెల్లడించారు.

సత్తాచాటుతున్న వినోద్ రత్తినసామి



తమిళసినిమా: సినిమాకు దర్శకుడు, ఛాయాగ్రాహకుడు రెండు కళ్లలాంటి వారు. దర్శకుడు విజన్‌ను తన కెమెరా ద్వారా తెరపై ఆవిష్కరించేది ఛాయాగ్రాహకుడే. వీరిద్దరి మధ్య ఎంత అవగాహన ఉంటే ఆ చిత్రం అంత బాగా వస్తుంది. యువ ఛాయాగ్రాహకుడు వినోద్ రత్తినసామి ఇప్పుడు సక్సెస్‌ఫుల్ బాటలో పయనిస్తున్నారు. ఈయన తనదైన సక్సెస్‌ఫుల్ ఫార్ములాతో పలు చిత్రాల విజయాల్లో భాగం పంచుకున్న ప్రముఖ ఛాయాగ్రాహకుడు ఆర్‌డీ రాజశేఖర్ శిష్యుడు. ఆయన వద్ద పలు చిత్రాలకు పని చేసిన వినోద్ రతర్తిన సామి ఇప్పుడు గురువు పేరు కాపాడుతున్నారు. ఈయన కోలీవుడ్‌లో తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుకుంటున్నారు. నెడునల్వాడై, ఎంజీఆర్ మగన్, ఆలంబన వంటి పలు చిత్రాలకు ఛాయాగ్రహణం అందుకున్నారు. ముఖ్యంగా నెడునల్వాడై చిత్రం పలు అవార్డులను పొందడంలో ఛాయాగ్రాహకుడిగా ఈయన పాత్ర చాలా ఉంది. ఈయన ఛాయాగ్రహణం అందించిన బంపర్ చిత్రం ఇటీవల విడుదలై ప్రేక్షకుల నుంచి ప్రశంసలను అందుకుంటోంది. ముఖ్యంగా చిత్రానికి ఛాయాగ్రహణం పక్కబలం అనే అభినందనలు వస్తుండడంపై వినోద్ రత్తినసామి సంతోషం వ్యక్తం చేశారు.

క్లుప్తంగా

బైకు ప్రమాదంలో ఇద్దరి మృతి



ఘటనా స్థలంలో విచారణ చేస్తున్న పోలీసులు

అన్నానగర్: మదురైలోని నాథమ్ ఫ్లైఓవర్‌పై శుక్రవారం రాత్రి జరిగిన బైక్ ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. మదురై తాళ్లకుళం వైపు శుక్రవారం రాత్రి ఇద్దరు యువకులు బైకులో అతి వేగంతో వస్తున్నారు. పీడీఆర్ విగ్రహం వద్ద ఉన్న వంక మలుపులో అదుపు తప్పి బ్రిడ్జి పక్క గోడను ఢీకొన్నారు. తీవ్రంగా గాయపడి ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఆ సమయంలో వాహనాన్ని తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను మదురై ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తాళ్లకుళం ప్రమాద దర్యాప్తు విభాగం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బైకు నడుపుతున్న వ్యక్తి బేతానియాపురానికి చెందిన శ్రీనివాస బాబు (23) అని, వెనుక కూర్చున్న వ్యక్తి ఉత్తర మాసివీధికి చెందిన ఐటీ ఉద్యోగి ఆనందకృష్ణన్ (23) అని తేలింది. స్నేహితులైన వీరు అళఘర్ ఆలయ సమీపంలోని స్నేహితుని తోటకి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు విచారణలో తేలింది.

ఊపిరాడక మగబిడ్డ మృతి

అన్నానగర్: పాలమేడు సమీపంలో శుక్రవారం తల్లి పాలిస్తుండగా ఊపిరాడక 5 నెలల మగబిడ్డ మృతి చెందాడు. మదురై జిల్లా పాలమేడు సమీపంలోని వి.పుత్తూరు ప్రాంతానికి చెందిన పళని యాండి, రంజిత దంపతులకు కుమార్తు, కొడుకు అఖిలేష్ (5 నెలలు) ఉన్నారు. పళనియాండి మదురైలోని ఓ దుకాణంలో పని చేసేవాడు. శుక్రవారం పనికి వెళ్లాడు. రంజిత ఇంట్లో పిల్లలను చూసుకుంటోంది. అఖిలేష్ ఏడుస్తుండడంతో పాలు ఇచ్చేందుకు ప్రయత్నించింది. ఆ సమయంలో ఊపిరాడక బాలుడు స్పృహతప్పి పడిపోయాడు. భయపడిన రంజిత వెంటనే చిన్నారిని పాలమేడు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లింది. అక్కడ చిన్నారి చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. ఆమె అక్కడి నుంచి మదురై రాజాజీ ప్రభుత్వాసుపత్రికి వెళ్లింది. అక్కడి వైద్యులు కూడా చిన్నారి మృతిచెందినట్టు నిర్ధారించడంతో కన్నీరుమున్నీరైంది. పాలమేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ఐస్ వ్యాపారి హత్య

తిరువొత్తియూరు: తిరుచ్చిలో జరిగిన ఐస్ వ్యాపారి హత్య కేసులో పోలీసులు విచారణ చేస్తున్నారు. తిరుచ్చి జిల్లా మానప్పారై కరుంబులిప్పట్టికి చెందిన కుప్పు సామి (55) ఐస్ వ్యాపారి. శనివారం ఉదయం భార్య, కుమారుడు గోపి(25) కలిసి ద్విచక్ర వాహనంలో మనప్పారైకి వెళ్తున్నారు. కాలింగపట్టి జంక్షన్ రోడ్డులో ద్విచక్ర వాహనాలపై వచ్చిన ఆరుగురు వారిని అడ్డగించి కొడవళ్లతో దాడి చేశారు.కుప్పుసామి భార్య కేకలు వేయడంతో వారు పారిపోయారు. కుప్పుసామి అక్కడికక్కడే మృతి చెందాడు. అతని కుమారుడు గోపి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న మనప్పారై పోలీసులు అక్కడికి చేరుకుని గోపీని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుప్పుస్వామి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తీసుకెళ్లారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

యువతి ఆత్మహత్య

అన్నానగర్: నైజీరియాకు చెందిన వ్యక్తి బెదిరింపులతో శనివారం చెన్నైలో యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. చెన్నై నమ్మాళ్వార్ పేటై ఒట్టేరికి చెందిన అశ్విని (20) బ్యూటీ పార్లర్‌లో పని చేసేది. కొన్ని నెలల క్రితం లండన్‌లో ఉద్యోగం చేస్తున్నానని ఒక వ్యక్తి పరిచయమయ్యాడు. కొన్ని నెలల తర్వాత ఇష్టపడుతున్నానని, తమిళనాడు వచ్చిన తర్వాత పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించాడు. ఆమె తన కుటుంబ పరిస్థితులకు అతను సరికాడని భావించి దూరంగా ఉండడం ప్రారంభించింది. ఆ వ్యక్తి ఆమెను వాట్సాప్‌లో వేధిస్తూనే ఉన్నాడు. 15 వేల డాలర్లు బహుమతిగా పంపానని, పార్శిల్ చెన్నైలోని కస్టమ్స్ కార్యాలయంలో ఉందని చెప్పాడు. రూ.45 వేలు చెల్లిస్తే, పార్శిల్ మీ ఇంటికి డెలివరీ చేస్తారని, లేకపోవతే అధికారులు అరెస్టు చేస్తారని బెదిరించాడు. అలా రూ.35 వేలు స్వాహా చేశాడు. దీంతో మనస్తాపానికి గురైన ఆ యువతి శనివారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. యువతి సెల్‌ఫోన్‌ను పోలీసులు పరిశీలించగా ఢిల్లీ నుంచి పని చేసే నైజీరియాకు చెందిన యాక్టివ్ ఫ్రాడ్ ముఠా చేసే మోసం వల్ల ఆమె ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని చుక్కల జింకలు మృతి



అన్నానగర్ : మానమదురై సమీపంలో శనివారం రైలు ఢీకొని 2 చుక్కల జింకలు మృతి చెందాయి. శివగంగై జిల్లా మానమదురై సమీపంలోని అటవీ ప్రాంతాల్లో చుక్కల జింకలు ఉన్నాయి. ఇవి ఆహారం, నీటి కోసం అప్పుడప్పుడు అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న గ్రామాల్లోకి వస్తున్నాయి. వాటిపై వీధికుక్కలు దాడి చేయడంతో మృతిచెందుతున్నాయి. శుక్రవారం రెండు చుక్కల జింకలు మానమదురై సమీపంలోని రైల్వే ట్రాక్ దాటేందుకు ప్రయత్నించాయి. అప్పుడు కన్యాకుమారి నుంచి రామేశ్వరం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో మృతిచెందాయి. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకుని జింకల కళేబరాలను స్వాధీనం చేసుకున్నారు. వైద్యులు పరీక్షించి అక్కడే పాతిపెట్టారు.

భద్రతా ఉద్యోగి వాంగ్మూలంతో ఎఫ్‌ఐఆర్

- డీఐజీ విజయకుమార్ మృతిపై విచారణ ముమ్మరం
- కాల్ రికార్డులపై దృష్టి
- ఆత్మహత్యకు ముందు రోజే నిర్ణయం?



డీఐజీ విజయకుమార్ (ఫైల్)

సాక్షి, చెన్నై: తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న కోయంబత్తూరు రేంజ్ డీఐజీ సి.విజయకుమార్ మరణంపై పోలీసులు విచారణ మొదలెట్టారు. డీఐజీ భద్రతా ఉద్యోగి రవిచంద్రన్ ఇచ్చిన లిఖిత పూర్వక వాంగ్మూలం ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. డీఐజీ సెల్ కాల్ రికార్డులపై దృష్టి పెట్టారు. వివరాలు..కోయంబత్తూరు డీఐజీ విజయకుమార్ మరణం పోలీసు యంత్రాంగాన్ని కలవరంలో పడేసిన విషయం తెలిసిందే. ఆయన ఓసీడీ అనే తీవ్ర మానసిక ఒత్తిడి సమస్యతో బాధ పడతూ రావడం వల్లే ఈ చర్యకు పాల్పడినట్టు విచారణలో తేలింది. ఈ ఆత్మహత్య కేసులో కోయంబత్తూరు రామనాథపురం స్టేషన్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. డీఐజీ భద్రతా ఉద్యోగి రవిచంద్రన్ రామనాథపురం స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సెంథిల్ కుమార్‌కు లిఖిత పూర్వకంగా వాంగ్మూలం ఇచ్చారు. దీని ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

నేపథ్యం ఇదీ..

లిఖిత పూర్వక వాంగూలంలోని వివరాల మేరకు... ''ఈరోడ్ సాయుద బలగాల విభాగంలో గ్రేడ్ -1 కానిస్టేబుల్‌గా రవిచంద్రన్ 2011లో చేరాడు. 2016 నుంచి కోయంబత్తూరు డీఐజీ ప్రత్యేక భద్రతా ఉద్యోగిగా విధుల్లో ఉన్నారు. ఈయన వద్ద 9ఎంఎం పిస్టోల్ ఉంది. గురువారం సాయంత్రం కుటుంబంతో సహా డీఐజీ విజయకుమార్ బయటకు వెళ్లి రాత్రి 9 గంటలకు క్యాంప్‌కు వచ్చారు. డీఐజీగా కోయంబత్తూరుకు వచ్చినప్పటి నుంచి విజయకుమార్ సరిగ్గా నిద్ర రావడం లేదని పేర్కొంటూ, మాత్రలు వాడే వారని వివరించారు. సంఘటన జరిగిన శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో తనకు కేటాయించిన గదిలో రవిచంద్రన్ ఉండగా, ఆరున్నర గంటల సమయంలో డీఐజీ అక్కడికి వచ్చారు. పని వాడు రవి వర్మను పాలు అడగ్గా, తీసుకొచ్చి ఇచ్చాడు. పాలు తాగిన అనంతరం తన గదిలో ఉన్న పిస్టల్ తీసుకుని ఎలా ఉపయోగించాలో అంటూ దానిని బయటకు తీసుకెళ్లారు. తాను టీ షర్ట్ వేసుకుని బయటకు వచ్చేలోపు తుపాకీ శబ్దం వచ్చింది. తనతో పాటు గదిలో ఉన్న డ్రైవర్ అన్బళగన్ పరుగులు తీశాం. అయ్యగారు రక్తపు మడుగులో పడి ఉండడంతో కేకలతో మేడంకు సమాచారం ఇచ్చాం. తక్షణం బొలేరో వాహనంలో ఆస్పత్రికి తీసుకెళ్లాం. తనతో పాటు క్యాంప్‌లో ఉన్న కానిస్టేబుల్ శ్రీనాథ్ కూడా ఆస్పత్రికి వచ్చాడు. మార్గమధ్యంలో ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాం. ఆస్పత్రికి తీసుకెళ్లగా అయ్యగారు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు..'' అని తన వాంగ్మూలంలో రవిచంద్రన్ పేర్కొన్నాడు. దీని ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అలాగే డీఐజీ సెల్ కాల్ లిస్టు ఆధారంగా కూడా విచారణ జరుగుతోంది. ముందు రోజే పిస్టల్ గురించి డీఐజీ పోలీసుల వద్ద వాకబు చేసి ఉండడాన్ని బట్టి చూస్తే, ఆయన ఆత్మహత్య చేసుకోవాలనే నిర్ణయంతో ఉన్నట్టుగా స్పష్టం అవుతోంది. అలాగే, తనకు ఉన్న ఓసీడీ మానసిక ఒత్తిడికి పలువురు డాక్టర్లను సంప్రదించి ఉండడం వెలుగు చూసింది. ఆన్‌లైన్‌లోనూ పదే పదే ఆయుర్వేద మందుల వాడకం గురించి ఆరా తీసి ఉండడం గమనార్హం. అలాగే తన మిత్రుడితో కలిసి అనైకట్టు(స్వగ్రామం)కు వెళ్లడానికి నిర్ణయం కూడా తీసుకుని ఉన్నట్టు తెలిసింది. డీఐజీ ఆత్మహత్య నేపథ్యంలో పోలీసు శాఖలో మానసిక ఒత్తిడికి గురై ఉన్న పోలీసులు, అధికారుల జాబితా సిద్ధం చేసి, వారికి కౌన్సెలింగ్ ఇవ్వడానికి డీజీపీ శంకర్‌జివ్వాల్ ఆదేశాలు ఇచ్చారు. దీంతో జిల్లాల వారీగా వివరాల సేకరణ జరుగుతోంది.

ప్రతి ఒక్కరికీ ఉన్నత విద్య



విద్యార్థులకు బుక్‌లెట్ అందజేస్తున్న కలెక్టర్ ఆల్బీజాన్ వర్గీస్

తిరుత్తణి: ప్రతి ఒక్కరికీ ఉన్నత విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తిరువళ్లూరు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆల్బీజాన్ వర్గీస్ పేర్కొన్నారు. తిరుత్తణి శివారు చెన్నై జాతీయ రోడ్డులో దళపతి వినాయకం మహిళల డిగ్రీ కళాశాలలో శనివారం నాన్ ముదల్ వన్ పడి పథకం కింద విద్యార్థులకు అవగాహన శిబిరం నిర్వహించారు. వివిధ శాఖలు, కళాశాలలు ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో చదువు మానేసిన విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలన్న సంకల్పంతో నాన్ ముదల్‌వన్ పథకాన్ని ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ఆసక్తి వున్న విద్యార్థులకు డిగ్రీ చదువుకునేందుకు రుణాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఉన్నత విద్యకు సంబంధించి బుక్‌లెట్లు అందజేశారు. జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారి సరస్వతి, దళపతి వినాయకం మహిళల డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బాలాజీ పాల్గొన్నారు.

పల్లవుల శాసనాలు, రాతి ఫలకం లభ్యం



లభ్యమైన రాతి ఫలకం

అన్నానగర్ : కండాచీపురం సమీపంలో శనివారం పల్లవుల శాసనాలు, రాతి ఫలకాన్ని గుర్తించారు. తిరువణ్ణామలై జిల్లా చరిత్రకారుడు తిరువమాత్తూరు శరవణకుమార్ అందించిన సమాచారం మేరకు చరిత్రకారులు బాలమురుగన్, పళనిసామి, తాండరంపట్టు శ్రీధర్, చిరింగూర్ రాజా కండాచీపురం పక్కనే ఉన్న నల్లపాళయం గ్రామం వాయువ్య భాగంలో పశ్చిమాభిముఖంగా ఉన్న రాతి ఫలకంను శుక్రవారం పరిశీలించారు. రాతి ఫలకం పైభాగంలో 3 లైన్లలో పల్లవుల శాసనం ఉంది. దిగువ భాగంలో కుడిచేతిలో పొట్టి కత్తి, ఎడమచేతిలో విల్లు పట్టుకున్న యోధుడి బొమ్మ ఉంది. ఈ యోధుని కుడి కాలు దగ్గర ఒక స్త్రీ బొమ్మ కూడా కనిపిస్తుంది. 7వ శతాబ్దానికి చెందిన ఈ రాతి ఫలకం సుమారు 1,300 సంవత్సరాల క్రితం ఇక్కడ జరిగిన యుద్ధంలో మరణించిన ఒక యోధుని జ్ఞాపకార్థం నాటినట్లు తెలుస్తోంది. తమిళనాడు ప్రభుత్వం ఈ శాసనాలు, రాతి ఫలకాన్ని రక్షించి డాక్యుమెంట్ చేయాలని స్థానిక చరిత్రకారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నేత్రదానం అందరి సామాజిక బాధ్యత



గవర్నర్ ఇలా గణేశన్‌ను సత్కరిస్తున్న డాక్టర్ అమర్ అగర్వాల్ తదితరులు

కొరుక్కుపేట: నేత్రదానం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని నాగాలాండ్ రాష్ట్ర గవర్నర్ ఇలా గణేశన్ అన్నారు. నేత్రదానానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చెన్నైలోని ఓ హోటల్‌లో శనివారం ఇంట్రాకోక్యులర్ ఇంప్లాంట్, రిఫ్రాక్టివ్ సర్జరీ కన్వెన్షన్‌ను (ఐఆర్ ఎస్ఐ 2023) 38వ సదస్సును ఇలా గణేశన్ జ్యోతి ప్రారంభించారు. ఇందులో సుమారు నాలుగు వేల మందికి పైగా జాతీయ, అంతర్జాతీయ వైద్య నిపుణులు, ప్రతినిధులు పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో కంటి శుక్లం శస్త్ర చికిత్సపై అవగాహన కల్పించనున్నారు. డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్ చైర్మన్, ఐఐఆర్ఎస్ఐ సెక్రటరీ జనరల్ ప్రొఫెసర్ అమర్ అగర్వాల్, ఐఐఆర్ ఎస్ఐ సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ మహిపాల్ ఎస్ సచ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు. ఇలా గణేషన్ మాట్లాడుతూ దేశంలో 12 మిలియన్ల మంది అంధులు ఉన్నట్లు పేర్కొన్నారు. అంధత్వ నివారణకు తీవ్ర కృషి చేస్తున్న అమర్ అగర్వాల్‌ను అభినందించారు. అంతర్జాతీయ వైద్య ప్రతినిధులు డాక్టర్ దాలియా సేద్, జెన్నిఫర్ రోజ్, జాతీయ ప్రతినిధులు డాక్టర్ ఆరతి నంగియా తదితరులు ఇలా గణేషన్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.

బాలికపై లైంగిక దాడికి యత్నం

- ఆర్మీ జవాను అరెస్టు

కొరుక్కుపేట: అరుప్పుక్కోట్టై సమీపంలో అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న బాలికపై లైంగిక దాడికి యత్నించిన ఆర్మీ జవానును పోలీసులు అరెస్టు చేశారు. విరుదునగర్ జిల్లా అరుప్పుక్కో సమీపంలోని కల్కురిచి గ్రామంలోని నరిక్కుడి ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ ఉంటున్నాడు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె 5వ తరగతి చదువుతోంది. గత 1వ తేదీ అర్ధరాత్రి బాలిక భయంతో కేకలు వేయడంతో తల్లిదండ్రులు నిద్ర నుంచి మేల్కొన్నారు. ఆ సమయంలో ఓ వ్యక్తి ఇంటిలో నుంచి పారిపోయాడు. చిన్నారిని ప్రశ్నించగా తనపై ఎవరో లైంగిక దాడి చేసేందుకు ప్రయత్నించారని విలపించింది. బాలిక తండ్రి అరూప్ మహిళా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా కళ్లకురిచ్చికి చెందిన ఆర్మీ జవాను రాంకుమార్ (32) రాత్రి బాలికపై లైంగిక దాడికి యత్నించినట్లు వెలుగులోకి వచ్చింది. ఏఎస్పీ తరుణ్ నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేసి రామ్‌కుమార్‌ను పోక్సో చట్టం కింద అరెస్టు చేశారు.

కుమార్తెపై లైంగిక దాడి చేసిన తండ్రికి జైలు శిక్ష

అన్నానగర్ : పద్నాలుగేళ్ల తమ కుమార్తెపై అత్యాచారం చేసిన తండ్రికి తంజావూరు పోక్సో ప్రత్యేక కోర్టు శుక్రవారం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. వివరాలు.. తంజావూరు జిల్లా పట్టుకోట్టై సర్కిల్ పరిధిలో ఓ ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల 9వ తరగతి చదువుతోంది. తల్లి చనిపోవడంతో ఆ బాలిక తన తండ్రితో కలిసి జీవిస్తుంది. ఈ క్రమంలో బాలిక పై తండ్రి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఇరుగుపొరుగు వారు ఈ విషయాన్ని గుర్తించి పట్టుకోట్టై మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి 2019లో బాలిక తండ్రిని అరెస్ట్ చేశారు. అనంతరం తంజావూరు పోక్సో ప్రత్యేక కోర్టులో కేసు విచరణ సాగింది. శుక్రవారం కేసును విచారించిన న్యాయమూర్తి సుందరరాజన్ బాలిక తండ్రికి జీవిత ఖైదు, రూ.10 వేలు జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో ఏడాది జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. బాధిత బాలికకు రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

ప్రముఖ వస్త్ర దుకాణంలో రూ.30 లక్షల మోసం

- ముగ్గురి అరెస్టు

అన్నానగర్: సేలం సమీపంలోని ప్రముఖ వస్త్ర దుకాణంలో ఆన్‌లైన్‌లో చీరలు విక్రయించి రూ.30 లక్షలను మోసం చేసిన యువతి సహా ముగ్గురిని క్రైం బ్రాంచ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సేలం జిల్లా ఇళమ్ పిళ్లై చొడేశ్వరి ప్రాంతానికి చెందిన కార్తీక్ భార్య సుబా(33) ఇళమ్ పిళ్లైలో పట్టు చీరలను ఉత్పత్తి చేసి వస్త్ర దుకాణంలో విక్రయిస్తోంది. ఆమె దుకాణంలో ఇళమ్ పిళ్లై ఇరుసక్ కౌంటర్ స్ట్రీట్‌లో ఉంటున్న ఆరుముగం కుమార్తె ఉమామహేశ్వరి (23) పనిచేస్తోంది. సుబా ఆన్‌లైన్ చీరల విక్రయ విభాగంలో ఉమామహేశ్వరిని నియమించుకుంది. ఇలా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పట్టువస్త్రాలను ఆర్డర్ చేసి కొనుగోలు చేసే ఖాతాదారులు ఉమామహేశ్వరి ఇచ్చిన బ్యాంకు ఖాతాలో డబ్బులు చెల్లించారు. ఇందులో కొన్ని నెలలుగా చీరల విక్రయానికి సంబంధించిన డబ్బులు సుబా బ్యాంకు ఖాతాకు చేరలేదు. దీంతో ఉమామహేశ్వరి చీరల వ్యాపారం అకౌంట్‌ని సుబా పరిశీలించింది. డబ్బు వేరే ఖాతాకు జమ అయినట్టు గుర్తించి సేలం జిల్లా క్రైం బ్రాంచ్‌లో ఫిర్యాదు చేసింది. ఇలా రూ.30 లక్షల వరకు మోసం చేసినట్టు పేర్కొంది. పోలీసులు విచారణ చేపట్టారు. అందులో సుబా, అరుణ్ వస్త్ర దుకాణాల నుంచి, ఉమామహేశ్వరి, ఆమె సోదరుడు మాణిక్యం, తండ్రి ఆర్ముగం తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేసి ఆన్‌లైన్‌లో విక్రయించిన చీరల కోసం రూ.30 లక్షల మోసం చేసినట్లు నిర్ధారణ అయింది. అనంతరం పోలీసులు 3 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. శనివారం ఉమామహేశ్వరి, మాణిక్యం(32), ఆరుముగం (60)ను అరెస్ట్ చేసి సేలం కోర్టులో హాజరుపరిచారు.

నకిలీ ఏటీఎం కార్డులతో నగదు స్వాహా

తిరుత్తణి: ఏటీఎం కేంద్రాల్లో డబ్బులు డ్రా చేసేందుకు వచ్చే వృద్ధులకు సాయపడుతున్నట్టు నటించి నకిలీ ఏటీఎం కార్డులతో డబ్బులు స్వాహా చేసిన యువకుడిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. తిరుత్తణి ఎస్‌బీఐ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం మాస్క్ పెట్టుకున్న వ్యక్తి ఏటీఎం కేంద్రం వద్ద చాలా సేపు వేచివుండడం గుర్తించి బ్రాంచి మేనేజర్ అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. బ్యాంకు వద్దకు చేరుకున్న పోలీసులు ఆ యువకుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో అరక్కోణం తాలూకా తక్కోళంకు చెందిన ఏలుమలై(27) అని తెలిసింది. అతని నుంచి 20 నకిలీ ఏటీఎం కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అతను ఏటీఎం కేంద్రాల్లో డబ్బులు డ్రా చేసేందుకు వచ్చే వృద్ధులకు సహాయ పడుతున్నట్టు నటించి వారి కార్డు పిన్ నెంబర్ తెలుసుకుని అసలు కార్డుకు బదులుగా నకిలీ కార్డు ఇచ్చి డబ్బులు డ్రా చేస్తున్నట్లు తెలిపాడు. ఏలుమలైను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు.

ఏటీఎం యంత్రంలో చోరీకి యత్నం



ఏటీఎంను ధ్వంసం చేసిన దుండగులు

వేలూరు: తిరుపత్తూరు సమీపంలోని కాశినాయకన్‌పట్టిలో ప్రయివేటు బ్యాంకు ఏటీఎంను శుక్రవారం అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేసి నగదు చోరీ చేసేందుకు ప్రయత్నించారు. వేరే వ్యక్తులు అక్కడికి రావడంతో దుండగులు పారిపోయారు. ఏటీఎం మెషిన్ ధ్వంసం కావడాన్ని చూసి కందలి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరిపారు. ఏటీఎంలోని సీసీటీవీ పుటేజీని పరిశీలించారు. దుండగులు ముందుగా సీసీ కెమెరాలను మూసివేసి నగదు చోరీ చేసేందుకు ప్రయత్నించినట్లు గుర్తించారు. మెషిన్‌ను ధ్వంసం చేయడానికి వీలుకాకపోవడంతో అక్కడి నుంచి వెళ్లినట్టు తేలింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అత్తను కడతేర్చిన అల్లుడికి యావజ్జీవం శిక్ష

అన్నానగర్: అత్తను హత్య చేసిన అల్లుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. చెన్నై మడిపాక్కం కంచి కామాక్షి నగర్‌కు చెందిన సాయిబాబా (70), చిత్ర (65) దంపతులకు కుమార్తె గీత, కొడుకు ఉదయకుమార్ ఉన్నారు. గీతకు మడిప్పాక్కం ఈశ్వరన్ కోయిల్ వీధికి చెందిన ఆరుముగంతో వివాహమైంది. గీత, ఆరుముగం మధ్య తరచూ గొడవలు జరుగుతుండడంతో 2022 ఆగస్టు 6న గీత తల్లి ఇంటికి వెళ్లింది. ఆరుముగం సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా భార్య కనిపించలేదు. అత్తగారింటిలో ఉండడంతో అత్త చిత్రతో వాదనకు దిగాడు. అనంతరం ఆగ్రహం చెందిన ఆరుముగం కత్తితో చిత్రను పొడిచాడు. చిత్ర అక్కడికక్కడే మృతి చెందింది. మడిపాక్కం పోలీసులు కేసు నమోదు చేసి ఆరుముగంను అరెస్టు చేశారు. ఈ కేసు శుక్రవారం చెంగల్పట్టు మహిళా కోర్టులో విచారణ వచ్చింది. అరుముగంపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఎళిలరసి జీవిత ఖైదు, రూ.20 వేల జరిమానా విధించారు.

బస్సు డ్రైవర్‌కు రూ.15 వేల జరిమానా

కొరుక్కుపేట: మద్యం మత్తులో ప్రభుత్వ బస్సును నడిపిన డ్రైవర్‌కు రూ.15 వేల జరిమానా విధించారు. విరుదునగర్ కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రభుత్వ అధికారులను తీసుకుని కారియాపట్టికి సాయంత్రం 6 గంటలకు బయలుదేరిన ప్రభుత్వ బస్సును విరుదునగర్‌కు చెందిన శేఖర్ (52) నడిపాడు. నగరంలోని నాలుగు లేన్ల రహదారిలో జిల్లా స్పోర్ట్స్ హాల్ వద్ద వాహనాల తనిఖీలో ఉన్న సులకరాయ్ సహాయ ఇన్‌స్పెక్టర్ అజిత్ కుమార్‌ను బస్సు ఢీకొనబోయింది. అనుమానం వచ్చిన సహాయ ఇన్‌స్పెక్టర్ అజిత్ కుమార్ బస్సును నిలిపి డ్రైవర్‌ను తనిఖీ చేశారు. డ్రైవర్ శేఖర్ మద్యం మత్తులో ఉన్నాడు. అనంతరం ప్రత్యామ్నాయ డ్రైవర్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ బస్సును నడిపించారు. మద్యం సేవించి వాహనం నడిపిన డ్రైవర్ శేఖర్‌కు విరుదునగర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించి రూ.15 వేలు జరిమానా విధించారు. ఈ మేరకు రాష్ట్ర రవాణా సంస్థ ఉన్నతాధికారులు డ్రైవర్‌ను విచారిస్తున్నారు.

నిషేధిత మత్తు పదార్థాలు తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

తిరువొత్తియూరు: బెంగళూరు నుంచి నిషేధిత మత్తు పదార్థాలు చెన్నైకి తీసుకువచ్చిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 650 కిలోల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు.. బెంగళూరు నుంచి మత్తు పదార్థాలను చెన్నైకి తరలిస్తూ వస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వింకో నగర్ ప్రాంతంలో ఇన్‌స్పెక్టర్ ఖాదర్ మీరాన్ నేతృత్వంలో పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో ఆ మార్గంలో వస్తున్న లోడ్ వాహనాన్ని అడ్డుకొని తనిఖీ చేయగా అందులో గుట్కా ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించి తిరువొత్తియూరు సునామీ క్వార్టర్స్‌కు చెందిన ముత్తుపాండి (38), రాజు (39), పొన్నేరికి చెందిన రాంపాల్ యాదవ్ (50)ను ముగ్గురుని అరెస్టు చేశారు. వారు బెంగళూరు నుంచి వ్యాన్‌లో తీసుకువచ్చి మత్తు పదార్థాలు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిసింది.

చెన్నై ఐటీ కంపెనీ ఉద్యోగి ఆత్మహత్య

అన్నానగర్: నెల్లై జిల్లా నాంగునేరి సమీపంలోని ఆళ్వార్‌కులం కీళతేరుకు చెందిన మురుగన్ కుమారుడు సురేష్ (22). చెన్నైలోని ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొన్ని నెలలుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నా తగ్గలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. 6వ తేదీ రాత్రి సురేష్ ఇంట్లో విషం తాగాడు. గమనించిన బంధువులు అతడిని నాంగునేరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి నెల్లై ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ శనివారం మృతి చెందాడు. అతని తండ్రి మురుగన్ నాంగునేరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి నుంచి రూ.9 లక్షల మోసం

- మహిళ అరెస్టు

తిరువొత్తియూరు: యువకుడి నుంచి రూ.9 లక్షలు మోసం చేసిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అశోక్‌చైతన్య(33) అయ్యపాక్కంలో కాల్ సెంటర్లో పనిచేస్తున్నాడు. అతనికి వివాహం కాలేదు. అతను తెలుగు మ్యాట్రిమోనిలో వధువు కోసం వెతుకుతున్నాడు. ఆ సమయంలో ఏపీలోని మదనపల్లికి చెందిన శ్రావణ సంధ్య అనే యువతి పరిచయమైంది. పెళ్లి విషయమై అతనితో ఫోన్లో మాట్లాడింది. తన ఫొటోను పంపిస్తానని చెప్పి ఒక మోడల్ ఫొటోను పంపించింది. దాన్ని నమ్మిన అశోక్ చైతన్య ఆమెను ఇష్టపడి పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. ఆమె అడిగిన వస్తువులు కొనిస్తూ వచ్చాడు. అలాగే ఆమె అతని నుంచి రూ.9 లక్షల వరకు డబ్బు తీసుకుంది. పెళ్లి గురించి మాట్లాడే సమయంలో ఆమె ఆ మాటను దాట వేస్తూ వచ్చింది. దీంతో మోసపోయినట్టు గుర్తించిన చైతన్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డీజీపీ శంకర్ జివాల్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు. శ్రావణసంధ్య అనే యువతి బెంగళూరులో ఉంటూ మోసం చేసినట్టు తెలిసింది. ఆవడి పోలీసులు బెంగళూరు వెళ్లి ఆమెను శుక్రవారం అరెస్టు చేశారు. ఆమె బెంగళూరులో ఉంటూ పలువురిని ఇలా మోసం చేస్తున్నట్లు తెలిసింది. ఆమె నుంచి మూడు సెల్ ఫోన్లు, ఆరు సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

యువకుడి హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవం

అన్నానగర్: కోయంబత్తూరులో యువకుడి హత్య కేసులో ట్రాన్స్‌జెండర్లు సహా ముగ్గురికి కోవై కోర్టు శుక్రవారం జీవిత ఖైదు విధించింది. కోయంబత్తూరు నెహ్రూనగర్ సమీపంలోని దిండిపాళయం రాజీవ్ గాంధీ నగర్‌కు చెందిన భాగ్యలక్ష్మి కుమారుడు ఇలంగోవన్ (30), వారి బంధువు సౌందర్ (23) వారు ఉంటున్న ఇళ్ల అద్దె వసూలు చేసి యజమానికి ఇచ్చేవారు. ఆటో డ్రైవర్ మైఖేల్ ఆంటోని (27), ట్రాన్స్‌జెండర్లు రాగిణి (35), వెన్బా (26) అక్కడ ఓ ఇంట్లో నివసిస్తున్నారు. వారు ఆ అపార్ట్‌మెంట్‌లో నివసించే ఇతరులకు ఇబ్బంది కలిగిస్తుండడంతో ఇల్లు ఖాళీ చేయాలని భాగ్యలక్ష్మి కోరింది. దీంతో ఆటో డ్రైవర్ సహా ముగ్గురు ఇల్లు ఖాళీ చేశారు. ఇంట్లో ఉంటూనే భాగ్యలక్ష్మి, రాగిణి మధ్య డబ్బు వ్యవహారం జరిగింది. 2020 అక్టోబరు 21న రాగిణి భాగ్యలక్ష్మి కొడుకు ఇళంగోవన్‌కు అప్పుగా తీసుకున్న డబ్బులో రూ.1,000 ఇచ్చింది. మిగిలిన డబ్బు కూడా ఇవ్వాలని భాగ్యలక్ష్మి రాగిణిని కోరింది. దీంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. మైఖేల్ ఆంటోనీ ట్రాన్స్‌జెండర్లు రాగిణి, వెన్బాతో తన ఆటోలో భాగ్యలక్ష్మి ఇంటికి వచ్చి వాగ్వాదానికి దిగాడు. దీన్ని అడ్డుకునేందుకు సౌందర్, అతని స్నేహితులు కృపాకరన్, అరుణ్ ప్రయత్నించారు. వారిపై మైఖేల్ ఆంటోనీ, ట్రాన్స్‌జెండర్లు కత్తితో దాడి చేసి సౌందర్‌ను పొడిచి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన సౌందర్ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. బీలమేడు పోలీసులు హత్య సహా 3 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి మైఖేల్ ఆంటోని, రాగిణి, వెన్బాను అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ కోవై ప్రత్యేక కోర్టులో జరుగుతోంది. శుక్రవారం కేసును విచారించిన న్యాయమూర్తి డి.శశిరేఖ నిందితులు మైఖేల్ ఆంటోని, రాగిణి, వెన్బాలకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

మొదలియార్ సంఘం అధ్యక్షుడి అరెస్ట్



అరెస్టయిన కరుణ

తిరుత్తణి: హత్యా బెదిరింపుల తోపాటు అనుమతి లేకుండా బ్యానర్ల ఏర్పాటుపై ఫిర్యాదు మేరకు మొదలియార్ సంఘం అధ్యక్షుడిని తిరుత్తణి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. తిరుత్తణి శివారు మేల్ తిరుత్తణికి చెందిన కరుణ(47) మొదలియార్ సంఘం అధ్యక్షుడిగా వున్నారు. అతని పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలో బ్యానర్లు ఏర్పాటుచేశారు. శుక్రవారం మేల్ తిరుత్తణికి చెందిన సుహాసిని అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రోడ్డులో నడిచి వెళుతున్న తన భర్త విజయకుమార్‌తో కరుణ గొడవకు దిగి దాడి చేసి హత్య చేస్తామని బెదిరించినట్టు పేర్కొంది. తన చీర లాగి అసభ్యంగా ప్రవర్తించారని వాపోయింది. అదే విధంగా పళ్లిపట్టు సెంట్రల్ డీఎంకే కార్యదర్శి బీడీ. చంద్రన్ కూడా ఫిర్యాదు చేశారు. తన అనుమతి లేకుండా బ్యానర్లలో తన పేరుతో పాటు ఫొటో ముద్రించారని పేర్కొన్నారు. ఈ విషయమై అడిగితే హత్య చేస్తామని బెదిరించారని తెలిపారు. మున్సిపాలిటీ కమిషనర్ సైతం కరుణపై ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తిరుత్తణి సీఐ మార్టిన్ ప్రేమ్‌రాజ్ కేసు నమోదు చేసి మొదలియార్ సంఘం అధ్యక్షుడు కరుణను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

ప్రియురాలిపై కత్తితో దాడి చేసిన ప్రియుడి అరెస్టు

తిరువొత్తియూరు: ఇన్‌స్టాగామ్‌లో మరొకరితో స్నేహం ఉందనే కారణంతో ప్రియురాలి గొంతు కోసిన ప్రియుడిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు.. చెన్నై సెయింట్ థామస్ మౌంట్ ప్రాంతానికి చెందిన 18 ఏళ్ల యువతి అడియార్‌లోని ఓ ప్లస్-1 చదువుతోంది. ఈమెకు సెయింట్ థామస్ మౌంట్ కలంజర్ నగర్‌కు చెందిన నవీన్ (25) అనే విద్యార్థితో పరిచయం ఏర్పడి ఇద్దరూ ప్రేమించుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సదరు విద్యార్థిని నవీన్‌తో మాట్లాడడం మానేసింది. ఈ క్రమంలో విద్యార్థిని శుక్రవారం కళాశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో ఆమెను వెంబడిస్తూ వచ్చిన నవీన్ ఏలుకినరు ప్రాంతంలో అడ్డుకొని వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో తనవెంట తెచ్చుకున్న కత్తితో విద్యార్థిని గొంతు కోశాడు. దీంతో ఆమె రక్తపు మడుగులో కింద పడి ప్రాణాలకు పోరాడింది. దీంతో నవీన్ అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయాడు. స్థానికులు బాధితురాలిని మనపాకంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పోలీసులు సెల్‌ఫోన్ వివరాల ఆధారంగా నవీన్‌ను అరెస్టు చేశారు. తర్వాత ఆలందూర్ కోర్టులో హాజరుపరిచి పుళల్ జైలుకు తరలించారు. తనను ప్రేమించి ఇన్‌స్టాగామ్‌లో మరొకరితో చాటింగ్ చేయడంతో ఈ దాడి చేసినట్లు విచారణలో నవీన్ వెల్లడించినట్లు తెలిసింది.

పాముకాటుతో విద్యార్థిని మృతి



మృతిచెందిన విద్యార్థిని ప్రతీక్ష

అన్నానగర్: వత్తలకుండు సమీపంలో శనివారం పాముకాటుతో పాఠశాల విద్యార్థిని మృతి చెందింది. దిండుక్కల్ జిల్లా వత్తలకుండు సమీపం విరివీడు ధర్మత్తుపట్టికి చెందిన చెల్లదురై కుమార్తె ప్రతీక్ష (6) స్థానిక పాఠశాలలో 1వ తరగతి చదువుతోంది. శుక్రవారం రాత్రి చెల్లదురై తన కుటుంబంతో కలిసి ఇంట్లో నిద్రించాడు. అర్ధరాత్రి ఇంట్లోకి పాము ప్రవేశించింది. ఆ సమయంలో నిద్రలో ఉన్న ప్రతీక్షను కాటు వేసింది. శనివారం ఉదయం ప్రతీక్ష అపస్మారక స్థితిలో ఉండగా తల్లిదండ్రులు గుర్తించి వెంటనే ఉసిలంబట్టి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి ప్రతీక్ష పాము కాటుకు గురైనట్లు గుర్తించారు. చికిత్స అందించినా ఫలితం లేదు. బాలిక మృతిచెందింది.

సాక్షి
స్పోర్ట్స్
ఆదివారం
9-7-2023



రన్నరప్‌గా శ్రీవల్లి - వైదేహి జోడి

అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) - ప్రొ సర్క్యూట్ 25 వేల డాలర్ల మహిళల టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన భమిడిపాటి శ్రీవల్లి రష్మిక జోడి రన్నరప్‌గా నిలిచింది. థాయ్‌లాండ్‌లోని నకోన్ సి తమారట్‌లో శనివారం జరిగిన ఫైనల్లో నాలుగో సీడ్ రష్మిక - వైదేహి చౌదరి (భారత్) జంట 6-7 (6/3), 1-6 స్కోరుతో భారత్‌కే చెందిన రెండో సీడ్ రుతుజ భోసలే (భారత్) - ఎరికా సేమ (జపాన్)చేతిలో ఓటమిపాలైంది. మహిళల సింగిల్స్‌లో హైదరాబాద్‌కే చెందిన సహజ యామలపల్లి ఫైనల్లోకి ప్రవేశించింది. సెమీఫైనల్లో సహజ 6-2, 6-1తో పియాంగ్‌టర్న్ ఫ్లిప్యూ (థాయ్‌లాండ్)పై విజయం సాధించింది. నేడు జరిగే ఫైనల్లో థాయ్‌లాండ్‌కే చెందిన మనచాయ సవాంగ్‌కేతో సహజ తలపడుతుంది.

భారతి®
సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.

సెమీఫైనల్లో సింధు, లక్ష్యసేన్

కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ



కాల్గరీ: భారత స్టార్ షట్లర్లు పూసర్ల వెంకట సింధు, లక్ష్యసేన్ సత్తా చాటారు. కెనడా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. భారత కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో కామన్వెల్త్ క్రీడల చాంపియన్ సింధు 21-13, 21-7తో ఫంగ్ జియె (చైనా)పై అలవోక విజయం సాధించింది. చైనీస్ ప్రత్యర్థితో నాలుగో సీడ్ సింధుకిదే తొలి విజయం. గతంలో మూడు సార్లు తలపడిన 28 ఏళ్ల భారత స్టార్‌కు ప్రతీ సారి పరాజయమే ఎదురైంది. కానీ ఇప్పుడు మాత్రం ఫంగ్ జియెను వరుస గేముల్లో చిత్తు చేసింది. పురుషుల క్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21-8, 17-21, 21-10తో క్వాలిఫయర్ జులియెన్ కారాగి (జర్మనీ)పై గెలిచాడు. సెమీఫైనల్లో భారత షట్లర్లు ఇద్దరికీ కూడా జపాన్ టాప్ స్టార్లతో గట్టిపోటీ ఎదురుకానుంది. ప్రపంచ 15వ ర్యాంకర్ సింధు టాప్ సీడ్ యామగుచితో తలపడనుండగా... 19వ ర్యాంకర్ లక్ష్యసేన్ నాలుగో సీడ్ కెంట నిషిమొటొను ఎదుర్కోనున్నాడు.

భారత్ X బంగ్లాదేశ్

నేడు మహిళల తొలి టి20



మిర్పూర్: నాలుగు నెలల విరామం తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు అంతర్జాతీయ మ్యాచ్ బరిలోకి దిగబోతోంది. మూడు టి20లు, మూడు వన్డే మ్యాచ్‌ల పర్యటనలో భాగంగా నేడు ఇరు జట్ల మధ్య తొలి టి20 మ్యాచ్ జరుగుతుంది. బలాబలాలను బట్టి చూస్తే బంగ్లాపై భారత జట్టు అన్ని విధాలా మెరుగ్గా ఉంది. భారత్ కోణంలో చూస్తే పలువురు సీనియర్లు ఈ సిరీస్‌కు దూరమైన నేపథ్యంలో యువ క్రీడాకారిణులపై ఒక అంచనాకు వచ్చేందుకు ఈ సిరీస్ ఉపయోగపడుతుంది. కొత్త వికెట్ కీపర్ ఉమా చెత్రి, రాశి కనోజియా, ఆంధ్ర స్పిన్నర్ బారెడ్డి అనూషలపై అందరి దృష్టి నిలిచింది. సీనియర్ స్పిన్నర్లు రాధ యాదవ్, రాజేశ్వర్ గైక్వాడ్ లేకపోవడంతో తన ప్రతిభను ప్రదర్శించేందుకు అనూషకు ఇది మంచి చాన్స్. ప్రధాన పేసర్ రేణుకా సింగ్ ఈ సిరీస్‌లో ఆడటం లేదు. రెండేళ్ల తర్వాత మళ్లీ జట్టులోకి ఎంపికైన పేసర్ మోనికా పటేల్ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాల్సి ఉంది. భారత మహిళల జట్టు కోచ్‌గా అమోల్ మజుందార్ ఎంపిక దాదాపు ఖాయమైనా...అధికారిక ప్రక్రియ పూర్తి కాకపోవడంతో అతను కోచ్‌గా అందుబాటులో ఉండటం లేదు. దాంతో వరల్డ్ కప్ గెలిచిన భారత అండర్-19 జట్టు, ఇటీవల ఆసియా కప్ గెలిచిన అండర్-23 టీమ్‌లకు కోచ్‌గా వ్యవహరించిన నూషీన్ అల్ ఖదీర్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించనుంది.

ప్రిక్వార్టర్స్‌లో జొకోవిచ్, స్వియాటెక్

- అల్‌కరాజ్, మెద్వెదెవ్ కూడా...
- వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్



జొకోవిచ్

లండన్: టాప్‌స్టార్లు నొవాక్ జొకోవిచ్, ఇగా స్వియాటెక్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగుపెట్టారు. పురుషుల సింగిల్స్ మూడో రౌండ్లో సెర్బియన్ దిగ్గజం, రెండో సీడ్ జొకోవిచ్ తనదైన శైలిలో స్విట్జర్లాండ్ ఆటగాడు స్టాన్ వావ్రింకాకు ఇంటిదారి చూపాడు. ఇప్పటికే ఈ సీజన్‌లో జరిగిన రెండు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లను చేజిక్కించుకున్న జొకోవిచ్ 6-3, 6-1, 7-6 (7/5)తో వరుస సెట్లలో స్విస్ ఆటగాడిని ఓడించాడు. కేవలం 2 గంటల 7 నిమిషాల్లో మ్యాచ్‌ను ముగించాడు. 11 ఏస్‌లతో రెచ్చిపోయిన జొకో ఒక డబుల్‌ఫాల్ట్ చేశాడు. 26 అనవసర తప్పిదాలు చేసిన సెర్బియన్ 38 విన్నర్లు కొట్టాడు. ప్రపంచ నంబర్‌వన్ అల్‌కరాజ్ (స్పెయిన్) 6-3, 6-7 (6/8), 6-3, 7-5తో నికోలస్ జెర్రి (చిలీ)పై గెలిచేందుకు కష్టపడ్డాడు. రష్యా స్టార్, మూడో సీడ్ మెద్వెదెవ్ 4-6, 6-3, 6-4, 6-4తో మార్టన్ ఫుక్సోవిక్స్ (హంగేరి)పై, ఐదో సీడ్ సిట్సిపాస్ (గ్రీస్) 6-4, 7-6 (7/5), 6-4తో లాస్లో జెర్ (సెర్బియా)పై నెగ్గారు. ఇతర మ్యాచ్‌ల్లో 19వ సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) 6-4, 5-7, 6-2, 6-2తో యోసుకె వాతనుకి (జపాన్)పై గెలుపొందగా, ఎనిమిదో సీడ్ జన్నిక్ సిన్నెర్ (ఇటలీ) 3-6, 6-2, 6-3, 6-4తో క్వెంటిన్ హేలిస్ (ఫ్రాన్స్)ను ఓడించాడు. మహిళల సింగిల్స్ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్, ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ స్వియాటెక్ (పోలాండ్)తో పాటు ఎలినా స్వితోలినా (ఉక్రెయిన్), బెలిండా బెన్సిక్ (స్విట్జర్లాండ్) ప్రిక్వార్టర్స్ చేరారు. స్వియాటెక్ 6-2, 7-5తో పెట్ర మార్టిచ్ (క్రొయేషియా)ను వరుస సెట్లలో ఓడించగా, స్వితోలినా 7-6 (7/3), 6-2తో మాజీ ఆస్ట్రేలియా చాంప్ సోఫియా కెనిన్ (అమెరికా)ను కంగుతినిపించింది. మారి బౌజ్కొవా (చెక్ రిపబ్లిక్) ఐదో సీడ్ కరోలిన్ గార్సియా (ఫ్రాన్స్)కు షాకిచ్చింది. చెక్ అమ్మాయి 7-6 (7/0), 4-6, 7-5తో సీడెడ్ ప్లేయర్ గార్సియాను మూడో రౌండ్లోనే ఇంటిదారి పట్టించింది. 14వ సీడ్ బెన్సిక్ 6-3, 6-1తో మగ్ద లినెటి (పోలాండ్)పై సునాయాస విజయంతో ముందంజ వేసింది.

బోపన్న జోడీ శుభారంభం

భారత వెటరన్ స్టార్ రోహన్ బోపన్న పురుషుల డబుల్స్‌లో శుభారంభం చేశాడు. ఆస్ట్రేలియన్ మాథ్యూ ఎబ్డెన్‌తో జోడీకట్టిన బోపన్న ఆరో సీడ్ జంటగా బరిలోకి దిగింది. తొలిరౌండ్లో భారత్-ఆసీస్ జోడీ 6-2, 6-7 (5/7), 7-6 (10/8)తో గులెర్మో డ్యురన్- థామస్ ఎచెవెరీ (అర్జెంటీనా) జంటపై చెమటోడ్చి గెలిచింది.

సౌత్‌జోన్ 'దూకుడైన' విజయం

2 వికెట్లతో ఓడిన నార్త్‌జోన్



విజయానంతరం వైశాక్‌తో విహారి

బెంగళూరు: దులీప్ ట్రోఫీ సెమీఫైనల్లో సౌత్‌జోన్ విజయలక్ష్యం 215 పరుగులు...మూడో రోజు 21 పరుగులు చేయగా, చివరి రోజు శనివారం చేతిలో 10 వికెట్లతో మరో 194 పరుగులు సాధించాలి. అయితే రెండు సార్లు మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించింది. చివర్లో కూడా వర్షసూచన కనిపించింది. మ్యాచ్ 'డ్రా' అయితే తొలి ఇన్నింగ్స్‌లో 3 పరుగుల ఆధిక్యం సాధించిన నార్త్‌జోన్ ముందంజ వేసేది. కానీ సౌత్ ఆ అవకాశం ఇవ్వలేదు. చివరి రోజు ఓవర్‌కు 6.05 పరుగుల రన్‌రేట్‌తో దూకుడుగా ఆడి ఆటను ముగించింది. చివరి రోజు సౌత్ 36.1 ఓవర్లలో 8 వికెట్లకు 219 పరుగులు చేసి విజయాన్నందుకుంది. మయాంక్ అగర్వాల్ (57 బంతుల్లో 54; 7 ఫోర్లు), కెప్టెన్ హనుమ విహారి (42 బంతుల్లో 43; 8 ఫోర్లు), రికీ భుయ్ (29 బంతుల్లో 34; 3 ఫోర్లు, 1 సిక్స్), తిలక్ వర్మ (19 బంతుల్లో 25; 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. మయాంక్, విహారి మూడో వికెట్‌కు 47 బంతుల్లోనే 59 పరుగులు జోడించి జట్టును విజయం దిశగా నడిపించారు. విహారి వెనుదిరిగే సమయానికి సౌత్ మరో 74 పరుగులు చేయాలి. ఈ దశలో భుయ్, తిలక్ 33 బంతుల్లోనే 50 పరుగులు జోడించి మళ్లీ గెలుపు బాట వేశారు. సౌత్ విజయానికి చేరువవుతున్న దశలో నార్త్ కెప్టెన్ జయంత్ యాదవ్ బంతి బంతికీ ఫీల్డింగ్‌ను మారుస్తూ సమయం వృథా చేసేందుకు ప్రయత్నించాడు. వెలుతురులేమి, వర్షం కారణంగా ఆట నిలిచిపోవాలని అతను ఆశించాడు. అయితే చివరకు జయంత్ బౌలింగ్‌లోనే భారీ సిక్స్‌తో సాయికిషోర్ (15 నాటౌట్) మ్యాచ్ ముగించాడు.

ఫైనల్లో వెస్ట్‌జోన్...

సెంట్రల్ జోన్, వెస్ట్‌జోన్ మధ్య జరిగిన మరో సెమీస్ 'డ్రా'గా ముగిసింది. దాంతో తొలి ఇన్నింగ్స్‌లో 92 పరుగుల ఆధిక్యం సాధించిన వెస్ట్‌జోన్ ఫైనల్ చేరింది. 390 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన సెంట్రల్ 4 వికెట్లకు 128 పరుగులే చేసింది. రింకూ సింగ్ (30 బంతుల్లో 40; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధాటిగా ఆడాడు.

ఇంగ్లండ్ విజయలక్ష్యం 251

రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 224 ఆలౌట్



హెడ్

లీడ్స్: 'యాషెస్' సిరీస్ మూడో టెస్టు రసవత్తర ముగింపునకు సిద్ధమైంది. 251 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఇంగ్లండ్ మ్యాచ్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 27 పరుగులు చేసింది. డకెట్ (18 నాటౌట్), క్రాలీ (9 నాటౌట్) క్రీజ్‌లో ఉన్నారు. ఆ జట్టు మరో 224 పరుగులు చేయాల్సి ఉంది. లక్ష్యం చిన్నదిగానే కనిపిస్తున్నా పిచ్ బ్యాటింగ్‌కు కష్టంగా మారుతున్న స్థితిలో ఆసీస్ పదునైన బౌలింగ్‌ను ఎదుర్కొని ఇంగ్లండ్ ఎలా ఛేదిస్తుందనేది ఆసక్తికరం. శనివారం వాన టెస్టుకు తీవ్ర అంతరాయం కలిగించింది. వర్షం కారణంగా తొలి సెషన్‌లో ఆట పూర్తిగా తుడిచిపెట్టుకుపోగా... మొత్తం 25.1 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఓవర్‌నైట్ స్కోరు 116/4తో ఆట కొనసాగించిన ఆస్ట్రేలియా తమ రెండో ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్ బౌలర్లు చెలరేగిపోవడంతో ఆసీస్‌కు పరుగులు రావడం కష్టంగా మారింది. 20.1 ఓవర్లలోనే ఆ జట్టు మిగిలిన 6 వికెట్లు కోల్పోయింది. అయితే ప్రతికూల పరిస్థితుల్లోనూ ట్రవిస్ హెడ్ (112 బంతుల్లో 77; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) పట్టుదలగా ఆడి అర్ధ సెంచరీ సాధించాడు. అతనికి కొద్ది సేపు మిచెల్ మార్ష్ (28) అండగా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రాడ్, వోక్స్ చెరో 3 వికెట్లు పడగొట్టగా...మొయిన్ అలీ, మార్క్ వుడ్ చెరో 2 వికెట్లు తీశారు.

కార్న్‌వాల్ పునరాగమనం

భారత్‌తో తొలి టెస్టుకు విండీస్ జట్టు ప్రకటన



రొసేయు (డొమినికా): భారత్‌తో జరిగే తొలి టెస్టు కోసం 13 మంది సభ్యుల వెస్టిండీస్ బృందాన్ని ప్రకటించారు. క్రెయిగ్ బ్రాత్‌వైట్ సారథ్యంలో జట్టు బరిలోకి దిగుతుంది. దాదాపు రెండేళ్ల క్రితం చివరిసారిగా టెస్టు మ్యాచ్ ఆడిన ఆల్‌రౌండర్ రకీమ్ కార్న్‌వాల్‌కు మళ్లీ టీమ్‌లో స్థానం లభించింది. భారత్, విండీస్ మధ్య ఈ నెల 12నుంచి తొలి టెస్టు జరుగుతుంది.

వెస్టిండీస్ జట్టు: క్రెయిగ్ బ్రాత్‌వైట్ (కెప్టెన్), బ్లాక్‌వుడ్,, అతనాజే, చందర్‌పాల్, కార్న్‌వాల్, జోషువా డ సిల్వ, షెనాన్ గాబ్రియెల్, జేసన్ హోల్డర్, అల్జారీ జోసెఫ్, కిర్క్ మెకెన్జీ, రేమన్ రీఫర్, కీమర్ రోచ్, జోమెల్ వారికాన్.


'మేజర్ లీగ్'నుంచి తప్పుకున్న రాయుడు



న్యూఢిల్లీ: ఐపీఎల్‌నుంచి రిటైర్మెంట్ ప్రకటించి త్వరలో అమెరికాలో జరిగే మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)లో పాల్గొనేందుకు సిద్ధమైన అంబటి రాయుడు తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. అతను ఈ టోర్నీనుంచి తప్పుకున్నాడు. ఐపీఎల్ టీమ్ చెన్నై సూపర్‌కింగ్స్‌కే చెందిన టెక్సాస్ సూపర్ కింగ్స్‌కు రాయుడు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంది. 'వ్యక్తిగత కారణాలతో రాయుడు తొలి ఎంఎల్‌సీలో పాల్గొనడం లేదు' అని టెక్సాస్ టీమ్ ప్రతినిధి ప్రకటించారు. అయితే విదేశీ లీగ్‌లలో పాల్గొనే విషయంలో బీసీసీఐ తాజాగా చేసిన ప్రతిపాదన అతను ఆడకపోవడానికి కారణం కావచ్చు. ఐపీఎల్ సహా అన్ని ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కూడా కనీసం ఏడాది పాటు 'కూలింగ్ ఆఫ్ పీరియడ్' ముగిసిన తర్వాతే వారిని అనుమతించాలని బోర్డు భావిస్తోంది. అధికారికంగా నిబంధన అమల్లోకి రాకపోయినా ఇదే కారణంతో రాయుడు వెనక్కి తగ్గినట్లు సమాచారం.

చిత్తుగా ఓడిన బంగ్లాదేశ్

చిట్టోగ్రామ్: అఫ్గనిస్తాన్ మరో అద్భుత ప్రదర్శనతో బంగ్లాదేశ్‌ను వారి సొంతగడ్డపైనే చిత్తు చేసింది. శనివారం జరిగిన రెండో వన్డేలో అఫ్గన్ 142 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన అఫ్గనిస్తాన్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 331 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రహ్మానుల్లా గుర్బాజ్ (125 బంతుల్లో 145; 13 ఫోర్లు, 8 సిక్స్‌లు), ఇబ్రహీమ్ జద్రాన్ (119 బంతుల్లో 100; 9 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీలతో చెలరేగారు. వీరిద్దరు తొలి వికెట్‌కు 36.1 ఓవర్లలో 256 పరుగులు జోడించారు. అనంతరం బంగ్లాదేశ్ 43.2 ఓవర్లలో 189 పరుగులకే కుప్పకూలింది. ముష్ఫికర్ రహీమ్ (85 బంతుల్లో 69; 6 ఫోర్లు) మినహా అంతా విఫలమయ్యారు. ఫజల్ హక్ ఫారుఖీ, ముజీబ్ అర్ రహమాన్ చెరో 3 వికెట్లు తీశారు.



గుర్బాజ్

సినిమా



● చిరంజీవి



● మోహన్ లాల్

బాగుండునా!



● ధనుష్

హీరో అంటే ఫ్యాన్స్‌కి స్టయిలిష్‌గా కనబడాలి.. హెయిర్ స్టయిల్, డ్రెస్సింగ్, వాకింగ్... ఇలా అన్నీ స్టయిలు స్టయిలులే.. ఇది సూపర్ స్టయిలులే అన్నట్లు ఉండాలి. ఫ్యాన్స్ ఇలానే కోరుకుంటారు. కానీ తమ హీరోని 'గుండు'లో చూడాలనుకోరు. ఒకవేళ గుండులో కనిపించే క్యారెక్టర్ చేస్తున్నారని తెలిస్తే 'బాగుండునా!' అని చర్చించుకుంటారు. చివరికి లుక్ చూశాక ఈ క్యారెక్టర్ చేస్తే 'బాగుండు' అనుకుంటారు. మరి.. గుండులోనూ స్టయిలిష్‌గా కనిపిస్తే ఎందుకు కాదంటారు. ఇక ఈ లుక్‌లో చిరంజీవి, మోహన్‌లాల్, ధనుష్ కనిపించనున్న చిత్రాల గురించి తెలుసుకుందాం.

భోళా శంకర్‌లో...

వెండితెరపై ఇప్పటివరకూ చిరంజీవి గుండుతో కనిపించలేదు.. ఎందుకంటే క్యారెక్టర్ డిమాండ్ చేయలేదు. ఇప్పుడు ఒక క్యారెక్టర్ డిమాండ్ చేసింది.. అంతే.. గుండుతో కనిపించడానికి రెడీ అయ్యారు. ఆ సినిమా 'భోళా శంకర్'. అజిత్ నటించిన తమిళ చిత్రం 'వేదాళం'కి రీమేక్ ఇది. తమిళ వెర్షన్‌లో అజిత్ పూర్తి గుండుతో కనిపించలేదు... అయితే దాదాపు 'హెడ్ షేవ్' చేసుకున్నారు. కానీ చిరంజీవి మాత్రం నున్నటి గుండుతో కనిపించనున్నారు. అయితే జుట్టు తీయించకుండా ప్రోస్థెటిక్ మేకప్‌తో చిరంజీవి గుండు లుక్‌ని మౌల్డ్ చేశారు టెక్నీషియన్స్. ఆ వీడియోను చిరంజీవి షేర్ చేసి, నిపుణుల పని తీరుని మెచ్చుకున్నారు కూడా. ఇక మెహర్ రమేశ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో చిరంజీవి ఫ్లాష్‌బ్యాక్‌లో గుండుతో కనిపిస్తారట. ఈ చిత్రంలో చిరు సరసన తమన్నా కథానాయికగా, ఆయన చెల్లెలి పాత్రను కీర్తీ సురేష్ చేస్తున్నారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ పతాకాలపై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 11న ఈ చిత్రం విడుదల కానుంది.

నిధిని కాపాడే బర్రోజ్

ఒక నిధిని కాపాడే పని మీద ఉంటాడు బర్రోజ్. వాస్కో డ గామా దాచిన నిధి అది. వాస్కో డ గామా నిజమైన వారసునికి మాత్రమే ఆ సంపద దక్కాలి. వారికి నిధిని అప్పగించే బాధ్యతను తీసుకున్న బర్రోజ్ 400 ఏళ్లుగా ఆ నిధిని కాపాడుకుంటూ వస్తాడు. ఈ కథతో రూపొందుతున్న చిత్రం 'బర్రోజ్'. టైటిల్ రోల్‌లో నటిస్తూ, ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు మోహన్ లాల్. దర్శకుడిగా ఇది ఆయనకు తొలి చిత్రం. గుండు, గుబురు గడ్డంతో మోహన్‌లాల్ గెటప్ ఈ సినిమాలో డిఫరెంట్‌గా ఉంటుంది. బాలల చిత్రంలా రూపొందిస్తున్నారనీ, పెద్దలనూ ఆకట్టుకునే విధంగా ఉంటుందని సమాచారం. భారతీయ తొలి త్రీడీ చిత్రం 'మై డియర్ కుట్టి సైతాన్' దర్శకుడు జీజో పున్నూస్ ఈ త్రీడీ 'బర్రోజ్'కి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. ఈ ఏడాది ఓనమ్ సందర్భంగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నారు.

యాభైయ్యవ సినిమాలో గుండుతో...

నటుడిగా కెరీర్‌లో 50వ మైల్ స్టోన్ చేరుకున్నారు ధనుష్. ఈ చిత్రంలో హీరోగా నటించడంతో పాటు దర్శకత్వం కూడా వహిస్తున్నారు. అయితే డైరెక్టర్‌గా ఆయనకిది తొలి చిత్రం కాదు. దర్శకుడిగా 'పవర్ పాండి' (2017) మొదటి చిత్రం. ఆ చిత్రంలో ఓ అతిథి పాత్ర కూడా చేశారు. ఐదేళ్ల తర్వాత ధనుష్ మళ్లీ దర్శకుడిగా మెగాఫోన్ పట్టారు. ఈ చిత్రంలో గుండుతో కనిపించనున్నారట. ఈ సినిమా షూటింగ్ ఇటీవల ఆరంభమైంది. చిత్రీకరణ ఆరంభించక ముందు తిరుమల వెళ్లి ధనుష్ తల నీలాలు సమర్పించుకున్నారు. ఎలానూ ఈ చిత్రంలో గుండుతో కనిపిస్తారు కాబట్టి దైవాన్ని దర్శించుకుని, తల నీలాలు సమర్పించి ఉంటారని కోలీవుడ్ అంటోంది. ఇది గ్యాంగ్‌స్టర్ డ్రామా అట. ధనుష్, విష్ణు విశాల్, ఎస్‌జే సూర్య అన్నదమ్ములుగా కనిపిస్తారని టాక్. ఈ విషయాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

ఆరాధ్య...

విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన చిత్రం 'ఖుషి'. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. హిషామ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'ఆరాధ్య..' అంటూ సాగే రెండో పాటను బుధవారం రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటిస్తూ ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ''ఖుషి' నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన 'నా రోజా నువ్వే..' పాట వంద మిలియన్లకు చేరువలో ఉంది. 'ఆరాధ్య..' పాట ప్రోమోను సోమవారం, పాటను బుధవారం విడుదల చేస్తాం'' అని చిత్రయూనిట్ ప్రకటించింది. తెలుగు, తమిళ, మళయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమా సెప్టెంబర్ 1న రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి కెమెరా: జి. మురళి.



● విజయ్ దేవరకొండ, సమంత

ఇచ్చిన మాట నిలబెట్టే కొడుకు కథే యాత్ర 2

- మహీ వి. రాఘవ్



● శివ మేక, మహీ వి. రాఘవ్

''యాత్ర'కి, 'యాత్ర 2'కి కథ పరంగా సంబంధం ఉండదు. ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి జీవితంలోని ఎత్తుపల్లాలనే 'యాత్ర 2'లో చూపిస్తాం'' అన్నారు డైరెక్టర్ మహీ వి. రాఘవ్. ఆయన దర్శకత్వంలో శివ మేక నిర్మించనున్న చిత్రం 'యాత్ర 2'. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి (జులై 8) సందర్భంగా 'యాత్ర 2' మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భగా మహీ వి. రాఘవ్ మాట్లాడుతూ– ''యాత్ర 2'లో 2009 నుంచి 2019 వరకు జగన్‌గారి జీవితాన్ని, ఆయన ఎదుగుదలను పొలిటికల్ డ్రామాగా చూపిస్తాను. తండ్రి ఇచ్చిన మాటను నిలబెట్టే కొడుకు అనే పాయింట్‌తో ఈ సినిమా ఉంటుంది. పొలిటికల్ సినిమాలు చేయడమే రిస్క్. ఇలాంటి సినిమాలు ఎప్పుడు, ఏ టైమ్‌లో రిలీజ్ చేస్తామనేది ముఖ్యం. అందుకే ఎన్నికల టైమ్‌లో 2024 ఫిబ్రవరిలో రిలీజ్ చేయాలనుకుంటున్నాం. ఏపీ ఓటర్లను తక్కువ అంచనా వేయొద్దు. 'యాత్ర 2'తో ఓటర్లు ప్రభావితం అవుతారనుకోవద్దు. మా సినిమా చూసి ఎమోషనల్ అవుతారు. కానీ, వాళ్లకు నచ్చినవాళ్లకు ఓటు వేస్తారు. 'యాత్ర 2'ని వైసీపీ వాళ్ల కోసమే తీస్తున్నామని అనుకున్నా పర్లేదు'' అన్నారు. ''నిజ జీవితంలో ఉండే పాత్రలన్నీ ఈ సినిమాలో ఉంటాయి. 'యాత్ర'ను అందరూ సపోర్ట్ చేశారు.. 'యాత్ర 2' మూవీని కూడా ఆదరించాలి'' అన్నారు శివ మేక.

విద్యార్థులందరికీ లిల్లీ చూపించాలనేది లక్ష్యం

- డైరెక్టర్ శివమ్



''తొలి పాన్ ఇండియా బాలల చిత్రం 'లిల్లీ'. ఈ సినిమాకి తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లోనూ మంచి స్పందన వస్తోంది. మా చిత్రాన్ని ఇండియాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు చూపించాలనేది మా లక్ష్యం'' అని డైరెక్టర్ శివమ్ అన్నారు. బేబీ నేహా, బేబీ ప్రణతి రెడ్డి, మాస్టర్ వేదాంత్ వర్మ తదితరులు నటించిన బాలల చిత్రం 'లిల్లీ'. శివమ్ దర్శకత్వంలో కె. బాబురెడ్డి, సతీష్ కుమార్ .జి నిర్మించిన ఈ సినిమా శుక్రవారం (జులై 7న) పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. ఈ సందర్భంగా శివమ్ మాట్లాడుతూ– ''కృష్ణా జిల్లాలోని పెదమద్దాలి నా స్వస్థలం. డైరెక్టర్ కావాలనుకుని 13ఏళ్ల కిందట హైదరాబాద్ వచ్చా. రైటర్‌గా, అసిస్టెంట్ డైరెక్టర్‌గా, యాడ్ ఫిల్మ్ మేకర్‌గా చేశాను. మణిరత్నంగారి 'అంజలి' స్ఫూర్తితో చిన్న పిల్లలతో ఓ సినిమా చేద్దామని 'లిల్లీ' కథ రాశాను. నేనే డైరెక్టర్‌గా, నిర్మాతగా ఈ సినిమాని స్టార్ట్ చేశాను. నా కాన్సెప్ట్, ఔట్‌పుట్ బాబురెడ్డిగారికి నచ్చడంతో 'లిల్లీ'ని తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో చేద్దామన్నారు. ఈ చిత్రంలో నటించిన పిల్లలందరూ కడపకు చెందిన కొత్తవారే. ఈ సినిమాని రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసింది. నేను డైరెక్టర్ అయ్యేందుకు ప్రోత్సహించిన మా నాన్న నాంచారయ్య, అమ్మ వెంకటలక్ష్మి, నా భార్య సుధా శక్తి, ఫ్రెండ్స్‌కి, చాన్స్ ఇచ్చిన బాబురెడ్డిగారికి కృతజ్ఞతలు. గోపురం బ్యానర్‌లోనే నాలుగు సినిమాలు సైన్ చేశాను'' అన్నారు.

టీజర్ అద్భుతంగా ఉంది

- మంత్రి టి. హరీష్ రావు



● రాజశేఖర్, అముద శ్రీనివాస్, హరీష్ రావు

అముద శ్రీనివాస్ హీరోగా నటించి, స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం 'నా.. నీ ప్రేమ కథ'. కారుణ్య చౌదరి కథానాయిక. పోత్నాక్ శ్రవణ్ కుమార్ నిర్మించిన ఈ చిత్రం టీజర్‌ని తెలంగాణ ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి. హరీష్ రావు ఆవిష్కరించి, మాట్లాడుతూ– ''టీజర్ అద్భుతంగా ఉంది. హీరో, దర్శకుడు అముద శ్రీనివాస్ చక్కని ప్రతిభ కనబరిచారు. టీజర్‌ని చూస్తుంటే సినిమా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. ఈ చిత్రంతో పోత్నాక్ శ్రవణ్ కుమార్‌కి మంచి లాభాలు రావాలి. అలాగే హీరో, దర్శకుడు అముద శ్రీనివాస్‌కి మంచి అవకాశాలు రావాలి'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎంఎల్‌పి రాజా, కెమెరా: ఎంఎస్ కిరణ్ కుమార్.

రుద్రంగి విజయంతో హ్యాపీ

- అజయ్ సామ్రాట్



● అజయ్ సామ్రాట్, ఆశిష్ గాంధీ, నవీనా

''రుద్రంగి' కోసం ఏడాదిన్నర కష్టపడ్డాం. ఇప్పుడు సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ వస్తుండటం మాకెంతో హ్యాపీగా ఉంది'' అని దర్శకుడు అజయ్ సామ్రాట్ అన్నారు. జగపతిబాబు, మమతా మోహన్‌దాస్, విమలా రామన్, ఆశిష్ గాంధీ, నవీనా రెడ్డి ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'రుద్రంగి'. రసమయి బాలకిషన్ నిర్మించిన ఈ సినిమా శుక్రవారం రిలీజైంది. ''థియేటర్‌లోనే చూడాల్సిన సినిమా ఇది. ప్రేక్షకులు మాకు ఇంకా సపోర్ట్ చేస్తారని భావిస్తున్నాం'' అని ఈ సినిమా సక్సెస్ మీట్‌లో ఆశిష్ గాంధీ అన్నారు.

ఛలో తర్వాత రంగబలి

- నాగశౌర్య

''రంగబలి'ని ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నాకు 'ఛలో' తర్వాత 'రంగబలి' మరో బ్లాక్ బస్టర్ ఇచ్చింది. మంచి కథతో సినిమా తీసిన పవన్‌కి, ఈ జర్నీలో



● నాగశౌర్య, యుక్తి తరేజ, పవన్

సపోర్ట్ చేసిన సుధాకర్‌కి థ్యాంక్స్'' అన్నారు హీరో నాగశౌర్య. పవన్ బాసంశెట్టి దర్శకత్వంలో నాగశౌర్య, యుక్తి తరేజ జంటగా నటించిన చిత్రం 'రంగబలి'. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ మూవీ శుక్రవారం (జులై 7న) విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం సక్సెస్ మీట్‌లో పవన్ బాసంశెట్టి మాట్లాడుతూ– ''మా సినిమా కలెక్షన్స్ బాగున్నాయి'' అన్నారు.



● మారుతి, వాసు, సాయి రాజేష్, వంశీ, ఆనంద్

నవ్విస్తుంది.. ఏడిపిస్తుంది

''బేబీ' ట్రైలర్ బాగుంది. జులై 14న టీమ్ అంతా పండగ చేసుకునేలా సినిమా ఉంటుంది'' అన్నారు డైరెక్టర్ వంశీ పైడిపల్లి. ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'బేబీ'. సాయి రాజేష్ దర్శకత్వంలో ఎస్‌కేఎన్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. ఈ వేడుకలో ''7/జీ బృందావన కాలనీ' సినిమా ఎలాంటి అనుభూతిని ఇచ్చిందో.. 'బేబీ' అదే ఫీల్ ఇస్తుంది'' అన్నారు నిర్మాత 'బన్నీ' వాసు. ''ఈ సినిమాను ఫ్యామిలీతో చూడొచ్చు'' అన్నారు మారుతి. ''ఈ చిత్రం నిర్మాతకు గౌరవాన్ని తీసుకొస్తుంది'' అన్నారు సాయి రాజేష్. ''బేబీ' ప్రేక్షకులను నవ్విస్తుంది.. ఏడిపిస్తుంది'' అన్నారు ఆనంద్, విరాజ్. ఎస్‌కేఎన్ కూడా పాల్గొన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



SC హిందూ మాదిగ/M.Tech, IIT/C. Govt.సెక్షన్ ఇంజినీర్/రైల్వే/80,000/-PM/5'11"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-13622]

ముదిరాజ్/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/SWE/38 Lakhs P.A/5'11"ఎత్తు/28 సం॥ల V.ఫెయిర్ వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-13622]

SC హిందూ మాల/M.Tech/Govt. Asst.ఇంజినీర్/జెన్‌కో/14 Lakhs P.A/6' ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-13622]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech (సివిల్)/ C.Govt.Asst.మేనేజర్ /SBI/50,000/-PM/5'8"ఎత్తు/28సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-13628]

SC మాల & క్రిస్టియన్/M.Tech (IT)/Govt.AEE/ట్రాన్స్‌కో/14 Lakhs P.A/ 5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9676995093 [HA-13628]

నాయిబ్రాహ్మణ/B.Tech/C.Govt.Asst. మేనేజర్/ఇండియన్ బ్యాంక్/78000/-PM/5'10"ఎత్తు/28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515942275 [HA-13628]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/M.Tech/ Govt.ఆఫీసర్/ 90,000/-PM/5'9" ఎత్తు/39 సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8179111869 [HA-13628]

క్రిస్టియన్ మాల/28/5'9"/ B.Tech/Govt.AEE /ట్రాన్స్‌కో/ 80,000/-PM/ అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13628]

పద్మశాలి/2వ పెళ్లి /57Y / Govt. ఎంప్లాయి/70,000/-PM/సొంత ప్రాపర్టీ గల సెటిల్డ్ వరునికి FC/BC వధువు కావలెను. Ph: 9701605100 [HA-13628]

హిందూ మాల/29/5'8"/M.Tech/C. Govt.Jr.ఇంజినీర్/రైల్వే/80,000/-PM అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13628]

కాపు/57 /B.Sc/ విడోయర్/ప్రభుత్వ ఉద్యోగం/ఇల్లు, ఆస్తి గల వరునికి కుల, మతంతో పనిలేని విడో ఒంటరి వధువు కావలెను. 6304443605 [HA-13626]

కాపు/2వ పెళ్లి/పిల్లలు లేదు/గుడ్ లుకింగ్/30/5'8"/B.Tech/SWE/నెలకు 1 లక్ష/కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. కట్నంప్రసక్తి లేదు. 8367619529 [HA-13626]

రెడ్డి/గుడ్ లుకింగ్/29/5'10"/B.Tech/VIT/M.Tech/NIT/SWE/25 Lakh. PA/కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. కట్నంప్రసక్తి లేదు. 8367619529 [HA-13626]

కమ్మ/68yr/5'8"/విడోవర్ 2L (pm) స్థిరాస్తులు కలిగిన ఒంటరి వ్యక్తికి తగిన వధువు కావలెను. మీకు 3 కోట్ల ఇల్లు నెలకు 2L జీవితకాలం ఇవ్వబడును. విడో, డైవర్సీ, పిల్లలు, కుల, వయో ప్రసక్తి లేదు. సంప్ర: 8374672391 [H-788777]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ Divorcee/ IIT/ B.Tech/ M.Tech/ Dual degree/India or USA Flexible/ 200K /1992/6'/H1/Visa/Now in Hyd. * Cont:K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/USA Doctor V.Handsome Boy/ 1995/5'8"/10Cr. *USA Citizen/ MD/ 1988/6'/ * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/USA Doctor / H1 / Visa / MD/ 1990/5'10"/700K/500Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Now In Hyd/BE/BITS/MS/ USA/140K/400Cr/One Week Stay in Hyd-1995/6'/ *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/Rich Family/Business/ B.Tech/ 1990/6'/1000Cr. *1989/5'11"/500Cr. *1994/ 5'11"/250Cr. *1993/5'10"/200Cr * Cont: K.C. Reddy-Ph: 9849321309

Reddy/B.Tech / MS /(SWEDEN)/5L/ M and 3L/M Rental income Very Handsome Boy/1997/5'9"/60Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Business / B.Tech /Very Handsome Boy/1997/ 5'11"/ 100Cr/ 4Cr/yr Income-Hyd. * Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Business / Very Handsome Boy/ 1995/5'9"/500Cr/8L/M Rental Income/ BA/Hyd. * Cont : K.C. Reddy-Hyd. Ph:9849321309/9347807015

Reddy/B.Tech / MS/H1 / USA/Handsome Boy/1994/5'11"/100K/150Cr/ Hyd. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/MD/Very Handsome Boy/1995/5'10"/400Cr/Hyd. * Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/Most Beautiful/Very Young/ Rich. *B.Tech/2001/5'3"/25Cr. *1998/ 5'4"/25Cr. *1999/5'2"/ *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/9347807015

Reddy/B.Tech / Most Beautiful / Hyd/ 1992/ 5'3"/40Cr. *1996/5'7"40Cr. *1998/ 5'5"/100Cr. *1999/5'8"/15Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Divorcee/ Rich Family/ B.Tech/ Most Beautiful. *1991/5'4"/10Cr. *MBBS/ 1994/ 5'5"/50Cr. *B.Tech//1985/5'5"/400Cr. *Cont: K.C.Reddy-Hyd-Ph: 9849321309

Reddy/USA Doctors/MBBS/ MD/ 1992/ 5'7"/50Cr. *1992/5'4"/50Cr. *1990/5'6"/. *1989/5'4" *1992/5'4"/15Cr. *1996/5'2"/20Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/USA Doctor/Needs Doctor (or) Engineer USA/1996/5'8"/40Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy /Divorcee/B.Tech/ Software Job Hyd/1993/5'4"/ 50L/yr/10Cr/ *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/(NIT)/Most Beautiful/1998/5'3"/Software Job Hyd/ 70L/yr/Rich Family. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/IIT/B.Tech/MS/USA/Beautiful/ 1996/5'7"/Rich Family. *IIT/USA/H1/ 1994/5'4"/ * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/High Class Family/Rich. *B.Tech/ MBA/1995/5'6"/100Cr. &1997/5'4"/150Cr. *1994/5'6"/100Cr. *1994/5'3"/200Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/Doctors Hyd/High Class Family/ Rich. *MBBS/ MD/1994/5'6"/ 100Cr. *1998/5'5"/25Cr. *1998/5'7"/ 50Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015 [D-820]

శెట్టిబలిజ/28/5'10"/ B.Tech/ SWE/ 1.5L pm/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ/ గల వరునికి అందమైన వధువు కావలెను. Ph: 7386715262, 8019230588 (W) [HA-13631]

SC మాల/కట్నం ప్రసక్తిలేదు/ B.Tech / C. Govt. బ్యాంక్ మేనేజర్/SBI/ 80,000/-pm/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13631]

రెడ్డి: 35yrs / 5'4"/MA, B.Ed/Govt జాబ్/ 85K per Month/ కమ్మ/ 40yrs/ M.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/ 1.3Lakh per Month వెల్ సెటిల్ వరులకు వధువులు కావలెను. Ph: 7995825318 [H-780725]

బ్రాహ్మణ/2వ పెళ్లి / 35yrs / పిల్లలు లేరు/కట్నం ప్రసక్తి లేదు/పురోహిత్ well settled వరుడికి వధువు కావలెను. Ph: 8688860224 [WB-1778348]

మాల : B.Tech. (IIT), MBA (IIM), 5'10 / 27 Y/ Very Fair/ 10 Cr. /1 Lac. సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ చేస్తున్న వరుని కొరకు అర్జంట్‌గా సంప్ర. సెల్ : 92484 94810, 81065 01199, [M-264]

36 సం॥ల/బిజినెస్ చేస్తూ ఉన్న 50 to 1Cr ప్రాపర్టీ ఉన్న వరునికి రెండవ/విడో పిల్లలు ఉన్న వారైనా సం॥ది॥ ఔరీ, కుల ప్రసక్తి లేదు. Ph: 8885582668, 7396730091 [HA-29824]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-189219]

Reddy, 25/5'4"/M.Com. *22/ 5'4"/B.Com. *26/ 5'4"/B.Tech/ SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189219]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BS, 28, 6' 0", SWE, 200 K, Rich, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6' 0", Developer, 150 k, 4.5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 31, 5' 7", Manager, 120 k, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 10", SWE, 140 K, 9 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 29, 5' 11", SWE, 140 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 10", Developer, 86 K, 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5'10", Sr Developer, 120 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, 30, 5' 9", Developer, 130 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, MD, 28, 5' 7", Doctor, Hyderabad, Rich Family Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 7", 35 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 26, 5' 3", Analyst, 12 LPA, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 5", SWE, 120 K, H1, USA, Fair& Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 26, 5' 3", 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 4", SWE, 72 K, 3 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BDS, MDS, 27, 5' 7", Dentist, 2 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 4", Engineer, 200 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. [LETTER]

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189219]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/32y/నెలకు లక్ష రూపాయల ఆదాయం సొంత ఇల్లు కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి కుల, కట్నం ప్రసక్తి లేని అమ్మాయి కావలెను. డైవర్సీ/విడో అయినా OK. డైరెక్ట్ Ph: 7989079290 [H-781441]

అమ్మాయి కావలెను. 1వ అన్ని కులాల కోమట్ల అబ్బాయి 35, ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం 23 వేలు, ఆస్తి 46 లక్షలు M.Sc, M.Ed, నల్గొండ. 9121325068 [Y-772539]

★★

నో బ్రోకర్స్ : 43 సం॥ అర్థికంగా స్థిరపడి, బిజినెస్ చేస్తున్న, పిల్లలు లేని, BC, డివోర్సీ వరుడికి OC / BC వధువు కావలెను. మీ ఫోటో + బయోడేటా పంపగలరు. డైరెక్ట్ : 9515999969. [A-776735]

వరుడు కావలెను



2వ పెళ్ళి/కుల ప్రసక్తి లేదు/35yrs/M.Sc/Govt. ఆఫీసర్ 3 లక్షలు (pm) 20 కోట్ల ఆస్తి గల పిల్లలు లేని తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK) సంప్ర: 8341454870 [H-788777]

కుల పట్టింపు లేదు/2వ పెళ్ళి/ 36yrs/Govt. ఎంప్లాయ్/3,00,000/-(PM) బాగా స్థిరపడి ప్రాపర్టీస్ కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK) సంప్రదించండి : 9502046384 [H-788777]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt.టెక్నీషియన్/ఇస్రో/60,000/-PM/ 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-13622]

విశ్వబ్రాహ్మణ/B.Tech/Govt.Sr.Asst/ ఇన్‌కమ్‌టాక్స్ Dept/45,000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-13622]

కమ్మ/విడో/ 49y/ 5'5"/V.Fair/Govt.Job/ సొంత ఇల్లు & రెంట్స్/20 ఎకరాల మాగాణి/ 2L/PM/ వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph : 9492718486 [H-788921]

వైశ్య/60y /విడో/ 5'4"/యూనివర్సిటీలో జాబ్/60K PM/సొంత ఇల్లు ఫైనాన్స్ బిజినెస్/ 1L PM/ఆస్తి, కుల పట్టింపులేని వధువుకు వరుడు కావలెను. Ph: 8885239030 [H-788921]

OC/50y/విడో /Govt.Principal / Own School/Own Super Market/16 Acres Land/18 Lac Income. గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 8332853512 [H-788921]

FC/విడో/55y / Central Govt.Job/ 3 Acres Land/1L Income/సొంత ఇల్లు గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 6301342958 [H-788921]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech, MBA/ C.Govt.డిప్యూటీ మేనేజర్/SBI/65000/-PM/ 5'5"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-13628]

SC మాల/ B.Tech / C.Govt.Asst. మేనేజర్/యూనియన్ బ్యాంక్/70,000/-PM/ 5'5"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-13628]

కాపు/కుల ప్రసక్తి లేదు/ 55yrs/ ఫ్యామిలీ పెన్షన్/ & సొంత ఇల్లు గల వధువుకు వరుడు కావలెను. Ph: 8179207047 [HA-13628]

దూదేకుల (తెలుగు/ఆంధ్ర)/27/4'8"/ B.Tech/Software Job వధువుకు (పేరెంట్స్ ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్) Hydలో జాబ్ చేస్తూ స్థిరపడిన వరుడు. ఫోటో ప్రొఫైల్ పంపండి. డైరెక్ట్: 7386969035 [HA-13626]

రెడ్డి/2nd మ్యారేజ్/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/ వయసు:30, వధువు:డిగ్రీ/సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) Ph: 9515673252 [HA-13626]

రెడ్డి/చాలా అందమైన/ 25 / 5'6"/ B.Tech/SWE/కోట్ల ఆస్తి & గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. 8367619529 [HA-13626]

రజక/చాలా అందమైన/కుల పట్టింపు లేదు/ 33 / 5'3"/ B.Tech/జాబ్/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. 8367619529 [HA-13626]

కుల పట్టింపు లేదు/గుడ్ లుకింగ్/2వ పెళ్లి/పిల్లలు లేరు/36/5'3"/ B.Tech/ సాఫ్ట్‌వేర్/కోట్ల ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. 8367619529 [HA-13626]

రెడ్డి/35yr/కుల పట్టింపు లేదు/లేట్ మ్యారేజ్/ ఫెయిర్ /Govt.ఎంప్లాయ్/1.5 లక్ష (pm) వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 4 సొంత ఇళ్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 8374802603 [H-788777]

కాపు/42yr/కుల పట్టింపు లేదు/ఫెయిర్/2nd మ్యారేజ్/ విడో/సొంత బిజినెస్ 1 లక్షలు (pm). వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-788777]

రజక/B.Tech/ C. Govt. ట్యాక్స్ ఆఫీసర్/ ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept./ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13631]

CNB/కాపు/27/5'6"/B.Tech/ 10 Lakhs P.A/ కోట్ల స్థిరాస్తి కలిగి ఎకరాల వ్యవసాయ భూమి గల అందమైన వధువుకు వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. Ph: 9247217621 [HA-13631]

బ్రాహ్మణ: 26/5'4"/B.Tech/ *28/5'3"/ B.Sc *30/5'4"/MBA/27/5'3"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను కట్నాలు ఆశించని/ మధ్యతరగతి/ పురోహితులకు ప్రత్యేకం. Ph: 7207634758 [H-13631]

కుల ప్రసక్తిలేదు/విడో/55y/ విజయవాడ/ Hydలో Own House (Rents) Lands / Wellsettled ఏ బాదరా బంది లేని, పిల్లలులేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (సపోర్ట్ ఉండును). Ph: 8519803423. [H-781245]

రెడ్డి/విడో/48y/5'3"/PG/ Govt. Emp VRS/ 80K pm/ మల్టీపుల్ & గ్రానైట్ బిజినెస్/10 ఎం ల్యాండ్/Own House / 2L pm/ కోట్ల ప్రాపర్టీ ఫ్యామిలీ కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok). Ph: 9160725801 [H-781245]

బ్రాహ్మణ/విడో/49y/5'4"/PG/ Govt. Emp VRS/60K pm/ 2 ఇల్లులు, Own బిజినెస్/10 ఎం పొలం/Rents/ 3L pm కోట్ల ప్రాపర్టీ గల అమ్మ తప్ప ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను Ph: 7386919413 [H-781245]

కాపు/25/5'6"/Fair/ MS/ Working in Australia, కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను Ph: 8096592212 [H-781245]

SC మాల హిందూ : B.Tech 25y/5'4" సాఫ్ట్‌వేర్ ఇన్ఫోసిస్ (HYD) 60K per Month/చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను Ph: 9705960270 [H-780725]

పద్మశాలి : Caste No bar/ 48yrs/ 5'3"/ DEO (District Education Officer) విడో/ పిల్లలు లేరు/ సొంత ఇల్లు/ 17 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ గల వధువుకి వరుడు కావలెను. Ph: 9652877595 [H-780725]

బ్రాహ్మణ/33yrs/ 5'2"/ ఇంటర్ / 29 years /5'4"/ డిగ్రీ/ 25yrs/ 5'2"/ MBA వధువులకు వరులు కావలెను./రిటైర్/Pvt, Govt జాబ్ &పురోహితం అయినా Ok Ph: 9110723130 [H-780725]

కాపు : 28 Yrs/5'4"/ కలర్: Fair/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/ 80k per Month/ Open Plots & Own house వెల్ సెటిల్. Ph: 8500427582 [H-780725]

మహేంద్ర/27 Yrs / 5'.4"/M.S. (Computers) Software Engineer / Canada Visa గల వధువుకు Canada Software వరుడు కావలెను.కులప్రసక్తి లేదు ✆ 98482 42880 [B-1193462]


ఆర్యవైశ్య/23y&24y & 26y & 28y & 30y & 32y&34y&36y&39y&41y&43y&45y&47y& 49y&51y &53y&55y &57y&59y/జి.సుప్రజా గుప్తా "మా సేవ". PH/WA: 9291503949 [H-780723]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-189212]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-189212]

Sunni Muslim/30/5'6"/Parents Invite Correspondence for their Beautiful Daughter, Looking for a Well Settled Groom Working in Hyd. 9949344520 [H-792895]

వేదికలు



రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-788921]

Reddys Only దేశ విదేశ-S/W, Doctors & Business వధూవరుల 1వ, 2వ సంబంధాల ప్రత్యేక శ్రద్ధతో కుదుర్చబడును. సంప్ర: 7207633079 [HA-13626]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి : 9381553423 [HA-13626]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13627]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13627]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13627]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13627]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13627]

రెడ్డి, కమ్మ, కాపు, ముదిరాజ్, పద్మశాలి, గౌడ అన్ని కులాల వారికి మొదటి, రెండవ సంబంధములు చూడబడును. Ph: 9640609128, 6301777958 [H-781245]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-780919]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాలవారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8555980066/6302543297 [HA-10941]

పెళ్లి-పెళ్లి-పెళ్లి, ఎక్కడ ! ఎప్పుడు!! ఎలా!!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్,రిచ్ వారికి ప్రత్యేక శ్రద్ధతో ఫాస్ట్ సెటిల్‌మెంట్.20years, పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1455]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, కుర్మ, శెట్టి బలిజ, 1st/ 2nd డైవ/విడో సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.నారాయణగౌడ్, Ph: 8790690809 [H-788922]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-245]

పద్మశాలి వధూవరుల స్వయంవరం (Online) 9th July Free Registration. bhavanimatrimony.com. Hyderabad. Ph: 9704656103, 9533608887 [HA-195]

విశ్వ బ్రాహ్మణ వధూ-వరుల స్వయంవరం (online) 13th August 2023, Free Registration. bhavanimatrimony.com Hyd. Ph: 9704656103, 9533608887 [HA-297]

★★

గాంధర్వ మ్యారేజెస్ : ఆంధ్ర మరియు తెలంగాణ అంతటా అన్ని కులముల మతముల వారికి సంబంధాలు చూడబడును. 8985611100. [C-785857]

మాల (క్రైస్తవ, హిందూ) B.Tech, M.Tech, MS, MBA, MBBS చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్, Govt జాబ్ చేస్తున్న వధూవరుల వివరాలకు Kalyanamala.org. ✆ 94405 45049. [B-1193455]

కళ్యాణం మ్యారేజ్ బ్యూరో గచ్చిబౌలి, Hyd, AP, రెడ్డీస్, కమ్మ, కాపులకు, సాఫ్ట్‌వేర్, US, UK, AS, CANADA సంబంధములు కుదర్చబడును. ✆ 93922 34044, 98495 17613 [B-1193878]

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 83095 25477 [V- 797221]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: 1800/- for 4 Lines (Chennai + Bengaluru + Delhi + Mumbai) 485/- Extra Line
Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
* Color 25% Extra
హైదరాబాద్ : 99122 25453 వరంగల్ : 99516 02872
మెదక్ : 99122 25456 నల్గొండ : 95055 08382
నిజామాబాద్ : 99122 20764 మహబూబ్‌నగర్ : 99516 02829
కరీంనగర్ : 97059 33396 ఖమ్మం : 99516 02868
Cell : 9912225453

గోదావరిలో 3,396.9 టీఎంసీల లభ్యత

- 1941-42 నుంచి 1979-80 వరకు వర్షపాతం, ప్రవాహాల ఆధారంగా తేల్చిన సీడబ్ల్యూసీ
- సబ్ బేసిన్ల వారీగా నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ అధ్యయనం
- సబ్ బేసిన్ల వారీగా బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను తేల్చిన సీడబ్ల్యూసీ
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1,435 టీఎంసీలు కేటాయించిన ట్రిబ్యునల్
- ఉమ్మడి మధ్యప్రదేశ్‌కు 679.6, మహారాష్ట్రకు 951, కర్ణాటకకు 37.8, ఒడిశాకు 293.6 టీఎంసీలు
- గోదావరి బోర్డుకు నివేదిక సమర్పించిన సీడబ్ల్యూసీ
- సీడబ్ల్యూసీ నివేదికపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అభిప్రాయాలు కోరిన బోర్డు

సాక్షి, అమరావతి

గోదావరి జల వివాదాల (బచావత్) ట్రిబ్యునల్ అవార్డు అమల్లోకి వచ్చే నాటికి ప్రతి ఏటా గోదావరిలో మొత్తం 4,535.1 టీఎంసీల లభ్యత ఉందని కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) తాజాగా అంచనా వేసింది. 75 శాతం లభ్యత ఆధారంగా 3,396.9 టీఎంసీల లభ్యత ఉన్నట్లు తేల్చింది. నదీ పరీవాహక ప్రాంతం (బేసిన్)లో 1941-42 నుంచి 1979-80 వరకు వర్షపాతం, ప్రవాహాల ఆధారంగా గోదావరిలో నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ ఈ అధ్యయనం చేసింది. గోదావరిలో సబ్ బేసిన్ వారీగా నీటి లభ్యత, బచావత్ ట్రిబ్యునల్ చేసిన కేటాయింపులను తేల్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గోదావరిలో 75% లభ్యత ఆధారంగా 1,430 టీఎంసీల లభ్యత ఉందని 2004లో వ్యాప్కోస్ లెక్కేయగా, సీడబ్ల్యూసీ తాజా అధ్యయనంలో 1,435 టీఎంసీల లభ్యత ఉన్నట్లు తేల్చింది. వ్యాప్కోస్ అంచనా కంటే సీడబ్ల్యూసీ అధ్యయనంలో 5 టీఎంసీలు అధికంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఈ అధ్యయనం ప్రకారం ఉమ్మడి మధ్యప్రదేశ్‌కు 679.6 టీఎంసీలు, మహారాష్ట్రకు 951, కర్ణాటకకు 37.8, ఉమ్మడి ఏపీకి 1,435, ఒడిశాకు 293.6 టీఎంసీలను బచావత్ ట్రిబ్యునల్ కేటాయించినట్లు అంచనా వేస్తూ సీడబ్ల్యూసీ ఇటీవల గోదావరి బోర్డుకు నివేదిక సమర్పించింది. దీనిపై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల అభిప్రాయాలను గోదావరి బోర్డు కోరింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గోదావరి జలాలపై 7 అధ్యయనాలు జరగ్గా సీడబ్ల్యూసీ చేసిన తాజా అధ్యయనం ఎనిమిదోది.

తాజా అధ్యయనం నేపథ్యం ఇదీ

ఏపీలో ఇప్పటికే పూర్తయిన, నిర్మాణంలో ఉన్న, భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టులకు 1,238.46 టీఎంసీలు (902.46 నికర, 336 మిగులు) అవసరమని గోదావరి బోర్డుకు ఏపీ ప్రభుత్వం పలు సందర్భాల్లో తెలిపింది. తెలంగాణ కూడా ఇప్పటికే పూర్తయిన, నిర్మాణంలో ఉన్న, భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టులకు 1,767 టీఎంసీలు (967 నికర, 800 మిగులు) అవసరమని బోర్డుకు తెలిపింది. 2 రాష్ట్రాల ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకుంటే 3,005.46 టీఎంసీలు అవసరం. గోదావరిలో నీటి లభ్యతను శాస్త్రీయంగా తేల్చి, 2 రాష్ట్రాలకు కేటాయింపులు చేశాకే కొత్త ప్రాజెక్టులకు అనుమతివ్వాలని జనవరి 3న జరిగిన సర్వసభ్య సమావేశంలో 2 రాష్ట్రాలు బోర్డును కోరాయి. గోదావరిలో సబ్ బేసిన్ల వారీగా నీటి లభ్యతను తేల్చకుండానే అప్పట్లో రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందాల ఆధారంగా బచావత్ ట్రిబ్యునల్ జలాలను పంపిణీ చేసింది. ఇదే అంశాన్ని వివరిస్తూ గోదావరిలో నీటి లభ్యతను శాస్త్రీయంగా తేల్చాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కోరాయి. దీంతో బచావత్ ట్రిబ్యునల్ అవార్డు వెలువడే నాటికి గోదావరిలో నీటి లభ్యతపై శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని జనవరి 19న సీడబ్ల్యూసీకి గోదావరి బోర్డు లేఖ రాసింది. బోర్డు ప్రతిపాదన మేరకు సీడబ్ల్యూసీ అధ్యయనం చేసింది.

40 ఏళ్ల వర్షపాతం, ప్రవాహాల ఆధారంగా

మహారాష్ట్రలోని పశ్చిమ కనుమల్లో నాసిక్ వద్ద పురుడుపోసుకునే గోదావరి 1,465 కి.మీ పొడవున ప్రవహించి అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలలో 3,12,150 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఈ నదీ పరీవాహక ప్రాంతం ఉంది. ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 9.5 శాతంతో సమానం. గోదావరి జలాలను బేసిన్ పరిధిలోని రాష్ట్రాలకు పంపిణీ చేస్తూ 1980 జూలై 7న బచావత్ ట్రిబ్యునల్ కేంద్రానికి నివేదిక ఇచ్చింది. అదే ఏడాది ఆ అవార్డును కేంద్రం అమల్లోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో 1941-42 నుంచి 1979-80 వరకు అంటే 40 ఏళ్ల గోదావరి బేసిన్‌లో వర్షపాతం, ప్రవాహాల ఆధారంగా నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ తాజాగా అధ్యయనం చేసింది.

1941-42 నుంచి 1979-80 మధ్య వర్షపాతం, ప్రవాహాల మేరకు గోదావరిలో 75 శాతం ఆధారంగా నీటి లభ్యత

సబ్ బేసిన్	ఉమ్మడి మధ్యప్రదేశ్	మహారాష్ట్ర	కర్ణాటక	ఉమ్మడి ఆంధ్రప్రదేశ్	ఒడిశా	మొత్తం
(గోదావరి ట్రిబ్యునల్ అవార్డు కేటాయింపుల ప్రకారం గోదావరిపై పైథాన్ డ్యామ్‌కు ఎగువన, పూర్ణపై సిద్ధేశ్వర్ డ్యామ్, మంజీరపై నిజాంసాగర్ వరకూ నీటి లభ్యత)						
1.అప్పర్ గోదావరి(జీ-1)	0	125.2	0	0	0	125.2
2.ప్రవర(జీ-2)	0	38.5	0	0	0	38.5
3.పూర్ణ(జీ-3)	0	32.56	0	0	0	32.56
4.మంజీర(జీ-4)	0	29.98	14.27	62.00	0	106.25
ఉప మొత్తం	0	226.2	14.27	62.00	0	302.56
(గోదావరి ట్రిబ్యునల్ అవార్డు కేటాయింపుల ప్రకారం పైథాన్ డ్యామ్‌కు దిగువన, సిద్ధేశ్వర్, నిజాంసాగర్‌కు దిగువన, పోచంపాడు డ్యామ్‌కు ఎగువన నీటి లభ్యత)						
5.అప్పర్ గోదావరి(జీ-1)	0	64.5	0	-	0	-
6.మధ్య గోదావరి(జీ-5)	0	1.6	0	-	0	-
7.పూర్ణ(జీ-3)	0	19.70	0	-	0	-
8.మంజీర(జీ-4)	0	16.2	2.5	125.60	0	-
ఉప మొత్తం	0	102.00	2.5	125.60	0	230.10
(1975 అక్టోబర్ 6నాటికి పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా వినియోగం, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ద్వారా చేసిన కేటాయింపులు)						
9.మధ్య గోదావరి(జీ-5)	0	0.4	0	151.90	0	152.30
10.మానేరు(జీ-6)	0	0	0	45.90	0	45.90
11.పెన్‌గంగ(జీ-7)	0	94.10	0	39.12	0	133.22
12.వార్ధా(జీ-8)	10	143.87	0	20.88	0	174.75
13.ప్రాణహిత(జీ-9)	277.00	328.34	0	313.82	0	919.16
14.లోయర్ గోదావరి(జీ-10)	17.81	15.00	21	159.50	0	213.31
15.ఇంద్రావతి(జీ-11)	304.80	41	0	358.10	112.8	816.70
16.శబరి(జీ-12)	70.00	0	0	158.15	180.75	408.93
ఉప మొత్తం	679.61	622.71	21	1247.40	293.55	2864.27
మొత్తం	679.6	951.00	37.8	1435.00	293.6	3396.90

గోదావరిలో నీటి లభ్యతపై ఇప్పటిదాకా చేసిన అధ్యయనాలు.. (టీఎంసీలలో)

ఏడాది	అధ్యయనం చేసిన సంస్థ	నీటి లభ్యత (75% ఆధారంగా)
1901-03	ఫస్ట్ ఇరిగేషన్ కమిషన్	3,306.64
1949	ఖోస్లా ఎంపిరియల్ ఫార్ములా	3,554.72
1960	సీడబ్ల్యూ అండ్ పీసీ	3,266.14
1962	కృష్ణా, గోదావరి కమిషన్	3,341.47
1988	సీడబ్ల్యూసీ	3,341.47
1993	సీడబ్ల్యూసీ	3,130.49
2019	సీడబ్ల్యూసీ	3,334.39
2023	సీడబ్ల్యూసీ	3,396.9

గోదావరి బేసిన్ విస్తీర్ణం ఇదీ...

రాష్ట్రం పేరు	విస్తీర్ణం (చకిమీలలో)	బేసిన్‌లో శాతం
మహారాష్ట్ర	1,52,200	48.6
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్	73,201	23.4
మధ్యప్రదేశ్	26,893	8.6
ఛత్తీస్‌గఢ్	38,361	12.3
ఒడిశా	17,752	5.7
కర్ణాటక	4,405	1.4
మొత్తం	3,12,812	1000

సబ్ బేసిన్‌ల వారీగా 75 శాతం లభ్యత ఆధారంగా నీటి లభ్యత

సబ్ బేసిన్	మొత్తం లభ్యత (టీఎంసీలలో)	75% లభ్యత ఆధారంగా (టీఎంసీలలో)
అప్పర్ గోదావరి(జీ-1)	320	264.0
ప్రవర(జీ-2)	43.6	38.5
పూర్ణ(జీ-3)	103.8	66.00
మంజీర(జీ-4)	216.8	132.7
మధ్య గోదావరి(జీ-5)	256.1	183.7
మానేరు(జీ-6)	85.8	45.9
పెన్‌గంగ(జీ-7)	235.4	133.2
వార్ధా(జీ-8)	252.9	174.7
ప్రాణహిత(జీ-9)	1197.2	919.2
లోయర్ గోదావరి(జీ-10)	306.3	213.3
ఇంద్రావతి(జీ-11)	998.8	816.7
శబరి(జీ-12)	518.4	408.9
మొత్తం	4,535.1	3,396.9

క్లుప్తంగా...

ముగిసిన జిమెక్స్ హార్బర్ ఫేజ్ విన్యాసాలు

నేడు సీ ఫేజ్ విన్యాసాల్లో పాల్గొననున్న భారత్, జపాన్ దళాలు

సాక్షి, విశాఖపట్నం: ఇండో పసిఫిక్ సముద్ర జలాల భద్రతలో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు విశాఖలో ప్రారంభించిన జపాన్–ఇండియా మారిటైమ్ ఎక్సర్‌సైజ్ -2023(జిమెక్స్) ఏడో ఎడిషన్ కీలక దశకు చేరుకుంది. శనివారంతో హార్బర్ ఫేజ్ విన్యాసాలు ముగిశాయి. ఇందులో భారత్ తరఫున గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ ఢిల్లీ, ఐఎన్ఎస్ కమోర్తా, యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ ఐఎన్ఎస్ శక్తి యుద్ధ నౌకలతో పాటు సబ్‌మెరైన్, పీ8ఐ యుద్ధ విమానాలు, డోర్నియర్లు, హెలికాప్టర్లు, జపాన్ తరఫున జేఎంఎస్‌డీఎఫ్ గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ జేఎస్ సమిదారే, హెలికాప్టర్లు పాల్గొన్నాయి. హార్బర్ ఫేజ్‌లో భాగంగా.. భారత్, జపాన్ నౌకాదళాల మధ్య ప్రొఫెషనల్స్ మీట్, స్పోర్ట్స్ మీట్ కూడా నిర్వహించారు. సీ ఫేజ్‌లో భాగంగా ఆదివారం కీలక యుద్ధ నైపుణ్యాలు, ఇరుదేశాలు పరస్పర సహకారం తదితర అంశాలపై సముద్ర జలాల్లో విన్యాసాలు నిర్వహిస్తారు. ఈ నెల 10వ తేదీతో ఈ విన్యాసాలు ముగియనున్నాయి.

ఎయిమ్స్‌లో రుమటాయిడ్ ఆర్థరైటిస్ విభాగం ప్రారంభం

మంగళగిరి: గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో మరో వైద్య విభాగం ప్రారంభమైనట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే 36 వైద్య విభాగాల్లో రోగులకు విశేష సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తాజాగా రుమటాయిడ్ ఆర్థరైటిస్ విభాగం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విభాగంలో కీళ్ల నొప్పులు, వాపులు, చేతులు, పాదాలతోపాటు మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులకు వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

28 వరకు సీపెట్ కోర్సుల దరఖాస్తుకు అవకాశం

గన్నవరం రూరల్: భారత ప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (సీపెట్) 2023–24 విద్యా సంవత్సరానికి అందించే జాబ్ ఓరియెంటెడ్ కోర్సులకు రాష్ట్రంలోని విద్యార్థులు ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని సీపెట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చింతా శేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలు వ్యవధి గల డిప్లొమా, రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వం అర్హులైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థినీ విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ సదుపాయం కల్పిస్తుందని చెప్పారు. సీపెట్‌లో చదవాలనుకునే విద్యార్థులు జి.మల్లేశ్వరరావు 94405–31978లో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

'ఎన్ఈపీ'తో విద్యార్థులకు మేలు

కేంద్రీయ గిరిజన వర్సిటీ వీసీ కట్టమణి

విజయనగరం రూరల్: జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ–2020) అమలు వల్ల విద్యార్థులకు మేలు కలగడంతోపాటు దేశ అభివృద్ధికి దోహదపడుతుందని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య టీవీ కట్టమణి అన్నారు. జిల్లాలోని గిరిజన వర్సిటీలో ఎన్ఈపీ–2020పై శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి, మాతృభాషకు ప్రాధాన్యమిచ్చేందుకు నూతన జాతీయ విద్యా విధానం ఉపయోగపడుతుందని చెప్పారు. వర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం 561.9 ఎకరాలను కేటాయించిందని, త్వరలోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా భూమిపూజ జరుగుతుందని తెలిపారు.

మూడో వంతు సచివాలయాల్లో 'జగనన్న సురక్ష'

ధ్రువీకరణ పత్రాలు సహా 19.61 లక్షల వినతులకు పరిష్కారం

సాక్షి, అమరావతి : ప్రజల వినతులను వెనువెంటనే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష క్యాంపులు విజయవంతంగా సాగుతున్నాయి. ప్రజల వినతులను ప్రభుత్వం అక్కడికక్కడే పరిష్కరిస్తోంది. ఇప్పటికే మూడో వంతు గ్రామ, వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణ పూర్తయింది. ప్రభుత్వ ఆఫీసుల్లో జారీ అయ్యే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు, ఎక్కడైనా సంక్షేమ పథకాలు అందని వారిని ప్రభుత్వమే వలంటీర్ల ద్వారా ఇంటింటా జల్లెడ పడుతూ గుర్తిస్తోంది. వాటికి సంబంధించి అన్ని గ్రామ, వార్డు సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో క్యాంపులు నిర్వహించి అక్కడికక్కడే వాటిని పరిష్కరిస్తోంది. శనివారం వరకు 4,978 సచివాలయాల వద్ద ఈ క్యాంపుల నిర్వహణ పూర్తయిందని గ్రామ, వార్డు సచివాలయాల అధికారులు వెల్లడించారు. ఈ క్యాంపుల్లో ప్రభుత్వ ఆఫీసుల్లో జారీ అయ్యే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు వంటి వాటి కోసం 22,15,876 వినతులు అందగా 19,61,388 వినతులను అక్కడికక్కడే పరిష్కరించినట్లు అధికారులు వెల్లడించారు. సాధారణంగా ఈ ధ్రువీకరణ పత్రాల జారీకి వారం నుంచి 30 రోజులు పడుతుంది. అయితే, జగనన్న సురక్ష క్యాంపుల్లో మండల అధికారులు వీలున్న వాటినల్లా అప్పటికప్పుడే జారీ చేస్తున్నారు.

ఫిష్.. ఫిష్ హుర్రే!

'ఫిష్ ఆంధ్ర'కు పెరుగుతున్న ఆదరణ

- రాయలసీమ జిల్లాల్లో సీఫుడ్స్ అమ్మకాల జోరు
- 1,250 అవుట్‌లెట్స్.. 70 త్రిచక్ర, 84 నాలుగు చక్రాల వాహనాలు
- తాజా ఉత్పత్తులు దొరుకుతుండటంతో వినియోగదారుల ఖుషీ



సాక్షి, అమరావతి: 'ఫిష్ ఆంధ్ర' అవుట్‌లెట్స్‌కు ఆదరణ మరింత పెరుగుతోంది. 'ఫిష్ ఆంధ్ర' అవుట్‌లెట్స్‌కు ఏ రోజు వెళ్లినా కావాల్సిన మత్స్య ఉత్పత్తులు తాజాగా దొరుకుతాయన్న నమ్మకం మాంసాహార ప్రియుల్లో ఏర్పడింది. దీంతో వీటికి విశేష ఆదరణ లభిస్తోంది. తమకు జీవనోపాధి లభించడంతోపాటు తమ ద్వారా మరికొందరికి ఉపాధి కల్పించగలుగుతున్నామని అవుట్‌లెట్స్ నిర్వాహకులు చెబుతుంటే.. శుభ్రమైన వాతావరణంలో తాజా మత్స్య ఉత్పత్తులు లభిస్తున్నాయని వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక వినియోగం పెంచే లక్ష్యంతో..

మత్స్య ఉత్పత్తుల స్థానిక వినియోగం పెంచడమే లక్ష్యంగా 'ఫిష్ ఆంధ్ర' పేరిట ప్రభుత్వం బ్రాండింగ్ చేసి ప్రోత్సహిస్తోంది. రాష్ట్రంలో ఏటా 4.36 లక్షల టన్నులున్న మత్స్య ఉత్పత్తుల స్థానిక వినియోగాన్ని 2025 నాటికి కనీసం 15 లక్షల టన్నులకు పెంచాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 70 హబ్‌లను, వాటికి అనుబంధంగా 14 వేల అవుట్‌లెట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తొలి దశలో జిల్లాకు ఒకటి చొప్పున ఆక్వా హబ్, వాటికి అనుబంధంగా 4 వేల అవుట్‌లెట్స్, స్పోక్స్, డెయిలీ, సూపర్, లాంజ్ యూనిట్స్‌తో పాటు త్రీవీలర్, 4 వీలర్ కియోస్క్‌లను 60 శాతం సబ్సిడీపై నిరుద్యోగ యువతకు మంజూరు చేసింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 1,250 అవుట్‌లెట్స్, 70 త్రీవీలర్, 84 ఫోర్ వీలర్ వెహికల్స్, 62 డెయిలీ, 50 సూపర్, 11 లాంజ్ యూనిట్స్ కలిపి మొత్తంగా 1,527 యూనిట్స్ ఏర్పాటయ్యాయి. తొలుత నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో సముద్ర మత్స్య ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. స్థానికంగా దొరికే చేపలు, రొయ్యలతోపాటు సముద్ర మత్స్య ఉత్పత్తులు సైతం లభిస్తుండటంతో వీటిని కొనేందుకు ఎగబడుతున్నారు.

స్పందన చాలా బాగుంది



ప్రైవేటు బ్యాంక్‌లో ఉద్యోగం చేసేవాడిని. నెలకు రూ.15 వేలు జీతం వచ్చేది. ప్రభుత్వ ప్రోత్సాహంతో కర్నూలులోని నంద్యాల చెక్‌పోస్ట్ సెంటర్‌లో 60 శాతం సబ్సిడీతో ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్ పెట్టుకున్నా. ఆదివారం 200–300 కిలోలు, మిగిలిన రోజుల్లో 50నుంచి 100 కేజీల వరకు మత్స్య ఉత్పత్తులు అమ్ముడుపోతున్నాయి. నాకు ఉపాధి లభించడంతోపాటు మరో నలుగురికి ఉపాధి చూపిస్తున్నా. కాకినాడ నుంచి సముద్ర చేపలు, రొయ్యలు, పీతలు సైతం వస్తున్నాయి. సీ ఫుడ్స్ కోసం క్యూ కడుతున్నారు. సాయంత్రం పూట చేప, రొయ్య తదితర వంటకాలతో వాల్యూ యాడెడ్ యూనిట్ నడుపుతున్న. స్పందన చాలా బాగుంది. సిబ్బంది జీతభత్యాల కింద రూ.56 వేలు చెల్లిస్తున్నా. రూ.60 వేలకు పైగా ఈఎంఐలు కడుతున్నా. అయినా రూ.50 వేల వరకు మిగులుతోంది.

– బట్టు రాజశేఖర్, ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్ నిర్వాహకుడు, కర్నూలు

చాలా తాజాగా ఉంటున్నాయి



ప్రతి ఆదివారం ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్‌కు వస్తున్నా. ఇక్కడ గోదావరిలో మాత్రమే దొరికే చేపలతో పాటు సముద్ర చేపలు, రొయ్యలు కూడా దొరుకుతాయి. చాలా తాజాగా ఉంటున్నాయి. ఎంతో రుచిగా ఉంటున్నాయి.

– జి.శ్రీనివాసరావు, పోరంకి, విజయవాడ

హైజీనిక్‌గా ఉంటున్నాయి



అవుట్‌లెట్‌కు ఏరోజు వచ్చినా అన్నిరకాల చేపలు దొరుకుతున్నాయి. చాలా తాజాగా ఉంటున్నాయి. హైజీనిక్‌గా మెయింటైన్ చేస్తున్నారు.

– కె.రామయ్య, ఈడుపుగల్లు, పెనమలూరు

ఆదరణ పెరుగుతోంది



స్థానిక వినియోగం పెంచడం లక్ష్యంగా ఫిష్ ఆంధ్ర పేరిట నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటికే మూడు హబ్‌లతో పాటు 1,500కు పైగా అవుట్‌లెట్స్, ఇతర యూనిట్స్‌ను అందుబాటులోకి తెచ్చాం. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. గతంతో పోలిస్తే స్థానిక వినియోగం గణనీయంగా పెరిగింది.

– కె.కన్నబాబు, కమిషనర్, మత్స్యశాఖ

షీర్‌వాల్ పద్ధతిలో వీలైనన్ని ఇళ్ల నిర్మాణం

- సీఆర్‌డీఏలో శరవేగంగా పేదల ఇళ్ల నిర్మాణానికి గృహ నిర్మాణ శాఖ అడుగులు
- 45,101 మంది లబ్ధిదారులు ఆప్షన్–3 ఎంపిక
- ఈ ఇళ్ల నిర్మాణానికి ఇప్పటికి 18 మంది కాంట్రాక్టర్ల గుర్తింపు
- రూ.434.52 కోట్లతో లేఅవుట్‌లలో ప్రాథమిక సదుపాయాలు
- నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ల పథకం కింద సీఆర్‌డీఏలో 50వేలకు పైగా పేదలకు గృహ కల్పన

సాక్షి, అమరావతి : సీఆర్‌డీఏలో పేదల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. త్వరగా ఈ నిర్మాణాల పూర్తికి వీలైనన్ని ఇళ్లను షీర్‌వాల్ టెక్నాలజీతో నిర్మించాలని గృహ నిర్మాణ శాఖ నిర్ణయించింది. 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు' పథకం కింద సీఎం జగన్ ప్రభుత్వం సీఆర్‌డీఏలో 50,793 మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. వీరిలో 45,101 మంది ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇచ్చే ఆప్షన్–3ని ఎంచుకున్నారు. వీటి నిర్మాణానికి 18 మంది కాంట్రాక్టర్లను గుర్తించారు. లబ్ధిదారుల రిజిస్ట్రేషన్, మ్యాపింగ్, జియో ట్యాగింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఇంటి నిర్మాణ బిల్లు చెల్లింపుల కోసం ఇప్పటికే 11 వేల మందికి బ్యాంకు ఖాతాలు తెరిపించారు.

రూ.434.52 కోట్లతో సదుపాయాలు

ఈ 50వేల మందికి పైగా లబ్ధిదారులకు 25 లేఅవుట్‌లలో స్థలాలను పంపిణీ చేశారు. రూ.434.52 కోట్లతో ప్రభుత్వం మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రూ.31.79 కోట్లు తాత్కాలిక నీటి సరఫరాకు, రూ.26.22 కోట్లు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి, విద్యుత్ సరఫరాకు రూ.326.51 కోట్లు, రూ.50 కోట్లు ఇతర పనులకు ఖర్చుచేస్తున్నారు. తాత్కాలిక నీటి సరఫరా, అప్రోచ్ రోడ్ల నిర్మాణ పనులు టెండర్ల దశలో ఉన్నాయి. విద్యుత్ సరఫరా పనుల కోసం ఏజెన్సీలను సీపీడీసీఎల్ ఎంపిక చేసింది.

నిరుపేదల కలను సాకారం చేస్తూ..

మరోవైపు.. మహిళా సాధికారత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఇళ్లులేని పేదలందరికీ గృహాల కల్పనే లక్ష్యంగా 30.60 లక్షల ఇళ్ల స్థలాలను అక్కచెల్లెమ్మల పేరిట ప్రభుత్వం పంపిణీ చేసింది. రెండు దశల్లో 21.25 లక్షల ఇళ్లను నిర్మిస్తోంది. ఇంటి స్థలాల పంపిణీ, ఇంటి నిర్మాణం తద్వారా ఒక్కో మహిళ పేరిట రూ.15 లక్షల వరకూ స్థిరాస్తిని సమకూరుస్తోంది. ఇలా రూ.3 లక్షల కోట్ల మేర సంపదను సృష్టిస్తున్నారు.

త్వరలోనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభిస్తాం

సీఆర్‌డీఏలో పేదల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి అనుమతులు జారీచేసింది. చకాచకా ఇళ్ల నిర్మాణాలు పూర్తికి షీర్‌వాల్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నాం.

– లక్ష్మీశా, ఎండీ, ఏపీ గృహ నిర్మాణ సంస్థ

ఈఎండీపీ ఎక్స్‌పోకు ఏపీ విద్యార్థులు

- 'సిటీ ఆఫ్ స్టార్టప్స్–ఇన్నోవేషన్' టూర్‌లో భాగంగా పర్యటన
- బెంగళూరులోని ప్రఖ్యాత సంస్థలు, కేంద్రాల సందర్శన
- ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి వెల్లడి



సిటీ ఆఫ్ స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థి బృందాలు

సాక్షి, అమరావతి: ఎంట్రప్రెన్యూరియల్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఈఎండీపీ) ఎక్స్‌పో -2023లో భాగంగా బెంగళూరులో జరిగిన 'సిటీ ఆఫ్ స్టార్టప్స్–ఇన్నోవేషన్' కార్యక్రమానికి ఏపీ నుంచి మూడు విద్యార్థి బృందాలు హాజరైనట్లు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ టూర్ కింద ఉద్యం లెర్నింగ్ ఫౌండేషన్ విద్యార్థులను తీసుకెళ్లేందుకు తోడ్పాటునందించిందన్నారు. విద్యార్థి బృందాలు సెంటర్ ఫర్ ప్రాజెక్టు డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, గవర్నమెంట్ టూల్ రూమ్ అండ్ ట్రైనింగ్ సెంటర్, సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యులర్ ప్లాట్‌ఫామ్స్, ఆయుష్మాన్, ఐకేపీ ఈడెన్ వంటి ప్రఖ్యాత సంస్థలు, కేంద్రాలను సందర్శించారని పేర్కొన్నారు. అక్కడి సాంకేతిక విజ్ఞాన అంశాలను తెలుసుకోవడంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాజెక్టుల విషయాలపై ఎక్స్‌పోలో వివరించారు. విద్యార్థి బృందాలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, సమగ్ర శిక్ష పీడీ బి.శ్రీనివాసరావు అభినందించారు. ఎక్స్‌పోలో ప్రోగ్రాం డైరెక్టర్ టి.పద్మావతి, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆ ఎర్రచందనం మాదే.. మాకూ వాటా ఇవ్వండి

- ఇతర రాష్ట్రాల్లో పట్టుబడిన ఎర్రచందనంలో వాటా అడుగుతున్న రాష్ట్రం
- ఎర్రచందనం చెట్లు శేషాచలం అడవుల్లోనే పెరుగుతాయి
- ఇక్కడ అక్రమంగా నరికిన వాటినే ఇతర రాష్ట్రాల్లో పట్టుకుంటున్నారు
- డీఆర్ఐ, కస్టమ్స్, ఇతర రాష్ట్రాలు సీజ్ చేసిన దుంగలన్నీ ఏపీవే
- కేంద్ర అటవీ శాఖకు స్పష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- 14న జరిగే అన్ని రాష్ట్రాల అటవీ శాఖాధికారుల సమావేశంలో చర్చ

సాక్షి, అమరావతి : అక్రమంగా రవాణా అవుతూ ఇతర రాష్ట్రాల్లో పట్టుబడిన ఎర్రచందనం దుంగలు ఏపీలోనివే కాబట్టి వాటిలో తమకూ వాటా ఉంటుందని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. స్మగ్లింగ్ చేస్తుండగా వివిధ రాష్ట్రాల్లో పట్టుకున్న ఎర్రచందనాన్ని వేలం వేసినప్పుడు వచ్చిన సొమ్ములో సగం ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. దీనిపై ఇప్పటికే కేంద్ర అటవీ శాఖ, ఇతర రాష్ట్రాల అటవీ శాఖాధికారులతో సంప్రదింపులు జరిపింది. కేంద్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14న తిరుపతిలో జరిగే అన్ని రాష్ట్రాల ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్)ల సమావేశంలో దీనిపై చర్చ జరగనుంది. శేషాచలం అడవుల్లో పెరిగే ఎర్ర చందనం చెట్లు ప్రపంచంలో మరెక్కడా ఉండవు. ప్రత్యేకమైన వాతావరణంలో పెరిగే ఈ వృక్షాలు అత్యంత అరుదైనవి. ఇతర ప్రాంతాల్లోనూ ఎర్రచందనం పెరుగుతుంది. కొన్ని చోట్ల తోటల్లో కూడా పెంచుతారు. అయితే, శేషాచలం చెట్లతో పోల్చితే అవి నాసిరకం. వీటిని సి గ్రేడ్‌గా పిలుస్తారు. అత్యంత నాణ్యంగా ఉండే ఎ గ్రేడ్ ఎర్రచందనం శేషాచలం లోనిదే. దీనికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. అందుకే ఈ చెట్లను అక్రమంగా నరికి విదేశాలకు, ముఖ్యంగా చైనా, థాయ్‌లాండ్ తదితర దేశాలకు స్మగ్లింగ్ చేస్తారు. ఈ వేలంలో విదేశీ కంపెనీలు కూడా పాల్గొంటాయి. వీటి ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుంది. ఈ ఎర్రచందనం ఏపీలో పెరిగిన అరుదైన వృక్షజాతి కాబట్టి అది దేశంలో ఎక్కడ దొరికినా అందులో సగం ఇవ్వాలని రాష్ట్రం కోరుతోంది. అవసరమైతే వేలం వేసే దుంగల్ని పరిశీలించి ఎక్కడివో నిర్ధారించాలని సూచించింది. దుంగలను చూడగానే అది ఎక్కడిదో చెప్పవచ్చని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. ఏ గ్రేడ్ సరుకు అయితే ఎక్కువ వెడల్పు, ఎక్కువ బరువుతోపాటు లోపల ఎర్ర రంగు ఉంటుంది. ప్రస్తుతం మన రాష్ట్రం వద్ద 5,376 టన్నుల ఎర్రచందనం దుంగలు ఉండగా, ఇతర రాష్ట్రాలు, సంస్థల వద్ద సుమారు 8 వేల టన్నులు ఉంది. బయట ఉన్న సరుకులో సగం వాటా మనకు వస్తే దాదాపు రూ. 2 వేల కోట్ల ఆదాయం లభించే అవకాశం ఉంది.

వివిధ రాష్ట్రాలు, సంస్థల వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలు (టన్నుల్లో)

ఏపీ	5,376
డీఆర్ఐ	3,857
కస్టమ్స్	1,907
తమిళనాడు	747
మహారాష్ట్ర	618
అసోం	161
తెలంగాణ	150
ఛత్తీస్‌గఢ్	2.3
గుజరాత్	89.5
మధ్యప్రదేశ్	28.4
మణిపూర్	45.37
రాజస్థాన్	41.7
ఉత్తరప్రదేశ్	51.71
హరియాణ	174.2
కర్ణాటక	50 2


50 శాతం వాటా అడుగుతున్నాం

ఇతర రాష్ట్రాల్లో సీజ్ చేసిన ఎర్రచందనంలో సగం ఏపీకి ఇవ్వాలని కేంద్ర అటవీ శాఖను కోరుతున్నాం. త్వరలో జరిగే జాతీయ స్థాయి సమావేశంలో దీనిపై గట్టిగా పట్టుబడతాం. దేశంలో అక్రమంగా రవాణా అవుతూ దొరికిన సరుకంతా ఇక్కడిదే. దాన్ని చూడగానే చెప్పొచ్చు. అందుకే దానిపై మన రాష్ట్రానికి హక్కు ఉంటుంది.

– మధుసూదన్ రెడ్డి, అటవీదళాల అధిపతి, పీసీసీఎఫ్

నాడు–నేడు పనులు జనవరికి పూర్తి కావాలి

- ఈ నెలాఖరుకు నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్
- మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగంలోకి తేవాలి
- పాఠశాల విద్యపై సమీక్షలో సీఎస్ జవహర్ రెడ్డి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని పాఠశాలల్లో నాడు-నేడు పనులన్నీ జనవరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డా. కేఎస్ జవహర్ రెడ్డి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన శనివారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో పాఠశాల విద్యా శాఖపై సమీక్షించారు. ఈ నెలాఖరులోగా ఎన్‌రోల్‌మెంట్ నూరు శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బడి ఈడు పిల్లలంతా బడిలో ఉండాలని, లేకపోతే భవిష్యత్తులో సంక్షేమ పథకాలు రావనే సందేశాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పారు. నిర్మాణం పూర్తయిన మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగంలోకి తేవాలన్నారు. లేదంటే సంబంధిత పాఠశాలలు, మండల విద్యా శాఖ అధికారులపై చర్యలకు కార్యాచరణ సిద్ధం చేయాలని, ఈ మేరకు అన్ని పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్‌ను ఆదేశించారు. విద్యార్థుల్లో రక్త హీనతను నివారించేందుకు అందరికీ ఐరెన్ ఫోలిక్ మాత్రలు పంపిణీ చేయాలని, మధ్యాహ్న భోజనం మరింత పౌష్టికంగా ఉండేలా చూడాలని చెప్పారు.

క్రీడలపై దృష్టి పెట్టండి

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని కలిగించి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. క్రీడాపరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి మండలం కేంద్రాలు, పెద్ద గ్రామ పంచాయతీల్లో ఒకటి, రెండు ఎకరాల్లో ఉన్న ఉన్నత పాఠశాలలపై నివేదిక రూపొందించాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మండలానికి ఒక మహిళా జూనియర్ కళాశాల, రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలస్థాయిలో మహిళా జూనియర్ కళాశాల ఉంటే బాల్య వివాహాలను నివారించొచ్చని పేర్కొన్నారు. విద్యా శాఖ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను డిసెంబరు నెలాఖరులోగా సాధించాలని సూచించారు. విద్యార్థుల సర్టిఫికెట్లను డిజి లాకర్ విధానంలో ఆన్‌లైన్‌లో ఉంచాలని ఆదేశించారు. ముందుగా పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ వివిధ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాల వారీగా ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను వివరించారు. ఈ ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తవుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల పెండింగ్ అంశాలు, డిమాండ్లను చాలా వరకు పరిష్కరించామని, కొన్ని విధాన పరమైన అంశాలను రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సి ఉందని తెలిపారు.

తెలంగాణ

అత్యంత అవినీతి సర్కార్

వరంగల్ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఫైర్

- తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలను మోసం చేశారు
- బీఆర్ఎస్, ఆప్ అవినీతిలోనూ ఒప్పందం కుదుర్చుకున్నాయి
- ఆ అక్రమాలు, అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టిపెట్టాయి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ప్రమాదకారులే
- తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే

(వరంగల్ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి)

దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం కేసీఆర్‌దేనని, ఈ అవినీతి ఢిల్లీ దాకా చేరిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతి ప్రాజెక్టులోనూ అవినీతి ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ అవినీతి, అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టి పెట్టాయని, అన్నీ బట్టబయలవుతాయని చెప్పారు. కేంద్రం తెలంగాణ అభివృద్ధికి వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు, పూర్తి సహకారం అందిస్తే.. కేసీఆర్ సర్కారుకు మాత్రం మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తెలంగాణ ప్రజలకు అత్యంత ప్రమాదకారులుగా మారాయని వ్యాఖ్యానించారు. శనివారం వరంగల్‌లో జరిగిన బీజేపీ 'విజయ సంకల్ప సభ'లో ప్రధాని మోదీ మాట్లాడారు. తొలుత ఆయన "భారత్ మాతా కీ జై.. జై భద్రకాళి మాతా.. అమ్మవారి మహాత్మ్యానికి, సమ్మక్క–సారలమ్మ పౌరుషానికి, రాణీరుద్రమ పరాక్రమానికి ప్రఖ్యాతి గాంచిన వరంగల్‌కు రావడం ఎంతో సంతోషంగా ఉంది" అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. తర్వాత హిందీలో మాట్లాడారు. 'తెలంగాణలో ఒక్క కుటుంబమే అధికార కేంద్రంగా మారింది. దేశవ్యాప్తంగా కుటుంబ పార్టీల డీఎన్ఏ మొత్తం అవినీతిమయమే. వారికి పరివారం, కుటుంబసభ్యులు, పిల్లల భవిష్యత్ తప్ప ప్రజల జీవితాలను మార్చాలని ఉండదు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడితే.. బీఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించింది. ప్రజలను మోసం చేసింది. నిరుద్యోగ యువత, రైతులు, ఇతర వర్గాలకు తీరని నష్టం జరిగింది. అభివృద్ధి కోసం దేశాల మధ్యనో, రాష్ట్రాల మధ్యనో ఒప్పందాలు కుదరడం సహజం. కానీ రెండు రాజకీయ పార్టీలు, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు (ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఆప్, బీఆర్ఎస్ పాత్రను పరోక్షంగా ప్రస్తావిస్తూ..) అవినీతి డీల్ కుదుర్చుకోవడం దుర్మార్గం' అని ధ్వజమెత్తారు. 'బీజేపీ ప్రభుత్వం చెప్పినవన్నీ చేసింది. హామీలతోపాటు ఇవ్వనివీ నెరవేర్చింది. అబ్‌కీ బార్ బీజేపీ సర్కార్.. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించి బీజేపీ అధికారంలోకి రాబోతోంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటులో తెలంగాణ కీలకపాత్ర పోషించబోతోంది' అని ప్రధాని మోదీ చెప్పారు.

తెలుగు ప్రజల సామర్థ్యంతో దేశ సామర్థ్యం పెరిగింది

తెలుగు ప్రజల సామర్థ్యంతో దేశ సామర్థ్యం పెరిగిందని ప్రధాన మంత్రి మోదీ చెప్పారు. శనివారం వరంగల్‌లో రూ.6,109 కోట్ల విలువైన మౌలిక వసతుల ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. వీటిలో జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులు, కాజీపేటలో రైల్వే వ్యాగన్ తయారీ ఫ్యాక్టరీ ఉన్నాయి. మోదీ మాట్లాడారు. 'వేగంగా సాగుతున్న అభివృద్ధిలో దేశంలోని ఏ ప్రాంతాన్నీ వదలకుండా ముందుకు తీసుకెళ్తాం. ఎక్స్‌ప్రెస్ హైవేలు, పారిశ్రామిక, ఆర్థిక కారిడార్లతో రవాణా వ్యవస్థను పటిష్టం చేస్తున్నాం. హైదరాబాద్– ఇండోర్, చెన్నై–సూరత్, హైదరాబాద్– పనాజీ ఆర్థిక కారిడార్లు, హైదరాబాద్– విశాఖపట్నం ఇంటర్ కారిడార్ ఇందులో భాగమే. ఇప్పుడు శంకుస్థాపన చేసిన నాగ్‌పూర్ – విజయవాడ కారిడార్‌లోని మంచిర్యాల–వరంగల్ సెక్షన్ తెలంగాణకు మహారాష్ట్ర, ఏపీతో మెరుగైన అనుసంధానాన్ని కలిగిస్తుంది' అని ప్రధాని చెప్పారు.

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ గడువు మరో 8 నెలలు పెంపు

కేంద్ర జల్‌శక్తి శాఖ ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన కృష్ణా జలాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు పంపిణీ చేయడంపై విచారణ చేస్తున్న బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2024, మార్చి వరకు పొడిగిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణా జలాలను పంపిణీ చేయడానికి బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలో 2004, ఏప్రిల్ 2న కేంద్ర ప్రభుత్వం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ)–2ను ఏర్పాటు చేసింది. కృష్ణా బేసిన్ పరిధిలోని మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లకు నదీజలాలను కేటాయిస్తూ 2010, డిసెంబర్ 30న ప్రాథమిక నివేదిక, 2013, నవంబర్ 29న తుది నివేదికను కేంద్ర జల్‌శక్తి శాఖకు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అందజేసింది. ఉమ్మడి రాష్ట్రానికి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కేటాయించిన నీటిని ఏపీ, తెలంగాణలకు పంపిణీ చేసే బాధ్యతను అదే ట్రిబ్యునల్‌కు 2014, జూలై 31న కేంద్రం అప్పగించింది. అప్పటి నుంచి ఇప్పటిదాకా నీటి పంపిణీపై విచారణ ఓ కొలిక్కి రాకపోవడంతో ట్రిబ్యునల్ గడువును ఎప్పటికప్పుడు కేంద్రం పొడిగిస్తూ వస్తోంది.

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza,2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) RNI No:TNTEL/2008/25943
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.